సూర్య 18 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 287

గురువారం | 7 ఆగస్టు 2025 | విజయవాడ | పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ త్రయోదశి మ.1.27 వరకు, పూర్వాషాఢ మ.2.08 వరకు వర్జ్యం రా.10.27 నుంచి 12.06 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.49 వరకు తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- కీలక వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచిన ఆర్బీఐ
- రేట్ సెన్సిటివ్ స్టాక్స్‌పై అమ్మకాల ఒత్తిడి
- 166 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

వివరాలు-5లో

## ట్రంప్ బెదిరింపులకు మోడీ సైలెంట్

### ప్రధానిపై రాహుల్ వ్యాఖ్యలు



6 లో

పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా దర్యాప్తు కారణంగా డొనాల్డ్ ట్రంప్ నుంచి పదే పదే బెదిరింపులు వచ్చినప్పటికీ ప్రధాని మోడీ ఎదుర్కోలేకపోతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

## 31న చైనాకు ప్రధాని మోడీ



6 లో

బ్రిక్స్ దేశాలను ట్రంప్ టార్గెట్ చేసిన నేపథ్యంలో కీలక పర్యటన భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటన ఖరారైంది. గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్తున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తూ లక్ష్యంగా చేసుకున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం.

# ఉచిత బస్ ప్రయాణానికి రైట్ రైట్

- 15 నుంచి అమలు
- మిగిలిన హామీల అమలునూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది
- అక్రిడిటేషన్ కమిటీల్లో యూనియన్ల ప్రతినిధులకు భాగస్వామ్యం
- ఏపీడీసీఎల్‌కి రూ.900 కోట్లకు ప్రభుత్వ గ్యారంటీ
- చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్టీ రాయితీ



2 లో

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరో ముఖ్యమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

## దేశ పాలనకు కేంద్ర బిందువుగా

# కర్తవ్య భవన్

- సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రతిష్టాత్మక నిర్మాణం
- 5.34 లక్షల యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసేలా సౌరపలకాలు
- నార్త్ బ్లాక్ నుంచి కర్తవ్య భవన్‌లోకి మారనున్న మంత్రుల కార్యాలయాలు

సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కర్తవ్య భవన్‌ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. కర్తవ్య భవన్‌లోకి దశలవారిగా కేంద్ర మంత్రుల కార్యాలయాలను తరలిస్తారు.



6 లో

## గేట్ 2026 ఎగ్జామ్ షెడ్యూల్ రిలీజ్

గేట్ 2026 ఎగ్జామ్ షెడ్యూల్ వచ్చేసింది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ పరీక్షకు అధికారిక నోటిఫికేషన్ రిలీజ్ కాకపోయినప్పటికీ తేదీలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షకు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఐఐటీ గువాహటి ప్రకటించింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమరావతి పనులు

# వేగవంతం



3 లో

- మూడేళ్లలో రాజధాని పూర్తి చేస్తాం
- నిబద్ధతతో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం
- రాజధాని అమరావతి అన్నది టీడీపీ స్లోగన్
- నిధుల లేమి వల్లే విరాళాలంటూ వైసీపీ విసుర్లు

## చరిత్ర సృష్టించిన అమిత్ షా

### అత్యధిక కాలం పనిచేసిన హోమ్‌మంత్రిగా రికార్డు



6 లో

హోంమంత్రి అమిత్ షా కొత్త రికార్డు సృష్టించారు. కేంద్ర హోంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. 2,258 రోజులు హోంమంత్రిగా పనిచేసిన అమిత్ షా, బీజేపీ సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ రికార్డును బద్దలు కొట్టారు.

## భారత్‌పై ట్రంప్ మరో 25 శాతం సుంకాలు

### ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నట్టు ప్రకటన



6 లో

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారతపై ఆయన మరో 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకాన్ని అమలు చేసిన ట్రంప్, ఇప్పుడు మరోసారి అదే స్థాయిలో అదనపు టారిఫ్ విధించడంతో, భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై మొత్తం 50 శాతం దిగుమతి సుంకం వర్తించనుంది.

## రాష్ట్రంలో వరుణుడి

# ప్రతాపం షురూ

- పలు జిల్లాలకు కుండబోత వర్షం
- ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు



రాయలసీమ, పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. నిన్నటి ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం , ఉత్తర తమిళనాడు తీరం వెంబడి సగటు సముద్ర మట్టానికి 3 .1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్నది. ఉత్తర కేరళ, పరిసర ప్రాంతాలలో నున్న నిన్నటి ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక , పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉంది.

వివరాలు-3లో

## అంతా ఇంతే!




బీసీల కోసం త్యాగానికి సిద్ధమైన మన నాయకుడు

## నైపుణ్యాలతోనే

# నూతన నిర్మాణం

- భవిష్యత్ కోసం నైపుణ్యాలే ఆధారం
- సెప్టెంబర్ 1న నైపుణ్య పోర్టల్ ఆవిష్కరణ
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కృషి
- ప్రతి వంద కి.మీకి ఓ పరిశ్రమల క్లస్టర్
- సీబీజీ, క్యాంటమ్ వ్యాలీ, ఫార్మా ప్రత్యేక హబ్‌లతో రాష్ట్ర అభివృద్ధికి ఊతం
- కియా మాదిరిగానే గ్రామీణ మహిళలకు ఉద్యోగాలు
- గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్

నైపుణ్యం ఉన్న యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు నిలిచివుంటాయి. అందుకే ప్రతి యువకుడూ తాను ఉన్న స్థాయిలోనే కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.



2 లో

## ప్రజలకు వైఎస్ జగన్

# క్షమాపణ చెప్పాల్సిందే

- మద్యం స్కామ్‌లో తవ్వే కొద్ది సంచలన విషయాలు
- వైసీపీ నాయకులు జైలుకి వెళ్లాల్సిందే
- ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి

జగన్ రెడ్డి అమ్మిన బ్రాండ్లపై అనేక మీడియా సమావేశాలు జరిపినా, వైసీపీ నాయకులలో 0.0001% మార్పు కూడా రాలేదని ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు.



3 లో

## ఏనుగు కోసం 30 వేల మంది పాదయాత్ర



6 లో

జంతువులపై కూడా మనుషులు మానత్వం చూపిస్తారని ఈ సంఘటన ద్వారా తెలిసిపోతుంది. ఒక్క ఏనుగు కొరకు వందలాది మంది పోరాటం చేయడం మనుషులకు జంతువులపై ఎలాంటి ప్రేమ చూపిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం.

## నాయీ బ్రాహ్మణులకు చంద్రన్న

# తీపి కబురు

- మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సెలూన్లకు ఉచిత విద్యుత్ 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంపు
- కేబినెట్‌లో ఉచిత విద్యుత్ పెంపుపై ఆమోదం
- మంత్రి సవిత హర్షం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. అర్హులైన నాయీ బ్రాహ్మణు లందరికీ ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ కేబినెట్ భేటీలో ఆమోదించడంపై సీఎం చంద్ర బాబుకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.



2 లో



# మరో యువగళం హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్

అమరావతి: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరో యువగళం హామీని నెరవేర్చారు. కర్నూలు పట్టణం అశోక్ నగర్ లోని నగరపాలక సంస్థ పంప్ హౌస్ ప్రాంతంలో నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న 150 మంది గూడెం కొట్టాలు వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలైన వీరు గూడెం కొట్టాల ప్రాంతంలో పూరి గుడిసెలు వేసుకుని నాలుగు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారు. తమకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని ఏళ్లుగా ప్రజాప్రతినిధులను కోరుతున్నా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. యువగళం పాదయాత్రలో భాగంగా కర్నూలు వచ్చిన నారా లోకేష్ ను అప్పటి కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ టీజీ భరత్ నేతృత్వంలో గూడెం కొట్టాలు వాసులు కలిసి తమకు శాశ్వత పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన నారా లోకేష్... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాశ్వత పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వంలో 2025 జనవరిలో తీసుకువచ్చిన జీవో నెంబర్ 30 ద్వారా కోట్ల విలువ చేసే సుమారు ఎకరా స్థలాన్ని నిరుపేదలకు అప్పగించారు.

మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా 150 మంది నిరుపేదలకు మంగళవారం నాడు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. తమ 40 ఏళ్ల కల నెరవేర్చిన మంత్రి నారా లోకేష్ కు ఈ సందర్భంగా గుడెం కొట్టాల వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత బస్ ప్రయాణానికి రైట్ రైట్

**● 15 నుంచి అమలు ● మిగిలిన హామీల అమలనూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది ● అక్రిడిటేషన్ కమిటీల్లో యూనియన్ల ప్రతినిధులకు భాగస్వామ్యం ● ఏపీడీసీఎల్‌కి రూ.900 కోట్లకు ప్రభుత్వ గ్యారంటీ ● చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్టీ రాయితీ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరో ముఖ్యమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. ఇప్పటికే ఎన్.టి.ఆర్. భరోసా క్రింద రూ.34 వేల కోట్లు, తల్లికి వందనం క్రింద రూ.10,091 కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని అందించింది. రైతుభరోసా, దీపం-2, అన్న క్యాంటీన్లను అమలు చేస్తుందని చెప్పారు. అదే విధంగా ఈ నెల 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని అమలు చేయడం జరుగుచున్నదని చెప్పారు. ఇదే తరహాలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ తప్పక అమలు చేస్తుందని మంత్రి వివరించారు. అదే విధంగా వివిధ శాఖల్లోని ప్రధాన అంశాలపై తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

రవాణా, రోడ్ల భవనాల శాఖ: మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని బస్సులలో 15వ ఆగస్టు 2025 నుండి అమలు చేయడానికి రవాణా, రోడ్ల భవనాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన స్త్రీ శక్తి - ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుట్టనుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. రాష్ట్రంలో 5.25కోట్ల జనాభా ఉండగా అందులో 2.62 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సౌకర్యం వినియోగించకునేందుకు వీరు ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం నాన్ స్టాప్ అంతర్ రాష్ట్రీయ బస్ సర్వీస్లు లేదా ఎ ఇతర కేటగిరీలకు వర్తించదు. అలాగే కాంట్రాక్టు క్యారేజ్ సర్వీస్లు, చార్టెడ్ సర్వీస్లకు మరియు ప్యాకేజ్ టూర్లకు వర్తించదు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరగనుంది. ఈ పథకం అములుకు నెలకు 162 కోట్లు అనగా ఏడాదికి దాదావు రూ.1,942 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని రోజుకు దాదావు 26.95 లక్షల మందికి లబ్ది చేకూరనుంది. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగింది, వచ్చే రెండేళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగనుంది. డిమాండుకు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు. ఈ పథకం అమలులో మహిళా కండక్టర్లకు బాడీ కెమేరాలు మరియు బస్సులలో సీసీ కెమెరాలు అమర్చడం ద్వారా మహిళల, బాలికల భద్రతకు ఈ ప్రభుత్వం పెద్ద పీట వేయనుంది. అలాగే బస్ స్టేషన్లలో మౌలిక వసతులైన ఫ్యాన్లు, మంచి నీటి సౌకర్యం కూడా కల్పించనున్నారు. ఈ పథకం అమలు ద్వారా ఇప్పటికే రవాణా సర్వీస్ లను వినియోగించుకుంటున్న 16.11 లక్షలకు అదనంగా 10.84 లక్షల మంది వినియోగించుకునే అవకాశం ఉన్నట్టు అంచనా. తద్వారా సంవత్సరానికి 142 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోనున్నారు.

**సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ:** ఏపీ లాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్ ఆమోదానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ కోల్పోవడంతో కొత్త ఆర్థిక కేంద్రాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆంధ్రప్రదేశ్‌లోని మౌలిక సదుపాయాలు, ప్రతిభను సద్వినియోగం చేసుకునేందుకు ఈ విధానం రూపొందించబడింది. బెంగళూరు, హైదరాబాద్, గుర్గావ్ వంటి టైర్-1 నగరాల్లో పెరుగుతున్నరద్దీ మరియు వ్యయాలను దృష్టిలో ఉంచుకుని, భూమిని అభివృద్ధి చోదకంగా ఎంచుకుని పునరావాస వ్యయాలను తద్వారా వచ్చే ప్రమాదాలను తొలగించే రీతిలో ప్రజలకు ఉపయుక్తంగా ఉండే విధంగా అలాగే ప్రముఖ కంపెనీలను ఆకర్షించేందుకు ఈ వ్యయ-ఆధారిత ఆకర్షణ వ్యూహం రూపొందించబడింది.

**పాలసీలో ఆర్థిక పెట్టుబడి సంస్థలకు ఈ క్రింది నియమాలను సూచించారు:**

**గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు :** 3 సంవత్సరాలలో కనీసం 2,000 ఉద్యోగాలు మరియు ప్రతి ఎకరానికి 500 ఉద్యోగాలు సృష్టించాలి.

**ఐటీ పార్క్ దెవలపర్లకు:** ఇప్పటికే కనీసం 10,00,000 చ.అ. వాణిజ్య కార్యాలయ స్థలాన్ని అభివృద్ధి చేసి ఉండాలి, ప్రతి ఎకరానికి కనీసం 1,00,000 చ.అ. నిర్మాణం చేయాలి. మొత్తం 10,00,000 చ.అ. నిర్మాణ స్థలం కలిగి ఉండాలి.

**జి.సీ.సీ దెవలపర్లకు :** యాంకర్ టెనెంట్ ఒప్పందం, కనీసం 50 శాతం ఐటీ ఆఫీస్ స్పేస్ అర్హులైన సంస్థలకు విక్రయించాలి.

**భూమి ధర:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా ప్రతి ఎకరానికి తొంభై తొమ్మిది పైసలు మాత్రమే.

**నిర్మాణ కాలం:** విక్రయ ఒప్పందం నుండి 6 నెలల్లో చట్టబద్ధ లైసెన్సులు మరియు నిర్మాణ ప్రారంభం తప్పనిసరి.

**యువజనాభివృద్ధి, పర్యాటక సాంస్కృతిక కార్యక్రమాల శాఖ:**

క్లస్టర్లకు చెందిన 22 హోటళ్ళు మరియు రిసార్ట్ల నిర్వహణ మరియు నిర్వహణ కార్యకలాపాలకు ్రా, ్రా అధికారం ఇవ్వడానికి ఏజెన్సీ/ఏజెన్సీలను ఎంపిక చేయడానికి ప్రకటనకు అనుమతి ఇవ్వడానికి యువజనాభివృద్ధి, పర్యాటక సాంస్కృతిక కార్యక్రమాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. సేవా నాణ్యత, కార్యాచరణ సామర్థ్యం మరియు ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి, ్రా భౌగోళిక సామీప్యం, పరిపాలనా సౌకర్యం మరియు లాభదాయక మరియు లాభదాయకం కాని ఆస్తుల సమతుల్య మిశ్రమం ఆధారంగా 22 ఆస్తులను వ్యూహాత్మకంగా ఆరు (6) క్లస్టర్లుగా విభజించి ప్రైవేట్ ఆపరేటర్లను నియమించాలని ప్రతిపాదించింది. ఈ విధానం ఆస్తుల నిర్వహణను మెరుగుపరచడం, పర్యాటకుల రాకను పెంచడం మరియు ్రా కు ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

**అర్హత ప్రమాణాలు:**

కార్యాచరణ అనుభవం: బిడ్డర్ ప్రస్తుతం భారతదేశంలో క్లస్టర్‌లో ప్రతిపాదించిన విధంగా కనీసం అదే సంఖ్యలో కార్యాచరణ గదులు/కాటేజీలతో రిసార్ట్/హోటల్‌ను నిర్వహించాలి మరియు కనీసం మూడు భారతీయ నగరాల్లో ఆస్తులను కూడా నిర్వహించాలి. కనీస కార్యాచరణ కాలం: బిడ్ డ్యూ డేట్‌కు ముందు గత ఏడు (7) ఆర్థిక సంవత్సరాలలో కనీసం మూడు (3) సంవత్సరాల నిరంతర కాలం పాటు అవసరమైన సంఖ్యలో ఆస్తులను నిర్వహించి ఉండాలి.

**ఆర్థిక సామర్థ్యం - టర్నోవర్:** బిడ్డర్ గత 7 ఆర్థిక సంవత్సరాలలో ఏదైనా 5 సంవత్సరాలలో, ఆడిట్ చేసిన ఆర్థిక పత్రాల ప్రకారం, హాస్పిటాలిటీ కార్యకలాపాల నుండి మాత్రమే క్లస్టర్‌లోని మొత్తం కీలకు సమానమైన ( ఫార్ములా ప్రకారం) సగటు వార్షిక టర్నోవర్ కలిగి ఉండాలి.

**ఆర్థిక సామర్థ్యం - నెట్‌వర్త్:** బిడ్డర్ సానుకూల నెట్ వర్త్ కలిగి ఉండాలి. పర్యాటకం సంబంధిత హాస్పిటాలిటీ కార్యకలాపాల సేవలు నుండి గత మూడు సంవత్సరాలలో పెరుగుతున్న నెట్ వర్తను ప్రదర్శించాలి.

**స్టార్ రేటింగ్ అనుభవం :** 3 స్టార్, అంతకంటే ఎక్కువ కేటగిరీ అనుభవం కలిగిన ఆపరేటర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**ఉద్యోగుల వ్యవస్థ:** మొత్తం 418 ఉద్యోగులు - 46 శాశ్వత, 111 కాంట్రాక్టు, 144 మరియు 117 దినసరి వేతన సిబ్బంది. ఈ కేటాయింపులో భాగంగా 46 మంది శాశ్వత ఉద్యోగులు ఏపీటీడీసీ వద్ద ఉంచుతారు. మిగిలినవారు ఆపరేటర్‌కు బదిలీ చేయబడతారు.

**పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్:** గుర్తింపబడిన ఆపరేటర్లు మౌలిక వసతుల ఉన్నతి లేదా పునరుద్ధరణ చేయవలసి ఉంది.

**యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక కార్యక్రమాల శాఖ:**

ఓబెరాయ్ గ్రూప్‌కు భూమి కేటాయింపును రద్దు చేయడానికి యువజనాభివృద్ధి, పర్యాటక సాంస్కృతిక కార్యక్రమాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వైష్ణవి ఇన్‌ఫ్రా వెంచర్స్ రిసార్ట్స్ లిమిటెడ్‌కు తిరుపతిలో ది టెంపుల్స్ ఆఫ్ ఇండియా థీమ్ పార్క్ ప్రాజెక్ట్ కోసం 2012లో పెరూరు గ్రామంలో 38 ఎకరాల భూమి కేటాయించబడింది. ఈ భూమిలో నుండి 30.32 ఎకరాలు కంపెనీకి అప్పగించిన తరువాత, 2021లో ఆ భూమిలో 20 ఎకరాలను ఓబెరాయ్ గ్రూప్‌కు రిసార్ట్ నిర్మాణానికి కేటాయించారు. అయితే తిరుమల పవిత్రత మరియు స్థానిక ప్రజల ఆందోళనల కారణంగా, ఓబెరాయ్ గ్రూప్‌కు భూమి కేటాయింపును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీటీడి అభ్యర్థించింది. స్థానిక ప్రజలు, ధార్మిక సంస్థలు ముఖ్యమంత్రిని ఇదే విషయంలో కోరినందున దీనిపై ప్రభుత్వం 2025 ఏప్రిల్‌లో 35 ఎకరాల టీటీడీ ప్రత్యామ్నాయ భూమితో ఏపీటీఏ భూమిని మార్చుకోవడానికి అంగీకారం తెలిపింది.

**రెవెన్యూ శాఖ:**

ప్రభుత్వం 2024లో కొత్త ఎక్సైజ్ పాలసీ జారీ చేసిన తరువాత రాష్ట్రంలో 3,736 ఏ -4 మద్యం దుకాణాలకు పర్మిట్ రూమ్స్ అనుమతి లేకుండా పోయింది. దీని వల్ల కస్టమర్లు ఫుట్ పాత్ , పార్కులు, రోడ్లపై బహిరంగంగా మద్యం సేవించడంతో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. గత సంవత్సరంలో 2.77 లక్షల పబ్లిక్ డ్రింకింగ్ కేసులు నమోదయ్యాయి, కేవలం 2025 జనవరిలోనే 1.40 లక్షల కేసులు నమోదైనవి. ఇప్పుడు కేబినెట్ సబ్-కమిటీ అన్ని 4 దుకాణాలకు తిరిగి పర్మిట్ రూమ్స్ అనుమతించాలని సిఫార్సు చేసింది..

**ఇంధన శాఖ:**

ఏపీడీసీఎల్ క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రూ.900.00 కోట్లకు ప్రభుత్వ గ్యారెంటీ అందించేందుకు నిర్దిష్ట షరతులకు లోబడి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ సంస్థ తన స్వంత వనరుల నుండి రుణ సేవలను చేయాలి మరియు గ్యారెంటీ మొత్తంపై 2 శాతం కమీషన్ చెల్లించాలి.

**ఇంధన శాఖ:**

నాయీ బ్రాహ్మణుల అభ్యర్ధన మేరకు హెయిర్ కటింగ్ సెలూన్లకు ఇచ్చే ఉచిత 150 యూనిట్ల విద్యుత్తుకు బదులు 200 యూనిట్లకు పెంచి వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఇంధన శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**మానవ వనరుల శాఖ (పాఠశాల విద్య):**

4,731 ప్రాథమిక పాఠశాలల నుండి 3వ నుండి 5వ తరగతుల వరకు 1 కిలోమీటర్ దూరం లోపు 3,348 ఉన్నత ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలలో విలీనం చేయడం జరిగింది, దీని వల్ల 2,43,540 విద్యార్థులు ప్రభావితమయ్యారు.

**సాధారణ పరిపాలన శాఖ:**

కాంప్రహెన్సివ్ ఏపీ మీడియా అక్రిడిటేషన్ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, పబ్లిషింగ్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేయడం కోసం ఉన్న క్రొత్తగా రూపొందించిన అక్రిడిటేషన్ రూల్స్ అమలులోకి రానున్నాయి. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులకు అర్హత మేరకు రాష్ట్ర మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం లభించనుంది.

**హోం శాఖ :** పుట్టపర్తి, మొవ్వ, గన్నవరం, గాజువాక మరియు తిరుపతి తదితర ఐదు (5) అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**ఎక్సైజ్ శాఖ :** క్యాబినెట్ సబ్‌కమిటీ సిఫార్సుల ఆధారంగా బార్ పాలసీని ఆమోదించేందుకు ఎక్సైజ్ శాఖ చేసి ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ పాలసీ ప్రకారం బార్లు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన పరిస్థితుల్లో నూతన బార్ పాలసీని తీసుకురావాలన ప్రభుత్వం నిర్ణయించింది.

**పరిశ్రమలు వాణిజ్య శాఖ :**

ఏపీ ఐఐసీ ద్వారా రూ.7500 కోట్ల రుణం సమీకరించి పరిశ్రమల అభివృద్ధికి వినియోగించేందుకు పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెల్పింది. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించబడిన ప్రధాన పారిశ్రామిక క్లస్టర్లు మరియు పారిశ్రామిక పార్కుల భూసేకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు అప్‌గ్రేడేషన్ కోసం రాబోయే 9-12 నెలల కాలంలో రూ. 7,500 కోట్ల రుణాన్ని సేకరించే ప్రతిపాదనకు ఆమోదం, మరియు ఇలాంటి ఏజెన్సీలను

## రాయచోటి మదనపల్లి మధ్య
# ట్రాఫిక్ ఐలాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయచోటి, మదనపల్లి మధ్య రహదారిపై ప్రమా దాల నివారణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. రహదారి ప్రాధికార సంస్థ చైర్మన్ ఆర్.కె. సింగ్, రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, రాయచోటి మదనపల్లి మధ్య ప్రయాణం చేసే వాహనదారుల భద్రత దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న అండర్ పాస్ స్థానంలో ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ ఐలాండ్‌లు కీలకంగా ఉంటాయని పేర్కొంటూ, అవసరమైన మార్పులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ మేరకు తగిన ప్రణాళికను రూపొందించి త్వరితగతిన అమలు చేయాలనీ, ప్రజల ప్రయాణ భద్రతకు ఎలాంటి తడబాటు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు.

# ఎంపీ లాడ్స్ నిధుల పెంచాలి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ ఆగస్టు 06 : అనంతపురం లోక్‌సభ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో నిబంధన 377 కింద మాట్లాడుతూ, సభ్యుల స్థానికాభివృద్ధి పథకం (ఎంపీ లాడ్)లో తక్షణ మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని గట్టిగా ప్రస్తావించారు. 2011 నుండి ప్రతి ఎంపీకి ఎంపీ లాడ్స్ కింద సంవత్సరానికి కేటాయించే రూ.5 కోట్ల నిధులు ఈ రోజుల్లో ద్రవ్యోల్బణం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాల పెరుగుదలతో తక్కువగా మారిపోయాయని పేర్కొన్నారు. అనంతపురం వంటి విస్తృత గ్రామీణ నియోజకవర్గాలలో తాగునీటి కొరత, రహదారి లేమి, అభివృద్ధి లోపాలు వంటి సమస్యలు పెరుగుతున్న తరుణంలో, ప్రస్తుత నిధులు ప్రాథమిక అవసరాలకే సరిపోవడం లేదన్నారు. అలాగే ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జీఎస్టీ విధించడాన్ని తప్పుపడుతూ... కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరిగానే, ఎంపీ లాడ్స్ పనులకూ జీఎస్టీ మినహాయింపు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆర్థిక మంత్రి ని మరియు గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖను ఈ క్రింది డిమాండ్లు పరిశీలించాలని కోరారు. ప్రతి ఎంపీకి ఎంపీ లాడ్స్ కింద నిధులను కనీసం రూ.10 కోట్లకు పెంచాలని కోరారు. ఎంపీ లాడ్స్ పనులకు పూర్తిగా జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో గ్రామీణ అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## నియోజకవర్గాలకు
# ప్రోగ్రెస్ కార్డు' రెడీ..!

అమరావతి: అధికార పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ కార్డులు రెడీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి.. ఏడాది అయిన నేపథ్యంలో వచ్చే నెలలో నియోజకవర్గాల వారీగా.. ప్రోగ్రెస్ కార్డులను అందించాలని సీఎం చంద్రబాబు తాజాగా నిర్ణయించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియను కేవలం టీడీపీకి మాత్రమే పరిమితం చేయాలని భావిస్తున్నారు. ఒకవేళ బీజేపీ, జనసేనలు కూడా ముందుకు వస్తే.. అందరికీ కలిపి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వనున్నారు. అయితే.. దీనికి ఐదు అంచల్లో లక్ష్యాలను పెట్టుకున్నారు. వాటిని చేరుకున్న నియోజకవర్గాలకు ఏ+, మధ్యస్తంగా ఉన్నవాటికి ఏ, మరింతగా పనులు సాగాల్సిన నియోజకవర్గాలకు బీ ప్రాతిపదికన సర్టిఫికెట్లను అందించనున్నారు. 1) నియోజకవర్గంలో అభివృద్ధి: ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రహదారుల నిర్మాణంలో నాణ్యతకు పెద్దపీట వేసిన నియోజకవర్గాలు దీనిలో ఉంటాయి. రహదారుల నిర్మాణం ద్వారా.. గత వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించి.. వీటి ద్వారా ప్రజల సానుకూల పొందడాన్ని ప్రధానంగా దీనిలో చర్చిస్తారు. 2) సుపరిపాలన: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా .. ప్రజలకు చేరువైన ఎమ్మెల్యేల గ్రాఫ్ ను పరిగణనలోకి తీసుకుంటారు. నిజానికి రాష్ట్రవ్యాప్తంగా 132 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు. ఒక్క కుప్పం, మంగళగిరిని మాత్రమే మినహాయించారు. ఆయా నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని అనుసరించిన ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేస్తారు. కూటమి పార్టీల నేతలను కలుపుకొని పోవడాన్ని కూడా ఒక ప్రాతిపదికగా.. నియోజకవర్గాలకు.. మార్కులు వేస్తున్నారు. దీనిపై ఎప్పటి నుంచో చంద్రబాబు నాయకులకు చెబుతున్నారు. కలివిడి ముఖ్యమని దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పుడు దీనికి కూడా మార్కులు వేయనున్నారు. తద్వారా ఎక్కడైనా పొరపొచ్చాలు ఉంటే వాటిని సర్దుబాటు చేసుకునే అవకాశం ఇవ్వనున్నారు. 4) ప్రత్యర్థుల విమర్శలపై కౌంటర్: ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చే ఎమ్మెల్యేల జాబితా ఆధారంగా కూడా.. నియోజకవర్గాలకు మార్కులు కేటాయించనున్నారు. చాలా వరకు నియోజకవర్గాల్లో ప్రత్యర్థుల విషయంలో ఎమ్మెల్యేలు సైలెంట్గా ఉంటున్నారన్నది చంద్రబాబు చెబుతున్న మాట. ఇప్పుడు దీనిని కూడా నియోజకవర్గాలకు మార్కులు ఇచ్చే విషయంలో ప్రాతిపదికగా తీసుకుంటారు. నియోజకవర్గాల్లో కొందరు ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిని పరిహరించేందుకు కూడా ఈ ప్రోగ్రెస్ కార్డులు పనిచేయనున్నాయి. దీనికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటి నుంచి వచ్చే మూడు మాసాల కాలాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తయ్యాక.. ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# నైపుణ్యాలతోనే నూతన నిర్మాణం

**● భవిష్యత్ కోసం నైపుణ్యాలే ఆధారం ● సెప్టెంబర్ 1న నైపుణ్య పోర్టల్ ఆవిష్కరణ ● 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కృషి ● ప్రతి వంద కి.మీకి ఓ పరిశ్రమల క్లస్టర్ ● సీబీజీ, క్యాంటమ్ వ్యాలీ, ఫార్మా ప్రత్యేక హబ్‌లతో రాష్ట్ర అభివృద్ధికి ఊతం ● కియా మాదిరిగానే గ్రామీణ మహిళలకు ఉద్యోగాలు ● గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్**



సూర్య, ఏపీ స్టేట్ బ్యూరో : నైపుణ్యం ఉన్న యువతకు ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు నిలిచివుంటాయి. అందుకే ప్రతి యువకుడూ తాను ఉన్న స్థాయిలోనే కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో గురువారం నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనిషియేటివ్ సంయుక్తంగా సోలార్ విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది మలుపుతిప్పే ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు 164 సీట్లను సునామీలా గెలుచుకున్న కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదంతో పరిశ్రమల కోసం ప్రత్యేక క్లస్టర్లు రూపొందిస్తున్నట్టు వివరించారు. నైపుణ్యం పోర్టల్ సెప్టెంబర్ 1న ప్రారంభం ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యూత్ ను తయారు చేయాలంటే శిక్షణ, గుర్తింపు, మార్కెట్ అనుసంధానం అవసరం. అందుకే సెప్టెంబర్ 1న ప్రత్యేక నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభిస్తున్నాం అని చెప్పారు. ఈ పోర్టల్ ద్వారా యువతను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. సుజ్లాన్ శిక్షణా కేంద్రాలు ప్రారంభం నా ఛాలెంజ్‌కి స్పందించిన సుజ్లాన్ ఇప్పటికే రెండు శిక్షణా కేంద్రాలు నిర్మించి ప్రారంభించడమే కాకుండా వాటిని కార్యాచరణలోకి తీసుకువచ్చింది అని తెలిపారు. ఇది మిగిలిన ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందని మరిన్ని కంపెనీలను నైపుణ్య శిక్షణా రంగంలో పాలుపంచుకునేలా చూస్తామన్నారు. క్లస్టర్ విధానంతో పరిశ్రమల విస్తరణ అనంతలో ఆటోమొబైల్, కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీ, కడప చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, నెల్లూరులో ఎయిర్ కండిషనర్ ఉత్పత్తులు, ప్రకాశంలో సీబీజీ, గుంటూరు కృష్ణాలో క్యాంటమ్ వ్యాలీ, తూర్పుపశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆక్వా హబ్, ఉత్తరాంధ్రలో ఫార్మా, డేటా సెంటర్, మెడికల్ డివైస్ రంగాల్లో ప్రాధాన్యం ఇస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రతి 100 కిలోమీటర్లకు ఒక పరిశ్రమల హబ్ ఏర్పాటు చేస్తామని టాప్ 20 కంపెనీలను ఆహ్వానిస్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి యువగళం పాదయాత్ర సమయంలో కియా యాన్సిలరీ యూనిట్స్‌లో పనిచేస్తున్న అనంతపురం మహిళ చెప్పిన మాటలు నాకు మరువలేనివి అన్నారు. ఆమె ఇప్పుడొక గృహిణిగా కాకుండా నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి ఆదరణగా నిలుస్తున్నదని తెలిపారు. ఇదే స్ఫూర్తితో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని కూడా గ్రామీణ ఉపాధికి వేదికగా మార్చాలని సంకల్పించామని చెప్పారు.



# నాయీ బ్రాహ్మణులకు చంద్రన్న తీపి కబురు

**● మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ● సెలూన్లకు ఉచిత విద్యుత్ 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంపు ● కేబినెట్‌లో ఉచిత విద్యుత్ పెంపుపై ఆమోదం ● మంత్రి సవిత హర్షం ● ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. అర్హులైన నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ కేబినెట్ భేటీలో ఆమోదించడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చిన విషయాని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, బుధవారం సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్వహించిన కేబినెట్ భేటీలో నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్ ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రిమండలి సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ-సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపులు గుర్తింపు పొందాయన్నారు. ఈ షాపులన్నింటికీ నెలకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు. నాయీ బ్రాహ్మణులకు అందించే ఉచిత విద్యుత్ వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.100.20 కోట్లు భారం పడుతోందన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. దేవాలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు ఇచ్చే గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

## వైసీపీ ఎమ్మెల్సీ రమేష్‌పై
# దాడి హేయమైన చర్య



కడప : రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాచగొల్ల రమేష్, ఇంకా కొంతమంది వైసీపీ నాయకులపై టీడీపీ కిరాయి గూండాలు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అధికార బలంతో బరి తెగించి రెచ్చి పోయి దాడి చేయడాన్ని వైసీపీ ఆర్టిజన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. కడప జిల్లా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ రమేష్, తదితరులపై జరిగిన దాడి అమానుషమని, ఇనుప రాడ్లు, కర్రలు, రాళ్ళతో వైసీపీ పార్టీ నాయకుల వాహనాలను ధ్వంసం చేసి నాయకులను మట్టుబెట్టాలని చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. బీసీ నాయకుల పై చేసిన దాడి టీడీపీకి భస్మాసుర హస్తం అని నిరూపిస్తామన్నారు. బీసీలపై దాడి చేస్తే ఎటువంటి పరిణామాలు ఉంటాయో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి తెలియజేసేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని హెచ్చరించారు.



# ఉత్తర కాశీలో ఉత్పాతంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

అమరావతి: ఉత్తరకాశీలో సంభవించిన విపత్తు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయి, గల్లంతయ్యారని తెలిసి ఆవేదనకు గురైనట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. తప్పిపోయినవారు సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నట్టు 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్లోని ఉత్తర కాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ధరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టుకుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు వరదల్లో కొట్టుకుపోయాయి. 60 నుంచి 70 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. కనీసం నలుగురు మరణించారు. మరో 12 మందిదాకా శిథిలాల కింద ఉండి ఉంటారని భావిస్తున్నారు.

# నేతన్నల లోగిళ్లలో 'చంద్ర'కాంతులు

- చేనేతలకిచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు
- నేడు 3 పథకాలకు శ్రీకారం
- రూ.189.62 కోట్లతో ఉచిత విద్యుత్ పథకం అమలు
- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- రూ.5 కోట్ల త్రిఫ్ట్ పథకం నిధులు మంజూరు
- చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపు
- ఉచిత విద్యుత్‌తో నేతన్నలకు ఎంతో మేలు
- మగ్గాలపై నేసే నేతన్నలకు ఏడాదికి రూ.14,956లు
- మర మగ్గాలపై ఆధారపడిన నేతన్నలకు రూ32,604ల లబ్ధి
- చేనేతలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట
- 365 రోజులూ ఉపాధి... నేతన్నల ఆర్థిక వృద్ధికి పథకాల రూపకల్పన
- 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్
- ముద్ర రుణాలు, నూలు సబ్సిడీ అందజేత
- క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కుల ఏర్పాటు
- మంత్రి లోకేశ్ స్ఫూర్తితో రాష్ట్రంలో వీవర్ శాలల నిర్మాణానికి ప్రణాళికలు
- విశాఖలో రూ.172 కోట్లతో యూనిట్ మాల్ నిర్మాణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఏడాది కాలం నుంచి నేతన్నలు తమ కాళ్ల మీద తామే నిలబడి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా బృహత్తర కార్యక్రమాలకు నాంది పలికింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2.50 లక్షల మంది చేనేత వస్త్రాల తయారీనే జీవనాధారంగా చేసుకున్నారు. ఏపీలో 986 చేనేత సహకార సంఘాలు నేతన్నలకు ఉపాధి కల్పిస్తున్నాయి. రాష్ట్రంలో చేనేత రంగం రూ.1,374 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేశ్ చేనేత కష్టాలను చూసి చలించిపోయారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలనను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చేనేతలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటాయిస్తున్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి రూ.10 వేల కోట్ల పెట్టుబడితో నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ద్వారా 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మేర జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా నేతన్నలను వ్యాపారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**నేతన్నకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్**

2024లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. 50 ఏళ్లు నిండిన్న నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నారు. 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. ఈ ఏడాది జూన్ వరకూ రూ.545.50 కోట్లు నేతన్నల పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించింది.

**ముద్ర రుణాలు, నూలు సబ్సిడీ అందజేత**

క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాల బలోపేతానికి బ్యాంకు రుణాలు అందజేస్తోంది. గతేడాది 116 చేనేత సహకార సంఘాలకు రూ.40.87 కోట్లను జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా అందజేసింది. ఈ ఏడాది 110 సంఘాలకు రూ.37.75 కోట్లు రుణమివ్వడానికి నిర్ణయించింది. ప్రధాన మంత్రి చేనేత ముద్ర యోజన పథకం(ముద్ర) కింద నేతన్నలకు గతేడాది వర్కింగ్ కాపిటల్ నిమిత్తం రూ.33.25 కోట్లు అందించింది. 3,367 నేతన్నలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో జూన్ వరకు 294 మందికి రూ.2.57 కోట్లు మంజూరు చేసింది. ముడి పదార్థాల సరఫరా పథకం నూలు కొనుగోలుపై కూటమి ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. సహకార సంఘాలకు, వ్యక్తిగతంగా పలువురు నేతన్నలకు రూ.164.24 కోట్ల విలువైన నూలును 15 శాతం సబ్సిడీపై ఇవ్వగా, దీనివల్ల లబ్ధిదారులకు రూ.24.63 కోట్ల మేర లబ్ధి కలిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 135 మంది స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.13.50 లక్షల విలువైన నూలును ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేసింది.

**క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కుల ఏర్పాటు...**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖపట్నంలో అయిదు ఎకరాల్లో రూ.172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మిస్తోంది. రాష్ట్రంలో టెక్స్ టైల్స్ పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఎమ్మిగనూరుతో పాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలోనూ టెక్స్ టైల్స్ పార్కులు నిర్మించనుంది. ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్కును 77 ఎకరాల్లో నిర్మాణానికి ప్రభుత్వం శంకుస్థాపన కూడా చేసింది. చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్ తో పాటు టెక్స్ టైల్స్ పార్కు కూడా ఏర్పాటు చేయనుంది. మంగళగిరి మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2014-19లో రూ.50.15 కోట్లతో 54 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. జాతీయ హ్యాండ్లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024-25లో రూ.10.44 కోట్లతో 10 క్లస్టర్లు ఏర్పాటు చేస్తోంది. ఈ క్లస్టర్లతో 2,020 మంది లబ్ధిపొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో రూ.38.21 కోట్లతో భారీ చేనేత క్లస్టర్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. ఈ క్లస్టర్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి లబ్ధి చేకూరనుంది. మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన వీవర్ శాల మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది

**రూ.80 కోట్ల మేర ఆప్కో అమ్మకాలు**

మారుతున్న కాలనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో అయిదు జిల్లాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతో పాటు దేశంలోని ఏడు నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసింది. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేస్తోంది. ఏడాది కూటమి పాలనలో ఆప్కో షోరూమ్ ల ద్వారా రూ.80 కోట్ల మేర అమ్మకాలు జరిగాయి. ఈ కామర్స్ ద్వారా రూ.40 లక్షల మేర అమ్మకాలు జరపడం విశేషం. నేటి తరం అభిరుచులకు అనుగుణంగా చేనేత రెడీమేడ్ వస్త్రాలను రూపొందించి ఆప్కో షోరూమ్ ల ద్వారా అమ్మకాలు చేపట్టింది. ఏడాదిలో రాష్ట్రంలో అయిదు ఆప్కో షోరూమ్ లను ప్రభుత్వం ప్రారంభించింది. నేతన్నలకు 365 రోజుల పాటు పనిదినాలు కల్పించడంతో పాటు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకుంది.

**ఓడీఓపీ అవార్డుల వెల్లువ**

రాష్ట్రంలో చేనేత రంగానికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న సత్ఫలితాలిస్తున్నాయి. ఇందుకు నిదర్శనమే వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడెక్ట్(ఓడీఓపీ) అవార్డులు. కేంద్ర ప్రభుత్వం 29 ఓడీఓపీ అవార్డులు ప్రకటిస్తే, అందులో 9 అవార్డులు ఏపీకే సొంతమయ్యాయి. వాటిలో 4 అవార్డులు చేనేత ఉత్పత్తులు దక్కాయి. ఓడీఓపీ రాష్ట్ర స్థాయి అవార్డుల్లో ఏపీ బంగారు పతకం సాధించింది. భవిష్యత్తులో మరిన్ని ఓడీఓపీ అవార్డుల సాధనే ధ్యేయంగా చేనేత కార్మికులకు నైపుణ్యం పెంపుదలకు శిక్షణా కార్యక్రమాలు, తయారైన ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ గుర్తింపునకు పెద్దపీట వేస్తోంది. 20 చేనేత ఉత్పత్తులకు జీఐ ట్యాగ్ కోసం రూ.24 లక్షలు వెచ్చిస్తోంది.

**నూతన డిజైన్లకు ప్రోత్సాహం**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో చేనేత వస్త్రాల వినియోగం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా నేతన్నలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఏపీ స్కిల్ డవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా అయిదు జిల్లాల్లో నైపుణ్య శిక్షణలు నిర్వహించగా 180 మంది లబ్ధి పొందారు. చేనేత కార్మికుల్లో నైపుణ్యాన్ని వెలికితీసే ఉద్దేశంతో, నూతన డిజైన్లపై దరఖాస్తులను కూటమి ప్రభుత్వం నేతన్నల నుంచి ఆహ్వానించింది. ఉత్తమ డిజైన్లకు రూ.5 లక్షల వరకూ బహుమతులు అందజేయనుంది.

**నేడు 3 పథకాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, సీఎం చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి గురువారం శ్రీకారం చుడుతున్నారు. చేనేత దుస్తులపైనా 5 శాతం జీఎస్టీ మినహాయింపు పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నారు. చేనేతలకు రూ.5 మేర త్రిఫ్ట్ నిధులు మంజూరు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.190 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. జీఎస్టీ మినహాయింపునకు ఏడాదికి రూ.15 కోట్లను నేతన్నలకు చెల్లించాలని నిర్ణయించింది.

ఉచిత విద్యుత్ పథకంతో మగ్గాలపై నేసే నేతన్నలకు నెలకు1,233ల చొప్పున్న ఏడాదికి రూ.14,956లు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి నెలకు రూ. 2,717ల చొప్పున్న 32,604ల మేర లబ్ధి కలగనుంది. చేనేత కుటుంబాలకు త్వరలో ఆరోగ్య బీమా పథకం వర్తింప జేయడానికి ప్రణాళికలు రూపొందించింది. త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టింది.

## స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సిరాజ్‌ని అభినందించిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన జెస్సిరాజ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సిరాజ్ మాత్రపు బుధవారం నాడు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల దక్షిణ కొరియాలో నిర్వహించిన 20వ ఏషియన్ చాంపియన్షిప్ ఇంటర్నేషనల్ స్కేటింగ్ పోటీల్లో జెస్సిరాజ్ సిల్వర్ పతకం గెలుచుకోవడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించి, రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో విస్తరించడంలో ఆమె పాత్రను ప్రశంసించారు. రాష్ట్ర యువతలో క్రీడా ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఏపీలో వరుణుడి ప్రతాపం షురూ

- పలు జిల్లాలకు కుండబోత వర్షం
- ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమ, పరిసర ప్రాంతాలలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. నిన్నటి ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం , ఉత్తర తమిళనాడు తీరం వెంబడి సగటు సముద్ర మట్టానికి 3 .1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్నది. ఉత్తర కేరళ, పరిసర ప్రాంతాలలో నున్న నిన్నటి ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక , పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉంది. తూర్పు-పశ్చిమ ద్రోణి 10°ఉత్తర అక్షాంశం వెంబడి ఇప్పుడు తూర్పు మధ్య అరేబియా సముద్రం దక్షిణ భాగాల నుండి దక్షిణ అంతర్గత కర్ణాటక తమిళనాడు మీదుగా మధ్య బంగాళాఖాతం దక్షిణ భాగాల వరకు నైరుతి బంగాళాఖాతం , ఉత్తర తమిళనాడు తీర ప్రాంతములో నున్న ఉపరితల ఆవర్తనం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ 7 .6 కి.మీ ఎత్తులో విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణం వైపుకు వంగి ఉన్నది.

**ఉత్తర కోస్తా లో** :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తాలో** :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమలో** :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు , బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

# ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాల్సిందే

- మద్యం స్కాంలో తవ్వే కొద్ది సంచలన విషయాలు
- వైసీపీ నాయకులు జైలుకి వెళ్లాల్సిందే
- ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ రెడ్డి అమ్మిన బ్రాండ్లపై అనేక మీడియా సమావేశాలు జరిపినా, వైసీపీ నాయకులలో 0.0001% మార్పు కూడా రాలేదని ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు. జగన్ రెడ్డి గత ఐదేళ్లు రకరకాల బ్రాండ్లు అమ్మారు.. నాసిరకం మద్యంపై ల్యాబ్ రిపోర్టులు కూడా బయట పెట్టాం..అయినా నాసిరకం మద్యం అమ్మారు..నాసిరకం మద్యం తాగి ప్రజలు చనిపోతున్నారని చెప్పిన కూడా వైసీపీ నాయకులు ఆరోజు వినలేదు..ఈరోజు దొంగ కేసులంటూ ఏడుస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో డిజిటల్ చెల్లింపులు లేకుండా పూర్తిగా నగదు రూపంలో మద్యం

**అమ్మకాలు జరిపి వేల కోట్లు దోచుకున్నారు..**

డిస్టిలరీలను బెదిరించి, కత్తిపెట్టి జగన్ రెడ్డి లీజుకు తీసుకున్నారు. లక్ష రూపాయలతో స్థాపించిన ఆదాని కంపెనీకి 5 నెలల్లో రూ.250 కోట్ల ఆర్డర్లు ఇచ్చారు. వైసీపీ నాయకులు గజదొంగలు వారిపై కొత్త కేసులు పెట్టాల్సిన అవసరం ఏముంది..? వైసీపీ ప్రభుత్వంలో ఉన్న బ్రాండ్లు ఇప్పుడు ఒక్కటైనా ఉన్నాయా..? 7హార్స్ బ్రాండ్లు అమ్మారు..11సీట్లు వచ్చారు.. జగన్ రెడ్డి బ్రాండ్ల వల్ల ఎన్ని తాళిబొట్లు తెగిపోయయో వైసీపీ నాయకులు సమాధానం చెప్పగలరా? ఎన్ని తాళిబొట్లు తెంచితే సిట్ మీపై విచారణ వేస్తుంది.. ఎంతమంది ప్రాణాలు తీస్తే, ఎంత మంది తాళిబొట్లు తెంచితే, ఎంత డబ్బు వస్తే జగన్ రెడ్డి సుఖంగా ఉంటారు? మీ బ్రాండ్ల వల్ల చనిపోయిన ఆత్మలు మిమ్మల్ని ఓడించాయి. వెంకటేష్ నాయుడు ఎవరు? చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడు కాదా? రాజ్ కెసిరెడ్డి వైఎస్ సుజాత రెడ్డి అల్లుడు కాదా? మీ బంధువు కాదా..? కాదని చెప్పే దమ్ము జగన్ కు ఉందా..? ఆదాన్ డిస్టిలరీలో ముప్పిడి అవినాష్, రాజ్ కెసిరెడ్డికి తోడల్లుడు ఎట్లా చెబుతారు మీకు సంబంధంలేదని..లిక్కర్

**స్కాం లో వేల కోట్లు తిన్నారు..**

రాజ్ కెసిరెడ్డి, మిథున్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, చెవిరెడ్డితో సంబంధం లేదని జగన్ రెడ్డి చెప్పగలరా? గత ఐదేళ్లు వైసీపీ నాయకులు రాజభోగాలు అనుభవించారు. వీటన్నింటికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. విజయసాయిరెడ్డి జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కాదా? లిక్కర్ స్కామ్లో డబ్బు పంచుకోలేదా? విజయసాయిరెడ్డి వైజాగ్ ఇన్చార్జి కాదా..? వీళ్లతో సంబంధం లేదని సిగ్గులేకుండా ఎలా చెబుతారు..? లిక్కర్ స్కామ్ జరిగింది..మద్యం ద్వారా డబ్బులు సంపాదించామని విజయసాయిరెడ్డి చెప్పిన తరువాత వైసీపీలో ఉన్న ప్రతి నాయకుడికి లిక్కర్ స్కామ్తో సంబంధం ఉంది. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉంటే స్కాం ఎలా జరుగుతోందని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు..

తమిళనాడులో 25 సంవత్సరాలుగా ప్రభుత్వ మద్యం షాపులు నడుస్తున్నాయి. ఇదే ప్రభుత్వం మద్యం దుకాణాల్లో రూ.1000 కోట్లు మనీలాండరింగ్ జరిగిందని ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుంది. ఇదంత చూసిన తరువాత వైసీపీ నాయకులు అక్కడకు వెళ్లి స్కాం చేయడానికి ఏపీ లో ప్రభుత్వం మద్యం దుకాణాలు పెట్టారని అనుమానం కలుగుతోంది. ప్రభుత్వం దుకాణాలు పెట్టింది స్కాం చేయడానికే..వైసీపీ నాయకులు రాజభోగాలు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది.. వైసీపీ పాలనలో మద్యం స్కాంకు ఎన్ని విమానాలు, ఎన్నిసార్లు ఉపయోగించారు, విమానాలకు ఎంత డబ్బులు కట్టారు.. ఎంత మంది ప్రయాణించారో దర్యాప్తు చేయాలి. వెంకటేష్ నాయుడు సంవత్సరానికి రూ.4లక్షల ట్యాక్స్ కట్టే వ్యక్తి ఎలా స్పెషల్ ఫ్లయిట్ ఎక్కారు.. సొంత కారు కూడా లేదు వ్యక్తి ఒంగోలు లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుకూలంగా డమ్మీ నామినేషన్ ఎలా వేశాడు..



ఎంత సంపాదిస్తే హీరోయిన్లతో ఫ్లయిట్ లో ప్రయాణిస్తాడు.. వైసీపీ నాయకుల లీగల్ సెల్ ను ప్రతిష్టంగా చేయాలని జగన్ మాట్లాడుతున్నాడు ...చేసిన దొంగ పనులకు, పడుతున్న కేసులకు లీగల్ సెల్ కావాల్సి వచ్చింది.. వైసీపీ పార్టీ ఆఫీస్ మూసి, లీగల్ సెల్ ఇచ్చిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు. తప్పు చేశామని జగన్ రెడ్డి బయటికొచ్చి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మద్యం స్కాంలో క్లైమాక్స్ వచ్చిందని అనుకునేలోపు తవ్వేకొద్ది సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి...వర్ధన్ మాన్ కాలేజీలో దొరికిన రూ.11 కోట్లు వైసీపీ నాయకులవి కాకపోతే ఎవరి..అక్కడ డబ్బులు ఉన్నాయని చెప్పింది ఎవరు.. జగన్ రెడ్డి చెప్పాలి.. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఈ కూటమి ప్రభుత్వంలో జరగకుండా చూస్తున్నాం.. గతంలో పొరుగు రాష్ట్రాలను నుంచి మద్యం తెచ్చుకునేవారిమి..ఇప్పుడు మన రాష్ట్రం నుంచి పొరుగు రాష్ట్రాల వారు మద్యం తీసుకెళ్లే పరిస్థితి వచ్చింది..కూటమి ప్రభుత్వం మద్యం పాలసీ వల్ల తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ వంటి పొరుగు రాష్ట్రాలకు ఆదాయం తగ్గింది. గత ఐదేళ్లు వైసీపీ నాయకులు చేసిన తప్పులను ఒప్పుకొని జైలుకి వెళ్లాలని ఆయన సూచించారు.

# ఈపీఎస్ కనీస పింఛనుపై త్వరలో ప్రకటన

**పార్లమెంటులో విశాఖ ఎంపీ భరత్‌కు కేంద్రమంత్రి సమాధానం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయను విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ కోరారు. ప్రభుత్వం రంగ సంస్థలు (పీఎస్యూ), ప్రైవేట్ రంగాల నుంచి పదవీ విరమణ చేసిన వేల మంది ఉద్యోగులు తక్కువ పెన్షన్తో జీవితాన్ని కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెన్షన్ మొత్తం పెంపు, చెల్లింపుల వేగవంతం తదితర అంశాలను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందిస్తూ.. పెన్షనర్లకు కనీస పెన్షన్ నిర్ణయంపై కేంద్రం త్వరలో కీలక ప్రకటన చేస్తుందని ఎంపీకి కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగ భవిష్య నిధి చందారులకు ఈపీఎస్-95 కింద చెల్లించే కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని చాలా ఏళ్లుగా డిమాండ్లు వస్తున్నాయి. పెన్షన్ మొత్తాన్ని కనీసం రూ.7 వేలకు పెంచాలని ఈపీఎస్-95 ఆందోళన కమిటీ ఎప్పటి నుంచో కోరుతోంది. ఢిల్లీ వేదికగా పలుమార్లు ఈ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా నిర్వహించారు. పెన్షనర్లు, వారి జీవిత భాగస్వామికి ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలన్న డిమాండ్ కూడా ఉంది. కేంద్రం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటే దేశంలో సుమారు 80 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.

# టూరిజం ఇన్వెస్టర్లతో పర్యాటక మంత్రి భేటీ

- ప్రతిపాదనల పరిశీలించిన టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణపై మంత్రి దుర్గేష్ చర్చ



అమరావతిః రాష్ట్ర సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ బిజీ బిజీగా గడిపారు. కేబినెట్ అనంతరం పేషీకి వచ్చిన మంత్రి కందుల దుర్గేష్.. టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ తో కలిసి సచివాలయం రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పలువురు టూరిజం ఇన్వెస్టర్లతో భేటీ అయ్యారు. వారు రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించారు. అందులో భాగంగా తొలుత పాంజియా ప్రతినిధి ప్రదీప్ మోచర్ల భేటీ అయ్యారు. యూరప్, హాంకాంగ్ తదితర ప్రాంతాల్లో ఉన్నటువంటి థీమ్ పార్క్ లను ఏపీలో ఏర్పాటు చేస్తామన్నారు. 5 ఎకరాల్లో రూ.30-రూ.35 కోట్ల పెట్టుబడితో భద్రతకు పెద్దపీట వేస్తూ వివిధ వయస్కుల వారు ఆహ్లాదంగా గడిపేలా, క్విట్ ఇండియా, ఖేలో ఇండియా తరహా గేమ్స్ ఆడుకునేలా, వెల్ నెస్ సెంటర్ తరహా ఉపయోగపడేలా, పౌరాణికం ఉట్టిపడేలా ఇండియాలోనే మొట్టమొదటి థీమ్ పార్క్ ను వైజాగ్ లో ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా త్రీడీ మాస్టర్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. థీమ్ పార్క్ లో అన్ని వయసుల వారు సరదాగా గడిపేలా హంపీ స్టోన్, వైట్ ఎలిఫెంట్, లైట్ హౌస్ అండ్ బోట్, మ్యూజికల్ పాండ్, ఈగల్ షేప్, మంకీ ఫారెస్ట్, కోబ్రా పోర్ట్,వాటర్ ఫాల్స్, వైట్ బుల్, టైగర్ ట్రెయిల్, ట్రీపాట్స్, పార్కర్ ఏరియా, ఎబిలిటీ ట్రాక్, సీనియర్ స్పాట్ ఏరియా తదితర ప్రక్రియలు ఉంటాయన్నారు. ఈ క్రమంలో టూరిజం పాలసీని మంత్రి దుర్గేష్, అజయ్ జైన్ లు వివరించారు. ప్రస్తుత కాలంలో చిన్నారులను మొబైల్ నుండి దూరం చేసి మానసిక, శారీరక ఆరోగ్యానికి పెద్దపీట వేయాలన్నది తమ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా ఫిన్లాండ్ కు సంబంధించిన ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం పొద్దటూరులో అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ పార్క్ ఎక్స్ పీరియం రూపకర్త, ఛైర్మన్ రామ్ దేవ్ రావు మంత్రి దుర్గేష్ ను కలిశారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియం బొటానికల్ గార్డెన్ తరహా పార్క్ ను ఏపీలని అమరావతి లేదా బీచ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. ఈ పార్క్ ఏర్పాటుతో మంచి టూరిజం స్పాట్ గా మారుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎక్స్ పీరియం ను సందర్శించాలని రాందేవ్ రావు మంత్రి దుర్గేష్ ను కోరారు.

త్వరలోనే సందర్శిస్తామని అనంతరం నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆ తర్వాత మరో కంపెనీ అధినేత వైజాగ్ లో వెల్ నెస్ సెంటర్లు, 50 టెంట్ సిటీలు ఏర్పాటు చేస్తామని ముందుకొచ్చారు. అరకు, లంబసింగి, మారేడుమిల్లి, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. దాదాపు 500 - 1000 చదరపు అడుగులు ఉండేలా వుడెన్ హౌసెస్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికే తాము ఊటీ, చిరపుంజీ తదితర పర్యాటక ప్రాంతాల్లో ఈ తరహా హౌసెస్ ఏర్పాటు చేసి మంచి ఫలితాలు పొందామని వివరించారు. ఇవి పర్యాటకులకు మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తాయని, ఫైవ్ స్టార్ హోటల్ లో ఉండే విధంగా తాము నిర్మిస్తామని మంత్రి దుర్గేష్ కు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులు సమర్పించిన ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ పరిశీలించి సావధానంగావిన్నారు. తదుపరి మీటింగ్ నాటికి మరింత సమాచారంతో రావాలని, అమలు చేసే విషయం గురించి చర్చిద్దామని సూచించారు. అనంతరం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నోడల్ ఆఫీసర్ రేగుల్ల మల్లికార్జున రావు మంత్రి దుర్గేష్ ని కలిశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రోత్సహించడం, ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి, జాతీయ జెండా గురించి అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమంపై చర్చించారు..అదే విధంగా స్క్రీన్ ప్లే పిక్చర్స్ పతాకం పై ప్రవీణ్ కేవీ నిర్మాణంలో చిరంజీవి కృష్ణపల్లి డైరెక్టర్ మొదటి చిత్రంగా రూపుదిద్దుకుంటున్న "ఓ ప్రేమ" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా హీరో, హీరోయిన్ సాయి తేజవర్మ,మధుస్మిత, చిత్ర యూనిట్ కు మంత్ర దుర్గేష్ ఆల్ ది బెస్ట్ తెలపగా, అందుకు చిత్ర బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్రం దృష్టికి వర్జీనియా పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలు

**కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌ను కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్?**



ఢిల్లీ/ఏలూరు, సూర్య బ్యూరో : ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకువెళ్ళారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కలిసిన ఎంపీ పుట్టా మహేష్.. 2024- 25 ఏడాదిలో ఏపీ రైతులు 80 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేయగా, కేంద్రం 60 మిలియన్ కేజీల పొగాకు విక్రయాలకే అనుమతి ఇచ్చిందని, ఇప్పటి వరకూ 35 మిలియన్ కేజీలు మాత్రమే సేకరించారని, ఈ సీలింగ్ తొలగించి, రైతుల వద్ద ఉన్న అదనపు పొగాకును కూడా విక్రయించడానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. పామాయిల్ రైతుల సమస్యలను కూడా కేంద్రమంత్రి దృష్టికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకువెళ్లారు. ఇటీవల పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితులను కూడా ఎంపీ కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకు వచ్చారు. ముడి పామ్ ఆయిల్ సిపిఒ ధరను టన్నుకు రూ.1 ఒక లక్ష ,25 వేలు ఉండేట్లు చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఎంపీ తెలిపారు. ?సమస్యలను సావధానంగా విన్న కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ అతి తక్కువ పెనాల్టీతో అనుమతి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# సంపాదకీయం



## పరిష్కార దిశగా ఆత్మనిర్భర భారత్ !

ప్రపంచంలో వాణిజ్యం చాలా వేగంగా మారుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన "అమెరికా ఫస్ట్" వ్యాపార విధానం వల్ల భారత్ సహా అనేక దేశాలకు కొత్త సమస్యలు వచ్చాయి. అమెరికా విదేశీ వస్తువులపై పన్నులు పెంచడం వల్ల భారత్ దేశ ప్రయోజనాలకు అనుకూలంగా వాణి జ్యం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇది భారత్ కి పెద్ద సవాలు. మార్కెట్లు కొనసాగించాలా లేదా మన దేశంలో తయారయ్యే వస్తువులను ప్రోత్సహి స్తూ ముందుకు సాగాలా అనే సందేహం తలెత్తింది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక సమతుల్యమైన విధానాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది.

భారత్ ఇప్పటికే కొంత చర్యలు తీసుకున్నా, ఇంకా మరిన్ని మార్పులు చేయాల్సి ఉంది. ముఖ్యంగా మన దేశంలో ఉన్న పన్ను విధానాలను సులభ తరం చేయాలి. ప్రస్తుతం పన్నుల వ్యవస్థ చాలా కష్టం, మార్పులు ఎక్కువ. దీనివల్ల విదేశీ వ్యాపారులు ఇబ్బంది పడతారు. దీనిని సులభతరం చేస్తే భారత్ ప్రపంచానికి కూడా ఒక ఆశగా మారుతుంది. భారతదేశం విదేశీ వస్తువులపై ఆధారాన్ని తగ్గించి, దేశంలోనే తయారయ్యే వస్తువులను ఎక్కువగా వినియోగించాలి. ఇది "ఆత్మనిర్భర భారత్" పథకం లోని ప్రధాన లక్ష్యం. మన స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది, విదేశీ మార్కెట్లలో పోటీకి మనం సిద్ధపడతాం.ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకూ భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. ప్రభుత్వం కూడా మార్కెట్లో దేశీయ వస్తువుల ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక మద్దతులు అందించి వాటి సామర్థ్యాన్ని పెంచాలి.

మనం తయారు చేసే వస్తువులు అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలి. తద్వారా విదేశీ మార్కెట్లలో మన ఉత్పత్తులు అంగీకరించబడతాయి. అందు కోసం పరిశోధన, అభివృద్ధికి ఎక్కువ పెట్టుబడులు ఇవ్వాలి. విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామిక రంగం కలిసి పనిచేయాలి.అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా కస్టమైజేషన్, కొత్త మార్కెట్లకు సరిపడే విధంగా మార్పులు చేయగలగాలి.

భారతదేశం, అమెరికాసహా ఇతర దేశాలతో ద్వైపాక్షిక, బహుపాక్షిక వాణిజ్య ఒప్పందాల ద్వారా మార్కెట్ అవకాశాలను విస్తరించాలి. అయితే, ఒప్పందాలు ఎప్పుడూ దేశ ప్రయోజనాలకుగాను, పరిశ్రమల రక్షణ కోసం వుండాలి.అమెరికా వంటి దేశాలందించే పన్నుల ఒప్పందాలను కచ్చితంగా సమీక్షించి, అవసరమైతే పరస్పర ప్రయోజనాల ఆధారంగా మాత్రమే ఒప్పందాలు చేయాలి.

మనం అమెరికా మార్కెట్ మీద మాత్రమే ఆధారపడటం తగ్గించాలి. ఆఫ్రి కా, యూరోపియన్ యూనియన్, ఆసియా దేశాలు, లాటిన్ అమెరికా వంటి విభిన్న మార్కెట్లలో మన ఉత్పత్తులకు అవకాశాలు అన్వేషించాలి.ఇది మన వాణిజ్య నష్టాలను తగ్గించే సమర్థ మార్గం. ఒక మార్కెట్ లో సమస్యలు వచ్చినా, ఇతర మార్కెట్ల ద్వారా వ్యాపారం కొనసాగుతుంది.సమయాన్ని, ఖర్చును తగ్గించేందుకు రవాణా, నిల్వ, సరఫరా వ్యవస్థలను ఆధునీకరిం చాలి. నిబంధనలు సరళతరం చేసి, ఎగుమతులు త్వరగా, తక్కువ ఖర్చుతో జరిగేలా చూడాలి.అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడటానికి ఇది చాలా కీలకం.అమెరికా ఇప్పుడు రష్యాతో భారతదేశం కొనసాగిస్తున్న వాణిజ్య సంబంధాల కారణంగా టారిఫ్లతో బెదిరించే ప్రయత్నం చేస్తున్నా, భారత్ ఈ ఒత్తిడికి వంగకుండా ముందుకు సాగుతోంది. ఇది మన దేశ ధైర్యానికి, స్వాతంత్ర్యానికి ప్రామాణిక ఉదాహరణ. ఇతర దేశాల ఒత్తిడులు మన రాజకీయం, ఆర్థిక ప్రయోజనాల ముందు అడ్డుపడలేవని భారత్ స్పష్టంగా చెప్పింది.రష్యాతో ఉన్న సంబంధాలు భారతదేశం రక్షణ, ఆర్థిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నవి. భారత్ ఈ నిర్ణయంతో తన స్వార్థాలను పక్కన పెట్టకుండా, సమర్థవంతమైన వ్యూహంతో భవిష్యత్ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంది. ఈ ధైర్యవంతమైన నిర్ణయం భారతదేశం అంతర్జా తీయ వేదికపై మరింత బలమైన, స్వతంత్ర రాజ్యంగా ఎదగడంలో కీలకమని చెప్పొచ్చు.

అమెరికా టారిఫ్లు కారణంగా పెట్టుబడులు తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశం అనుకూలమైన వాతావరణం కల్పించి విదేశీ పెట్టుబడులను ప్రోత్స హించాలి. పెట్టుబడి చట్టాలు సులభతరం చేసి, పారదర్శకత పెంచాలి. ఉత్పత్తుల నాణ్యత మరియు సామర్థ్యం పెంచేందుకు శ్రమశక్తి నైపుణ్యాలను మెరుగుపరచాలి. పరిశ్రమలకు తగిన శిక్షణ, విద్యా కార్యక్రమాలు తీసుకు రావాలి. ఇది ఉద్యోగ అవకాశాల క్షేత్రంలో సహాయకం అవుతుంది.ఇ-కామర్స్, ఆన్లైన్ మార్కెటింగ్ను ప్రోత్సహించి, చిన్న వ్యాపారాలకు ప్రపంచ మార్కెట్ చేరువ అవ్వాలని చూడాలి. డిజిటల్ టెక్నాలజీ ద్వారా సరఫరా గొలుసులను మెరుగుపరచాలి.భారత వ్యాపార, వాణిజ్య విధానాలను తరచూ సమీక్షించి, అవసరమైతే త్వరగా మార్పులు తీసుకోవాలి. ప్రపంచ పరిస్థితులు మారుతూ ఉండటంతో వేగవంతమైన ప్రతిస్పందన తప్పనిసరి.

.ట్రంప్ టారిఫ్ యుద్ధం భారతదేశం కోసం పెద్ద సవాలుగా మారింది. కానీ ఈ సవాలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధం. ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని అమలు చేసి, దేశీయ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం, ఇతర దేశాలతో వ్యాపార సంబంధాలు విస్తరించడం, సరళమైన విధానాలు రూపొందిం చడం, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా భారత్ ఈ సమస్యలను అధిగ మించగలదు.టారిఫ్ యుద్ధం వలన ఏర్పడిన ఒత్తిడిని అధిగమించడానికి భారతదేశం సమగ్ర వ్యూహంతో ముందుకు రావడం తప్పనిసరి. దేశీయ ఉత్పత్తుల ప్రోత్సాహం, మార్కెట్ వైవిధ్యం, సరళమైన నిబంధనలు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ఇలా అన్ని రంగాల్లో సమన్వయంగా పనిచేయాలిఇలా భారతదేశం ప్రపంచ ఆర్థిక వేదికపై బలమైన స్థానం సంపాదించి, భవిష్యత్తులో ఎటువంటి టారిఫ్ యుద్ధాలు వచ్చినా వాటిని జయించే సామర్థ్యాన్ని పొందుతుంది. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి దిశగా ఈ మార్గం తప్పకుండా ఒక విజయం అవుతుంది. అందరూ కలిసి సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతే, భారతదేశం నిజమైన ఆర్థిక మహాశక్తిగా ఎదగడం ఖాయం.

# పెండింగ్ కేసులకు పరిష్కార మోక్షం ఎప్పటికి?

- విచారణకు రాని సాక్షులు, ప్రాసిక్యూషన్ ఆలస్యం
- న్యాయమూర్తుల కొరత ఉన్నా స్పందించని ప్రభుత్వాలు
- దిగువస్థాయి సిబ్బంది నియామకాలు ఆగిపోవటంతో ఇబ్బందులు
- క్రింది కోర్టుల నుంచి సుప్రీం కోర్టు వరకు ఇదే పరిస్థితి
- కోర్టుల మెట్ల మీద పడిగాపులు కాస్తున్న వేలాది మంది
- వాయిదాల వెల్లువలతో తీవ్ర నిరాశా నిస్పృహలు




తేజస్విని
హైదరాబాద్

న్యాయం పొందడమే ఒక మనిషికి అత్యవసరమైన హక్కు. అది ఆల స్యం కావడమే న్యాయం దొరకనట్లే అవుతుంది అన్న మాట మనం తర చూ వింటుంటాం. కానీ ఈమాట నేడు తెలుగు రాష్ట్రాల్లో అసలు పరిస్థి తిని బలంగా ప్రతిబింబిస్తోంది. ప్రజలు న్యాయానికి ఆశతో కోర్టులను ఆశ్ర యిస్తున్నా, నిర్ణయాలు రావడంలో నెలలు కాదు, సంవత్సరాలు గడుస్తున్నాయి. ఇంతకాలం వేచిచూసిన వారికి చివరికి న్యాయ మే దూరమవుతోంది. ఇది ఒక వ్యక్తిగత సమస్య కాదు. ఇది సామాజి కం గా ప్రమాదకరమైన దశకు చేరిన వ్యవస్థలో లోపం. న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి అంటే, కేసులు వేగంగా పరిష్కారమవుతూ ఉండా లి. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఇది అసలే సాధ్యం కానివిధంగా తయార వుతోంది.

తెలుగు రాష్ట్రాల్లో న్యాయం ఆలస్యమవుతున్న దృశ్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జిల్లా,సబార్డినేట్ కోర్టుల్లో పెండింగ్ కేసుల సంఖ్య ఆశ్చర్య కరం గా పెరుగుతోంది. 2020 డిసెంబర్ 31 నాటికి తెలంగాణలో పెండింగ్ కేసుల సంఖ్య 6.91 లక్షలు కాగా, 2025 జూలై 28 నాటికి ఇది 9.54లక్షలకు చేరింది. అదేతరహాలో, ఆంధ్రప్రదేశ్లో 2020 నాటి కి 6.49 లక్షల కేసులు పెండింగ్గా ఉండగా, ప్రస్తుతం 8.99 లక్షల కు పెరిగాయి. అంటే రెండు రాష్ట్రాల్లోనూ కేసుల పెండింగ్ శాతం దాదా పు 38%గా పెరిగింది, ఇది దక్షిణ భారతదేశంలో అత్యధికంగా నమో దు అయిన పెరుగుదల. కోర్టుల్లో పని చేయాల్సిన న్యాయమూర్తుల సంఖ్య అవసరానికి తగినంతగా లేదు. తెలంగాణలో చాలా కేసులు ఉండగా, న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉండటం వలన ఒక్కో న్యాయమూర్తి భారీ కేసుల భారం ఎక్కువవుతుంది. దీంతో కేసుల విచా రణ వేగం తగ్గిపోతుంది. ఆంధ్రప్రదేశ్లో కూడా ఇదే పరిస్థితి ఉంది.

కేసుల విచారణలో వాయిదాలు చాలా ఎక్కువగా ఉంటాయి. సాక్షులు హాజరుకాకపోవడం, న్యాయవాదులు విచారణకు రాలేకపోవడం వంటి కారణాలతో ప్రతి కేసు వాయిదా పడుతుంటుంది. ఈ వాయిదాల వల్ల కేసులు నిశ్చితకాలంలో పూర్తి కాలేకుండా పెండింగ్గా మిగిలిపో తున్నా యి. పోలీసులు మరియు ప్రభుత్వ న్యాయవాదులు సకాలంలో అభియోగపత్రాలు, సాక్ష్యాలను సమర్పించకపోవడం వల్ల కేసులు ముందుకు సాగడం ఆలస్యం అవుతుంది. దీనితో విచారణలు మరింత వాయిదాల కారణమవుతున్నాయి.

కొన్ని కోర్టులు ఇంకా పాత పద్ధతుల్లోనే వ్యవహరిస్తున్నాయి. కేసుల ఫైళ్ళు, నోటీసులు, విచారణ రికార్డులు ఆధునిక సాంకేతికత ఉపయో గిం చకుండా మానవీయంగా నిర్వహించడం వల్ల పని నెమ్మదిగా జరుగుతోంది. కోర్టుల్లో పని చేసే సహాయక సిబ్బంది, క్లర్కులు, టైపిస్టు లు కొరత కారణంగా ఫైళ్ల నిర్వహణ, విచారణకు అవసరమైన ఏర్పా ట్లు ఆలస్యంగా జరుగుతున్నాయి.నిధులు, వనరులు సరిపోకపో వడం, న్యాయవ్యవస్థకు సరిపడా స్వాతంత్ర్యం లేని కారణాల వల్ల పరిపాలన లో బలహీనతలు కనిపిస్తున్నాయి. దీంతో కోర్టుల పనితీరు ప్రభావిత మవుతోంది.

పెండింగ్ కేసులు ప్రజల జీవితం మీద తీవ్ర ప్రభావం చూపుతున్నా యి. ఇది ముఖ్యంగా ఆర్థికంగా బలహీనులైన పేదరిక రేఖకి దిగువున (బిపి ఎల్ ) ఉన్న వర్గాలపై మరింతగా పడుతోంది. వారి న్యాయం ఆలస్యం కావడం వల్ల ఎదురయ్యే సమస్యలు విస్తృతంగా ఉన్నాయి.కేసు విచారణకు, కోర్టు సమావేశాలకు బారీగా హాజరుకావాల్సి రావడం వలన రోజువారీ ఆదాయం

> **తెలుగు రాష్ట్రాల్లో న్యాయ వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు పెండింగ్ కేసులు. నేరం జరిగిన వెంటనే బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారు. కానీ కేసు విచారణ పూర్తయ్యేలోపే సంవత్సరాలు గడుస్తున్నా, న్యాయం దొరుకుతుందా, లేదా అన్న అనిశ్చితిలో బాధితులు జీవితాన్ని గడిపే పరిస్థితి ఏర్పడింది. ప్రతి రోజు కోర్టుల మెట్ల మీద వేలాది మంది ప్రత్యక్షంగా చూసే దృశ్యం - వాయిదాల వెల్లువ, మళ్లీ మళ్లీ వచ్చే తేదీలు, విచారణకు రాని సాక్షులు, ప్రాసిక్యూషన్ ఆలస్యం, న్యాయమూర్తుల కొరత. ఈ వ్యవస్థలో న్యాయం ఒక గమ్యం కాకుండా, ఒక ప్రయాణంగా మారిపోయింది. అది కూడా ఆగిపోయిన రైలు ప్రయాణంలా ,ఎప్పటికీ సాగేదో తెలియని మార్గంలో.**

కోల్పోతున్నారు. చాలా మంది రోజువారీ కనీస వేతనం మీద ఆధారపడుతున్న పేద ప్రజలు కష్టాలను ఎదుర్కొంటున్నారు. కోర్టుకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చులు, న్యాయసలహాల ఖర్చులు పెరిగిపోతూ ఉంటాయి.

పెండింగ్ కేసులు ఉన్న వారి ఎక్కువ సంఖ్య జైల్లో బెయిల్ పొందలేక నిరుద్యోగంగా ఉంటున్నారు. పేద వర్గాల వారు ఆ బెయిల్ ఖర్చులు తగినంత త్వరగా సమకూర్చలేరు. ఫలితంగా నిర్దోషులూ జైలులో నెలల తరబడి ఉంటున్నారు.ప్రత్యేకించి కుటుంబాలను ఈ సమస్య గట్టి దెబ్బతీస్తుంది. ఆర్థిక మద్దతుదారులు కోర్టుకు వెళ్లడం వల్ల కుటుం బ ఖర్చులు సరిగ్గా నిర్వహించలేకపోవడం, పిల్లల చదువు, వైద్యసేవలు తగ్గిపోవడం సహజం. ఇది బీపీఎల్ వర్గాల జీవన ప్రమాణాలను మరింత క్షీణింపజేస్తుంది.

న్యాయం కోసం దీర్ఘకాలం ఎదురుచూస్తూ ఉండటం వల్ల బాధితులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. అనిశ్చి తి, భయభ్రాంతులు పెరిగి వారి సామాజిక, వ్యక్తిగత జీవితం ప్రభావి తమవుతుంది.పేద, బలహీన వర్గాల వారికి న్యాయం తక్కువ అవకా శాలతో వుంటుంది. ఇది సామాజిక అసమానతను పెంపొం దిస్తుంది. ధనికులు, బలగాలు న్యాయ వ్యవస్థలో తక్షణమే పురోగతి సాధించినా, పేదలకు ఈ అవకాశాలు చాలా తక్కువ.

ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు మొదటిగా తీసుకోవాల్సిన చర్య జడ్జీల కొరతను వెంటనే పరిష్కరించడమే. . ప్రస్తుతం చాలాచోట్ల న్యాయస్థా నాలు ఖాళీగా ఉన్నాయి. జడ్జీలు లేనందున కేసులు విచారణకు వచ్చే అవకాశమే లేదు. ప్రభుత్వాలు కొత్తగా న్యాయమూర్తుల నియామకంపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే విచారణ ప్రక్రియ వేగవంతమవుతుంది.దీంతో పాటు, విచారణలో అసంబద్ధమైన ఆలస్యాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. తరచుగా "అడ్జర్న్" అనే పదం న్యాయవ్యవస్థలో సాధారణంగా వినిపిస్తుంది. న్యాయవాదులు, కేసు పక్షాలు విచారణను వాయిదా వేయడం వలన ఒక్కో కేసు నిడివి సంవత్సరాల తరబడి పొడవవుతుంది. దీనికి కఠినమైన నియమాలు అవసరం. నిర్దిష్ట కారణం లేకుండా విచారణ వాయిదా వేసే అధికారాన్ని పరిమితం చేయాలి. ఇంకొక కీలక సమస్య ఆధునిక సాంకేతికతను పూర్తిగా వినియోగించకపోవడమే. ఈ-కోర్టులు, వీడియో కాన్ఫరెన్స్, డిజిటల్ ఫైల్ మేనేజ్మెంట్ వంటి విధానాలను విస్తృతంగా అమలు చేస్తే, కేసుల పరిష్కారం వేగవంతంగా జరుగుతుంది. చిన్నచిన్న ఫార్మాలిటీల కోసం న్యాయస్థానాలకు రాకుండా, ఆన్లైన్లోనే పరిష్కరించే అవకాశాలు కల్పించాలి.

పెండింగ్ కేసుల భారం న్యాయవ్యవస్థపై ఉన్నదంటే, అదే భారం బాధితుల జీవనంపై కూడా తీవ్రంగా ఉంది. ఓ కేసు కొరకు దశాబ్దాలుగా కోర్టులకు తిరిగే వ్యక్తి జీవితం ఒక సుడిగుండంలో చిక్కుకుని పోయినట్టే. ముఖ్యంగా నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, శారీరకంగా బలహీనులు ఈ వ్యవస్థలో పూర్తిగా అన్యాయానికి గురవుతున్నారు. బెయిల్ డబ్బు ఇవ్వలేక జైలులో ఉండేపేద వర్గానికి చెందిన యువకుల సంఘటనలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. న్యాయం ఆలస్యం అవడమే అన్యాయంగా మారుతోంది.

దీనికి మరో పరిష్కారం తీర్పుల డెలివరీపై సమయపాలన కలిగించడం. ఒక నిర్దిష్ట గడువు లోపల తీర్పు ఇవ్వాల్సిన విధంగా న్యాయమూర్తులకు ఉత్తర్వులు ఇవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా ట్రాకింగ్ మెకానిజం రూపొందించాలి. కోర్టులు ఇచ్చే తీర్పుల ఆలస్యం కూడా అనేక కేసుల్లో బాధితుడికి నష్టాన్ని కలిగించే పరిస్థితి ఏర్పడుతోంది.అంతేకాదు, ప్రొబేషన్, కంపౌండబుల్ ఆఫెన్సెస్ వంటి చిన్నచిన్న నేరాల్లో నేరుగా నిపుణుల ఆధ్వర్యంలో పరిష్కారాలకు దారులు తీయాల్సిన అవసరం ఉంది. దీని వలన ప్రధాన నేర కేసులపై కోర్టులు ఎక్కువ శ్రద్ధ పెట్టగలుగుతాయి.

మొత్తంగా చెప్పాలంటే, న్యాయ వ్యవస్థను సామర్థ్యం కలిగినదిగా తీర్చిదిద్దేందుకు మానవవనరులు, సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన పాలసీలు, బాధ్యతాయుతమైన విచారణలతో ముందుకు వెళ్లాలి. అప్పుడే పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించవచ్చు. బాధితులకు త్వరిత న్యాయం అందించవచ్చు. ఇది సామాజిక న్యాయానికి చేసిన అతిపెద్ద సేవ అవుతుంది.

# భద్రత డొల్లతనాన్ని ఎత్తి చూపుతున్న సైబర్ ముప్పు




- డిజిటల్ వృద్ధితో పాటు పెరుగుతున్న ప్రమాదాలు
- విస్తరించిన కనెక్టివిటీ, సాంకేతిక పరిజ్ఞానం మాటున సైబర్ నేరస్థుల దాడులు
- వ్యవస్థలను రాజీ చేయడానికి అధునాతన సాధనాల వాడకం
- బ్యాంకింగ్, బీమా , ఆరోగ్య సంరక్షణ హాస్పిటాలిటీ రంగాలపై ప్రభావం
- ప్రభుత్వ వ్యవస్థ, జాతీయ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా హ్యాకర్లు

డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912

భారతదేశంలో సైబర్ ముప్పు ఒక కీలకమైన దశకు చేరుకుంది, సైబర్ దాడులు, మాల్వేర్ బెదిరింపులు గతంలో కంటే తరచుగా, సంక్లిష్టంగా నష్టపరిచే విధంగా ఉన్నాయి. కొత్త టెలిమెట్రీ డేటా ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న 8.44 మిలియన్ల ఎండ్పాయింట్ ఇన్స్టాలేషన్ల నుండి సేకరించిన డేటా దేశంలో ఆశ్చర్యకరంగా 369.01 మిలియన్ల విభిన్న మాల్వేర్ గుర్తింపులను చూసింది. దేశంలో వేగవంతమైన డిజిటల్ వృద్ధితో పాటు పెరుగుతున్న ప్రమాదాల యొక్క స్పష్టమైన చిత్రాన్ని ఈ నివేదిక చిత్రీకరిస్తుంది, విస్తరించిన కనెక్టివిటీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం సైబర్ నేరస్థుల దాడులు ఎలా విజృంభిస్తున్నాయి, ఎలా విస్తృతం చేసింది నొక్కి చెబుతుంది. సిగ్నేచర్ బేస్డ్ అనగా సంతకం-ఆధారిత ద్వారా 85.44 శాతం దుర్బలత్వాన్ని సూచిస్తున్నాయి. 14.56 శాతం ప్రవర్తన-ఆధారిత గుర్తింపు ద్వారా కనుగొనబడ్డాయి, ఇది గతంలో చూడని దాడి పద్ధతుల పెరుగుదలను సూచిస్తుంది. అన్ని డిటెక్షన్లలో ట్రోజన్లు అత్యధికంగా 43.38% వాటాను కలిగి ఉన్నాయి, తరువాత ఇన్ఫెక్టర్లు 34.23% వాటాను కలిగి ఉన్నాయి, మిగిలినవి ఇతర మాల్వేర్ జాతులను కలిగి ఉన్నాయి. సైబర్ దాడి చేసేవారు వ్యవస్థలను రాజీ చేయడానికి అధునాతన సాధనాలను ఎలా ఎక్కువగా ఉపయోగిస్తున్నారు, ఎలా లక్ష్యం చేసుకుంటున్నారో తెలియ చేస్తుంది. మొబైల్ ప్లాట్ఫారమ్లు కూడా ముట్టడిలో ఉన్నాయి. మొబైల్ బెదిరింపులలో మాల్వేర్ 42% వాటాను కలిగి ఉంది, అవాంఛిత ప్రోగ్రామ్లు 32 శాతం యాడ్వేర్ (26%) ఉన్నాయి, మొబైల్ ఆధారిత దాడులు పెరుగుతున్న డబ్బు ఆర్జనను ప్రతిబింబిస్తుంది. ఆండ్రాయిడ్ పరికరాలు ముఖ్యంగా దుర్బల లక్ష్యంగా ఉన్నాయి, మొబైల్ భద్రతను అత్యవసర ప్రాధాన్యతగా మార్చాయి. భారతదేశంలో తెలంగాణ, తమిళనాడు మరియు ఢిల్లీ అత్యంత లక్ష్యంగా ఉన్న ప్రాంతాలుగా ఉద్భవించాయి, అధిక డిజిటల్ స్వీకరణ కనెక్టివిటీ కారణంగా. రంగాల స్థాయిలో, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా పరిశ్రమ, ఆరోగ్య సంరక్షణ హాస్పిటాలిటీ రంగాలు తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కొంటున్నాయి. సున్నితమైన ఆర్థిక, వ్యక్తిగత డేటా నిధి వాటిని సైబర్ నేరస్థులకు అధిక-విలువైన లక్ష్యాలుగా చేస్తుంది, కఠినమైన భద్రతా ప్రోటోకాల్ల అవసరాన్ని నొక్కి చెబుతుంది. సంఖ్యలు మించి, భారతదేశ సైబర్ బెదిరింపు ప్రొఫైల్ ఇబ్బందికరమైన మార్గాల్లో అభివృద్ధి చెందుతోంది. మాల్వేర్ రాన్సమ్వేర్ సంఘటనలు వేగంగా పెరుగుతున్నాయి, రాన్సమ్వేర్ కీలకమైన డేటాను ఎన్క్రిప్ట్ చేయడం ద్వారా రాన్సమ్ చెల్లింపులను డిమాండ్ చేయడం ద్వారా కార్యకలాపాలను నిర్వీర్యం చేస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫిషింగ్, అధునాతన సోషల్ ఇంజనీరింగ్ సాంప్రదాయ రక్షణలను దాటవేస్తున్నాయి, వినియోగదారులను సంస్థలను మోసగించి ఆధారాలను బహిర్గతం చేయడం లేదా నిధులను బదిలీ చేయడం వంటివి చేస్తున్నాయి. సప్లై చైన్ దాడులు బలహీనమైన విక్రేతలను పెద్ద నెట్వర్క్లలోకి చొరబడటానికి దోపిడీ చేస్తున్నాయి, ఈ మధ్య కాలంలో ఇంధన రంగం వంటి కీలకమైన మౌలిక సదుపాయాలు అలాగే రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలు సైబర్ నేరగాళ్ల దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. పరిణామాలు చాలా విస్తృతమైనవి. సైబర్ దాడుల నుండి ఆర్థిక నష్టాలు పెరుగుతున్నాయి, బ్యాంకింగ్ రవాణా వంటి సేవలు అంతరాయానికి గురవుతాయి. డిజిటల్ వ్యవస్థలపై ప్రజల నమ్మకం పదేపదే ఉల్లంఘనల ద్వారా క్షీణిస్తోంది. సమస్యను మరింత తీవ్రతరం చేస్తూ, అనేక సంఘటనలు మానవ తప్పిదం అలాగే సరిపోని భద్రతా చర్యల నుండి ఉత్పన్నమవుతాయి, ముఖ్యంగా తక్కువ రక్షణలో ఉన్న క్లిష్టమైన సమాచార మౌలిక సదుపాయాలలో. డిజిటల్ పరివర్తన వైపు భారతదేశం యొక్క పురోగతి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, అనుకోకుండా ప్రజా సేవల దుర్బలత్వాన్ని సైబర్ బెదిరింపులు, దాడులు పెంచిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర-ప్రాయోజిత సైబర్ యుద్ధం మరొక సంక్లిష్టత జోడిస్తుంది, ఎందుకంటే హ్యాకర్లు ప్రభుత్వ వ్యవస్థ, జాతీయ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటారు. పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి, బహుముఖ వ్యూహం అవసరం. సైబర్ భద్రతా చట్టాన్ని బలోపేతం చేయడం, అవగాహన, శిక్షణ కార్యక్రమాలు విస్తరించడం, ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడి పెట్టడం కీలకమైన దశలు. ప్రైవేట్ సంస్థలు సైబర్ భద్రతా నిపుణులు మధ్య మెరుగైన సహకారం రియల్ టైం సమాచార భాగస్వామ్యాన్ని, సంఘటనలకు వేగవంతమైన ప్రతిస్పందనలను సులభతరం చేస్తుంది. భారతదేశం డిజిటల్ ప్రయాణం ఆవిష్కరణ, ఆర్థిక వృద్ధి, సామాజిక చేరిక కోసం అపూర్వమైన అవకాశాలను అన్లాక్ చేస్తోంది. కానీ సైబర్ భద్రతా డేటా చూపినట్లుగా, ఈ అవకాశాలు గణనీయమైన భద్రత ప్రమాదాలు పొంచి ఉన్నాయి. సైబర్ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి నిర్ణయాత్మక చర్య లేకుండా, దేశం ఆర్థిక పతనానికి దారితీస్తుంది.భవిష్యత్తులో డిజిటల్ లావాదేవీలపై నమ్మకం సన్నగిల్లి తీవ్ర సంక్షోభాన్ని కూడా ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

# "చితి"కి పోతున్న చేనేత కళాకారుడు

(డాక్టర్ చిక్క దేవదాసు - 9391399394)

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో మిళితమై ఉన్న చేనేత రంగం ఒక కళగా వారసత్వ సంపదగా ఆదరింపబడినది. నేడు ప్రభుత్వాలు, పాలకులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ సవతి తల్లి ప్రేమనే చూపిస్తున్నందున తన ఉనికిని చాటు కోలేని దుస్థితికి చేనేత రంగం నెట్టి వేయబడినది. మానవ జీవితము లో ముడిపడి ఉన్న కూడు, గుడ్డ, గూడు వంటి నిత్య అవసరాలలో గుడ్డ (వస్త్రం) ప్రజల మాన రక్షణకు తోడ్పాటు అందించడంతోపాటు మానవ నాగరికతకు వస్త్రం ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత రంగం దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులకు ఉపాధి అవకా శా లు కల్పిస్తూప్రజలకు జీవాధారమై ఆధారపడి ఉన్నారు. ఎలాంటి విద్యుత్ వినియోగం లేకుండా మానవ శ్రమ సృజనాత్మక ఆలోచనతో మనిషి తన చేతుల ద్వారానే పనిచేస్తూ వస్త్రాన్ని తయారు చేస్తాడు. ఎరువులు, పురుగుల మందులు వాడకుండా సేంద్రీయ వ్యవసాయములో పత్తిని పండిరచి ఆ పత్తి ద్వారా నూలు వడికి సహజ రంగుల అద్దకముతో పూర్తిస్థాయి ప్రకృతి సహ జ సిద్ధమైన సృజనాత్మకత పెట్టుబడుగా చేనేత కార్మికులు తమ సున్నితమైన చేతులతో వేలాది దారాలను క్రమపద్ధతిలో పేర్చి వస్త్రాన్ని తయారు చేస్తారు. చేనేత రంగం కేవలం వస్త్రాల తయారీకి కాకుండా పర్యావరణాన్ని రక్షించ డానికి చేనేత కార్మికుడు ఎంతగానో దోహదపడతాడు. చేనేత కార్మికులను పర్యావరణవేత్తలుగా గౌరవించాలి. చేనేత వస్త్రాలు పర్యావరణానికి ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి. చేనేత వస్త్రాల తయారీలో సహజ నూలు ఉపయోగించటం వలన సింథటిక్ బట్టల తయారీలో ఉపయోగించే హానిక రమైన రసాయనాలు చేనేత వస్త్రాలకు అవసరము ఉండదు. తద్వారా పర్యా వరణ కాలుష్యం తగ్గుతుంది. చేనేత వస్త్రాలు నేలలో సులభంగా కలిసిపో తాయి. దేశ వస్త్ర ఉత్పత్తులలో తెలంగాణ చేనేత వస్త్రోత్పత్తులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది.రంగుల అద్దకం, ప్రింటింగ్, చిటికి పరిశ్రమ, డిజైన్లు మొద ల్కెన నైపుణ్యతతో ఆధునిక మార్కెట్లో సైతం పోటీ పడుతున్నారు. తెలంగాణ చేనేత కార్మికులు తరతరాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజల అవసరా లు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రోత్పత్తులు చేస్తూ తమ నైపుణ్యాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాకతీయుల పరిపాలన తోపాటు అనేక సంస్థానాల మూలంగా చేనేత వస్త్రోత్పత్తులకు చేనేత కళకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ తరువాత నిజాం పరిపాలన చేనేత వస్త్రాల ఉత్పత్తులలో అనేక మార్పులు తెచ్చి అరబ్ దేశాలకు ఎగుమతి చేయ డానికి తేలియా రుమాళ్ళును ప్రోత్సహించింది. నూలు సరఫరా కోసం ప్రత్యే క ఏర్పాట్లు చేయబడ్డాయి. అగ్గిపెట్టెలో అమిరే ఆరు గజాల చీర ఇమడగల సున్నితమైన వస్త్రం తయారు చేయగల నైపుణ్యం, ఎటువంటి చిత్రాన్నైనా చూసి దానిని వస్త్రంపై నేయటం తెలంగాణ చేనేత నేతగాళ్ళ సొంతం. కుట్టు లేని అంగీలు, కటింగ్ లేని గాంధీ టోపీలు స్వాతంత్ర పోరాటానికి అందించిన ఘనత తెలంగాణ నేతన్నది.పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ చీరలు, పట్టు, కాటన్ చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల పట్టు చీరలు, నారాయణపేట కాటన్ చీరలు, వరంగల్ తివాచీలు, డర్రీలు, కరీంనగర్ కాటన్ దుప్పట్లు, హకీంపేట్ టిస్సార్ పట్టు చీరలు, ఆర్మూర్ పట్టు చీరలు, పీతాంబరి పట్టు జరీ చీరలు పలు రకాల నాణ్యమైన ఉత్పత్తులు రాష్ట్ర నేతన్న నైపుణ్యానికి ప్రతిబింబం... దేశానికి తలమానికం.

తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీ యంగా మారిపోయాయి. నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టుంది. చేనేత మగ్గాన్ని నమ్ముకొని బతుకులీడుస్తున్న నేతన్నలు పని లేక పస్తులు ఉంటూ, ఆకలి చావులు ఆత్మహత్యలకు గురిఅవుతూ... తరతరాల నుంచి నమ్ముకున్న చేనేత మగ్గం నేతన్నల పాలిట ఉరి పగ్గంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక చేనేత రంగం చేనేతన్నల కుటుంబాల జీవితా లలో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందుతామని కోటి ఆశలతో చేనేత కార్మికులు ఎదురు చూశారు. కానీ ఆ విధంగా జరగక పోగా వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాలకులఅలసత్వము, అవి నీతి, వివక్షతో పూర్తిగా చేనేత రంగాన్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేయ బడినది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ఇమేజ్ గొప్పతనం పెంచుకోవడ ానికే ఉపయోగించుకున్నది తప్పితే చేనేతరంగానికి చేసింది ఏమీ లేదు.

తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం ప్రస్తుతం కొనఊపిరిలో ఉంది. తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేనేత రంగం చేనేత కార్మికుల బతుకులలో వెలుగులు నిండుతాయి అనుకుంటే... గత బిఆర్ఎస్ ప్రభు త్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తుం ట ఎత్తేసి మొద్దును ఎత్తుకున్న చందాన ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేతను జౌళి శాఖ నుండి విడదీసి చేనేతకు వెంటనే ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రెండు వేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదల చేయాలి. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా నేతన్నల ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉపాధి లేకపోవడం వలన దాదాపు 36 మంది చేనేత కార్మికులుబలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు బాధిత కుటుం బాలకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుం బాలకు తక్షణమే పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 36 నెలలు ఉన్న 'చేనేతకు చేయూత పొదుపు' పథ కాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలుగా నిలిపివేసి నేడు 24 నెలలకు కుదించి కొత్తగా 'థ్రిఫ్ట్ పథకం' ప్రవేశపెట్టినట్లు ప్రకటించడం, గత ప్రభుత్వ హయాంలో ఉన్న 'నేతన్న బీమా' పథకమును 'నేతన్న భద్రత'గా పథకం వయస్సు పరిమితి పొడిగించిందే తప్ప చేసింది ఏమీలేదు. పథకం పేరు మార్చి కొత్తగా ప్రవేశపెట్టినట్లు గొప్పలు చెప్పుకొంటూ చేనేత కార్మికులను మోసం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యారన్ (నూలు) సబ్సిడీ పథ కంలో ఉన్న లోపాల కారణంగా నగదు బదిలీ ద్వారా నేత కార్మికులకు 20 00 రూపాయలు, అనుబంధ కార్మికుడికి 500 రూపాయల చొప్పున గత ప్రభుత్వం 2024 అక్టోబర్, నవంబర్ నెలలు ఇచ్చింది. కాని ఇప్పటి కాం గ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు సంవత్సర కాలము నుండి నూలు నగదు పథకాన్ని నిలిపివేసింది. ఇప్పుడు కొత్తగా చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సంవత్సరానికి 24 వేల రూపాయలు వచ్చే పథకాన్ని 18 వేల రూపాయలకు తగ్గించి కాంగ్రెస్ ప్రభు త్వం చేనేత కార్మికులను మరో మారు మోసం చేయడమే అయినా ఈ పథ కం ఇప్పటివరకు అమలు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 'చేనేత అభయ హస్తం' పథకాలు కొత్తవి కావు, గతంలో ఉన్న పథకాల పేరు మార్చి కోతలు విధించి పాత సీసాలో కొత్త సార అన్న చందాన గొప్పలు చెప్పుకుం టున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను మరియు అధికారములోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుం డా కాలయాపన చేస్తూ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉపాధికల్పన కోసం మహిళా స్వయం సహాయక గ్రూపులో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఇస్తామని వాటిని తెలం గాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంత కాలం గడిచినా ఎందుకు ఈ పథకాన్ని ప్రారం భించలేదు? చేనేత కార్మికులపై ఉన్న 33 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలుచేయాలి.12 సంవత్సరాలు గడిచిపోతున్న ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఎన్నికలు నిర్వహించి పాలకమండళ్ళను ఏర్పాటు చేయడం లేదు?తాను ఇచ్చిన హామీలను అమలుపరచడము లేదు?భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీ చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టీని ప్రభుత్వం భరిస్తుందని చెప్పి అమలు పరచడం లేదు? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడం లేదు? చేనేత అన్న రాత్రింబవళ్లు కష్టపడి నేసే చేనేత ఇక్కత్ చీరల మాదిరిగా నకిలీ ప్రింటెడ్ చీరలకు రంగులద్ది యంత్రాల మీద తయారుచేసి చేనేతను నిర్వీర్యం చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకార, వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి. అవన్నీ కొనసాగుతున్నప్పుడు చేనేత నేత కార్మిక సహకార సంఘాల పట్ల ఎందుకు చిన్నచూపు వివక్ష చూపిస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం తెలపాలి? రాష్ట్ర శాసనసభలో 2024%-%25 సం?లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187 కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేత రంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేక పాలసీ ఏర్పాటు చేయాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# విఐ రెడ్ఎక్స్ కుటుంబ ప్లాన్: అంతర్జాతీయ రోమింగ్ అందుబాటు

విఐ తమ ప్రముఖ రెడ్ఎక్స్ పోస్ట్పెయిడ్ ప్లాన్ విజయంపై ఆధారపడుతూ, రెడ్ఎక్స్ కుటుంబ ప్లాన్ ప్రారంభించింది. ఈ ప్లాన్ ద్వారా కుటుంబంలోని అన్ని సభ్యులు అంతర్జాతీయ రోమింగ్, అన్‌లిమిటెడ్ 4జి మరియు 5జి డేటా, అలాగే ప్రయాణం, జీవనశైలి, వినోద సంబంధమైన ప్రత్యేక సదుపాయాలను పొందగలుగుతారు. ఇది భారతదేశంలో తొలి కుటుంబ పోస్ట్పెయిడ్ ప్లాన్ గా, ప్రాథమిక సభ్యుడికి మాత్రమే కాకుండా అన్ని సభ్యులకు సమాన డేటా ప్రయోజనాలను కల్పిస్తుంది.పోస్ట్పెయిడ్ విభాగంలో నాణ్యమైన సేవలందించే కంపెనీగా విఐ రెడ్ఎక్స్ కుటుంబ ప్లాన్ ద్వారా మార్కెట్ లో కొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది. ఈ ప్లాన్ రెండు సభ్యులకు నెలకు రూ. 1601 మాత్రమే ఖర్చు అవుతుంది, ఇది మరింత విలువైన, పూర్తి డేటా స్వేచ్ఛ మరియు ప్రీమియం ప్రయోజనాలను కలిపి అందించే ప్రత్యేక కుటుంబ ప్లాన్. దీని ద్వారా అన్ని కుటుంబ సభ్యులు సరిహద్దులు లేకుండా డేటాను వినియోగించవచ్చు, ఇంటర్నెట్ వినోద సేవలు, ప్రయాణ సదుపాయాలు మరియు మరిన్ని అదనపు లాభాలు పొందగలుగుతారు.ఈ ప్లాన్ ద్వారా ప్రతి సభ్యుడికి అన్‌లిమిటెడ్ 5జి/4జి డేటా, కాల్‌లు, 3,000 ఎస్ఎంఎస్‌లు అందుతాయి. అదనంగా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, సోనీ లివ్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్లను ఉపయోగించవచ్చు. ప్రయాణం కోసం ఆరు నెలల స్విగ్గీ వన్ సబ్‌స్క్రిప్షన్, సంవత్సరానికి నాలుగు విమానాశ్రయ లాంజ్ ప్రవేశాలు, ఏడురోజుల అంతర్జాతీయ రోమింగ్ ప్యాక్ లాంటి ప్రయోజనాలు కూడా ఉంటాయి. అలాగే, ఈ ప్లాన్‌లో ఒక ఏడాది నార్టన్ డివైస్ సెక్యూరిటీ ప్రొటెక్షన్ కూడా పొందగలరు. విఐ ప్రాధాన్యత సేవలు, 24/7 కస్టమర్ కేర్, ప్రాధాన్యత ఉన్న స్టోర్ సేవలు వంటి ప్రత్యేక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయి.




## ఎరిస్ లైఫ్‌సైన్సెస్ మొదటి త్రైమాసికంలో బలమైన వృద్ధి

ఎరిస్ లైఫ్‌సైన్సెస్ గత త్రైమాసికంలో 7.4% వృద్ధితో రూ. 773 కోట్ల ఏకీకృత ఆదాయంతో ఘనమైన క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 పనితీరును నివేదించింది, ఇది దేశీయ బ్రాండెడ్ ఫార్ములేషన్ల వ్యాపారంలో 11% వృద్ధితో నడిచింది. ఇబిఐటిడిఎ గత సంవత్సరంతో పోలిస్తే 11% పెరిగి రూ. 277 కోట్లకు చేరుకుంది, 36% మార్జిన్‌తో, పిఎటి 41% పెరిగి రూ. 125 కోట్లకు చేరుకుంది, ఇది బలమైన కార్యాచరణ పరపతి మరియు మార్జిన్ విస్తరణను ప్రతిబింబిస్తుంది. బయోకాన్-స్వాధీనం చేసుకున్న వ్యాపారం 30% ఆపరేటింగ్ మార్జిన్‌ను అందించింది మరియు అంతర్జాతీయ సిడిఎంఓ విభాగం పశ్చిమ ఐరోపాలో ఆకర్షణను పొందింది. రాబోయే త్రైమాసికాల్లో రుణం, వడ్డీ మరియు పన్ను భారాలను తగ్గించాలని కూడా యోచిస్తున్నప్పుడు, అధిక-వృద్ధి చికిత్స విభాగాలపై పెట్టుబడి పెట్టాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

## స్వదేశ్ తో రక్షా బంధన్‌ను జరుపుకోండి



ఈ రక్షా బంధన్‌లో, స్వదేశ్ భారతీయ చేతిపనులలో పాతుకుపోయిన చేతితో తయారు చేసిన ఆభరణాలు, దుస్తులు మరియు వెండి రాఖీలను కలిగి ఉన్న ఆలోచనాత్మకంగా రూపొందించిన గిఫ్ట్ గైడ్‌ను ఆవిష్కరించింది. 500 సాంప్రదాయ చేతిపనులలో 12,000ం కళాకారుల సహకారంతో, ఈ సేకరణ మహిళలు మరియు పురుషులు ఇద్దరికీ అర్థవంతమైన బహుమతులను అందిస్తుంది. ముఖ్యాంశాలలో చక్కటి వెండి చెవిపోగులు, శిల్పకళా నెక్లెస్‌లు, చేతితో నేసిన చందేరి కుర్తాలు మరియు ఆమె కోసం చేతిపని ట్రేలు, అతని కోసం సంక్లిష్టంగా రూపొందించిన వెండి రాఖీలు ఉన్నాయి - ప్రతి ముక్క సంప్రదాయం, కళాత్మకత మరియు సాంస్కృతిక వారసత్వాన్ని మిళితం చేస్తుంది. ముంబై మరియు హైదరాబాద్‌లోని స్వదేశ్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్న ఈ బహుమతులు ఉద్దేశ్యం మరియు కాలాతీత అందంతో బంధాలను జరుపుకుంటాయి.

### పరవాడలోని విద్యార్థులకి
## హాస్టల్‌ను గ్రాన్యూల్స్ ఇండియా రూపాంతరం చెందించింది



గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, అనకాపల్లిలోని పరవాడలోని బిసి గవర్నమెంట్ బాయ్స్ హాస్టల్‌ను మార్చింది, దీని ద్వారా సమీప జిల్లాల నుండి 100 మందికి పైగా వెనుకబడిన విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. ఆగస్టు 5, 2025న జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ మరియు గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ఉమా చిగురుపతి ప్రారంభించిన ఈ పునరుద్ధరించబడిన సౌకర్యం ఇప్పుడు శుభ్రమైన, సురక్షితమైన జీవన పరిస్థితులు, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లు, క్రియాత్మకమైన వంటగది మరియు మెరుగైన బోర్డింగ్ గదులను అందిస్తుంది. విద్యార్థులు తమ అభ్యాసానికి మద్దతుగా విద్యా కిట్‌లను కూడా అందుకున్నారు. ఈ చొరవ స్థిరమైన మరియు సమ్మిళిత ప్రయత్నాల ద్వారా విద్య, సాధికారత మరియు సమాజ అభివృద్ధికి గ్రాన్యూల్స్ ఇండియా యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## హ్యుందాయ్ క్రెటా అన్ని విభాగాలలో అగ్రస్థానంలో ఉంది

జనవరి నుండి జూలై 2025 వరకు భారతదేశంలో అన్ని విభాగాలలో అత్యధికంగా అమ్ముడైన ప్రయాణీకుల వాహనంగా హ్యుందాయ్ క్రెటా అవతరించింది, 1,17,458 యూనిట్లు అమ్ముడయ్యాయి - ఇది 8% సంవ వృద్ధి. దాని 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న క్రెటా, పెరుగుతున్న పోటీ ఉన్నప్పటికీ మిడ్-సైజ్ ఎస్‌యూవీ విభాగంలో అగ్రగామిగా కొనసాగుతూ, శక్తి, శైలి మరియు ఆకాంక్షకు చిహ్నంగా మిగిలిపోయింది. హ్యుందాయ్ ఈ మైలురాయిని బలమైన కస్టమర్ నమ్మకం మరియు భావోద్వేగ అనుసంధానానికి క్రెడిట్ చేస్తుంది, ఆవిష్కరణ మరియు మెరుగైన యాజమాన్య అనుభవానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## మెటా మరియు సేఫర్ ఇంటర్నెట్ యూనిట్-స్మార్ట్ డ్రైవ్ ప్రారంభం




సేఫర్ ఇంటర్నెట్ ఇండియాతో భాగస్వామ్యంతో మెటా, ఆన్‌లైన్ మోసాలు మరియు స్కామ్‌ల పెరుగుతున్న ముప్పును పరిష్కరించడానికి సృష్టికర్త-ఆధారిత చొరవను ప్రారంభించింది. స్కామ్ అవగాహనను పెంచడానికి మరియు సురక్షితమైన ఆన్‌లైన్ ప్రవర్తనను ప్రోత్సహించడానికి వర్క్‌షాప్‌లు, సాధనాలు మరియు కంటెంట్ మద్దతు ద్వారా డిజిటల్ సృష్టికర్తలను సాధికారత కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. "క్రియేటర్స్ ఫర్ ఆన్‌లైన్ ట్రస్ట్" ఈవెంట్‌లో, క్రియేటర్‌లు, టెక్ లీడర్‌లు మరియు ప్రభుత్వ రంగ ప్రతినిధులు డిజిటల్ భద్రతను రూపొందించడంలో విశ్వసనీయ స్వరాల శక్తిని అన్వేషించారు. మెటా సాధారణ స్కామ్‌లను హైలైట్ చేయడానికి సృజనాత్మక కథనాన్ని ఉపయోగించి ప్రజలను ఎడ్యుకేట్ ప్రచారమైన స్కామ్స్ సే బచో 2.0ని కూడా ప్రారంభించింది. డిజిటల్‌గా సురక్షితమైన మరియు సమాచారం ఉన్న భారతదేశాన్ని నిర్మించడానికి ఈ చొరవ విస్తృత లక్ష్యంలో భాగం.

## డబ్ల్యూటిఐటిసి రామారావు దామాను జాయింట్ సెక్రటరీగా నియమించింది



వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటిఐటిసి), తెలుగు ఐటీ నిపుణులతో ప్రపంచ నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి టెక్నాలజీకి చెందిన టెక్ లీడర్ శ్రీ రామారావు దామాను తన ఎన్నారై జాయింట్ సెక్రటరీగా నియమించింది. తయారీ, బ్యాంకింగ్ మరియు ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో ఒరాకిల్ ఈఆర్పీలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న రామారావు వ్యూహాత్మక నైపుణ్యం మరియు సరిహద్దు నాయకత్వాన్ని తీసుకువస్తున్నారు. సామాజిక కారణాలలో కూడా చురుకుగా ఉన్న ఆయన లైఫ్ లైన్ ఫౌండేషన్‌కు స్టేట్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నారు. మాతృభూమి-డయాస్పోరా సహకారం మరియు ఆవిష్కరణలను బలోపేతం చేయడంలో టెక్ మరియు కమ్యూనిటీ సేవలో రామారావు ద్వంద్వ బలాలు కీలకమని డబ్ల్యూటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మఖ్తాల హైలైట్ చేశారు.

## బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ క్యూ1 ఫలితాలను అందించింది




బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ ఆర్థిక సంవత్సరం 26ని అఖండ విజయంతో ప్రారంభించింది, ఏకీకృత ఆదాయంలో 44.2% వార్షిక పెరుగుదల ₹710.6 కోట్లకు చేరుకుంది, ఇబిఐటిడిఎ 53.4% పెరిగి ₹204.2 కోట్లకు చేరుకుంది మరియు పిఎటి క్యూ1లో దాదాపు 50% పెరిగి ₹181 కోట్లకు చేరుకుంది. రెండు దశాబ్దాల కార్యకలాపాలను జరుపుకుంటూ, బిఎల్ఎస్ టెక్-ఎనేబుల్డ్ వీసా మరియు పౌర సేవలలో ప్రపంచ నాయకుడిగా ఎదిగింది, 70ం దేశాలలో 46ం క్లయింట్ ప్రభుత్వాలతో పనిచేస్తోంది. కంపెనీ యొక్క బలమైన క్యూ1 వృద్ధి వ్యూహాత్మక సముపార్జనలు (ఐడాటా, సిటిజన్‌షిప్ ఇన్వెస్ట్, ఆదిఫిడెలిస్), కార్యాచరణ సామర్థ్యాలు మరియు సాంకేతిక ఆధారిత విస్తరణ ద్వారా నడపబడింది - ముఖ్యంగా వీసా మరియు డిజిటల్ సేవల విభాగాల.

# వరుసగా రెండోరోజూ నష్టాల్లో సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ ఈసారి కీలక రేట్లను స్థిరంగా ఉంచడం ప్రభావం చూపింది. ఆర్‌బీఐ నిర్ణయం మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ.. రేట్ సెన్సిటివ్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. మరోవైపు ట్రంప్ టారిఫ్‌ల హెచ్చరికలూ సూచీలను ప్రభావితం చేశాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు రాబోయే 24 గంటల్లో భారత్‌పై టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫార్మా, సెమీకండక్టర్ పరిశ్రమపైనా సుంకాలు వేస్తానని ప్రకటించారు. దీంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు.
సెన్సెక్స్ ఉదయం 80,694.98 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,710.25) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. చివరికి 166.26 పాయింట్ల నష్టంతో 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్ల నష్టంతో 24,600 స్థాయిని కోల్పోయి 24,574.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.73గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, బీఈఎల్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3419 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఇన్నోవా యాభై సంవత్సరాల విశ్వాసయాత్ర ప్రారంభం




టొయోటా ఇన్నోవా 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని, భారతదేశంలో 12 లక్షలకు పైగా వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొన్నది. కుటుంబాలు, వ్యాపారాలు కలిసి దీన్ని నమ్మదగిన ఎమ్‌పివిగా మార్చాయి. ప్రతి తరానికి తగినట్లు మారుతూ, నాణ్యత, బలమైన నిర్మాణం, విశాలతతో ప్రజల మనసు గెలుచుకుంది. 2005లో ప్రారంభమైన ఇన్నోవా, 2016లో క్రిస్టా రూపంలో, 2022లో హైక్రాస్ రూపంలో నూతన సాంకేతికతతో పునర్నిర్మాణం పొందింది. హైబ్రిడ్ టెక్నాలజీ, అధునాతన డిజైన్, తక్కువ కాలుష్యంతో భద్రతా ప్రమాణాలను పెంచింది. హైక్రాస్ 1 లక్ష యూనిట్ల విక్రయాన్ని 2024 నవంబరులో సాధించింది.ఇన్నోవా విజయవంతమైన ప్రయాణానికి గల మరో ప్రధాన కారణం %-% సౌలభ్యం, ఉపయోగకరత, కలిపినతను సమపాళ్లలో కలగలిపిన వినియోగదారుని ఆశయాలను పట్టుకోవడమే. సురక్షిత డ్రైవింగ్, టెక్నాలజీ, కనెక్టివిటీ వంటి అంశాల్లో మెరుగుదల చేస్తూ, టొయోటా టి కేర్ సేవల ద్వారా వినియోగదారులకు పూర్తి స్థాయి సంతృప్తి కలిగిస్తోంది.

# మహీంద్రా కొత్త సీవీఈవీ శ్రేణి ప్రారంభం



మహీంద్రా కన్స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ విభాగం, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన కొత్త సిఇవి-వి శ్రేణిని ప్రారంభించింది. ఈ శ్రేణిలో ఎర్త్‌మాస్టర్ ఎస్ఎక్స్ బ్యాక్‌హో లోడర్ మరియు రోడ్‌మాస్టర్ జి100 మోటార్ గ్రేడర్‌లు ఉంటాయి. ఇవి అధిక శక్తితో కూడిన ఇంజిన్లు, సౌకర్యవంతమైన క్యాబిన్‌లు మరియు అధిక పనితీరు సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.ఎర్త్‌మాస్టర్ ఎస్ఎక్స్ బ్యాక్‌హో లోడర్ మెరుగైన టార్క్‌తో పాటు, పెద్దదైన, విశాలమైన మరియు ఎర్గోనామిక్ క్యాబిన్‌ను కలిగి ఉంది. ఇది ఎస్సీఆర్ మోడ్‌లో అత్యధిక ఇంధన సామర్థ్యం మరియు లీటర్‌కు అత్యధిక ఉత్పాదకతను హామీ ఇస్తోంది. అలాగే 48 గంటల్లో సేవ చేయకపోతే రోజుకు ₹1000 పరిహారం కూడా హామీ ఇచ్చింది.మహీంద్రా రోడ్‌మాస్టర్ జి 100 గ్రేడర్ 102 హెచ్‌పి ఇంజిన్‌తో అధిక శక్తిని అందిస్తూ జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణంలో వేగాన్ని పెంచుతుంది. ఈ యంత్రాలన్నీ భారత ప్రభుత్వ స్థిరత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉత్పత్తి చేయబడి, "మేక్ ఇన్ ఇండియా" న్యాయి.రూపొందిన బలోపేతం చేస్తున్నాయి.

## టాటా హారియర్ ఈవి ప్రారంభ ధరల వివరాలు



టాటా మోటార్స్ భారతదేశంలో అత్యంత శక్తివంతమైన స్వదేశీ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ హారియర్.ఈవీ యొక్క ప్రారంభ ధరలను ప్రకటించింది. ఇది సూపర్ కార్ స్థాయి పనితీరు, ఆఫ్‌రోడ్ సామర్థ్యం, ఆధునిక టెక్నాలజీ మరియు విలాసవంతమైన సౌకర్యాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. బ్యాటరీపై జీవితకాల వారంటీ వినియోగదారులకు నమ్మకాన్ని ఇస్తుంది.75 కిలోవాట్ గంటల బ్యాటరీతో 627 కిమీ రేంజ్ అందించగలదు. 15 నిమిషాల్లో 250 కిమీ వరకు ఫాస్ట్ ఛార్జింగ్ చేయగల సామర్థ్యం కలిగి ఉంది. నూతన నియో క్యూవెల్ఇడి ఇన్ఫోటైన్మెంట్ స్క్రీన్, డాల్బీ అట్మాస్ జెబిఎల్ స్పీకర్లు, డిజిటల్ కీ మరియు ఆటో పార్క్ వంటి ఆధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి.రూపాయిల్లో ప్రారంభ ధరలు 21.49 లక్షల నుంచి 27.49 లక్షల వరకు ఉన్నాయి. ఇది భారతీయ మార్కెట్లో ఇంధన వాహనాలకు బలమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది మరియు ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్లో కొత్త దశను ప్రారంభిస్తోంది.

# టైమ్స్ ప్రో ట్రాన్సిషన్ సిఇఒను ప్రకటించింది




టైమ్స్ గ్రూప్ కింద భారతదేశంలోని ప్రముఖ హయ్యర్ ఎడ్టెక్ బ్రాండ్ అయిన టైమ్స్ ప్రో, ఈరోజు ప్రణాళికాబద్ధమైన నాయకత్వ మార్పును ప్రకటించింది. దశాబ్దం పాటు విరామం చేస్తున్నారు, అనిష్ శ్రీకృష్ణ పదవీ విరమణ చేస్తున్నారు, ఆగస్టు 1, 2025 నుండి అభిషేక్ అరోరాకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ ప్రణాళికాబద్ధమైన వారసత్వం టైమ్స్ ప్రో యొక్క బలమైన వృద్ధి మరియు మార్కెట్ నాయకత్వాన్ని కొనసాగించడం మరియు వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 2015 నుండి అనిష్ నాయకత్వంలో, టైమ్స్ ప్రో 70% సిఎజిఆర్ తో అభివృద్ధి చెందింది, విద్య మరియు ఉద్యోగ అంతరాలను తగ్గించడంలో ప్రసిద్ధి చెందిన హయ్యర్ ఎడ్టెక్‌లో అత్యంత విశ్వసనీయ పేరుగా మారింది. టైమ్స్ గ్రూప్ ఎండి వినీత్ జైన్, అనిష్ సహకారాన్ని ప్రశంసించారు మరియు కంపెనీ తదుపరి వృద్ధి దశ కోసం అభిషేక్ టెక్-ఆధారిత దృష్టిపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.టెక్నాలజీ ద్వారా విద్యను ప్రజాస్వామ్యీకరించడం మరియు పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, నిరంతర అభ్యాసకుల ప్రభావం మరియు ఆవిష్కరణలను నిర్ధారించడం అనే టైమ్స్ ప్రో యొక్క లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం పట్ల అభిషేక్ అరోరా ఉత్సాహం వ్యక్తం చేశారు.

# టిటిటిఐ 16వ స్నాతకోత్సవం నిర్వహిస్తుంది



బెంగళూరు/హైదరాబాద్, 6 ఆగస్టు 2025: టయోటా టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (టిటిటిఐ) తన 16వ బ్యాచ్ స్నాతకోత్సవాన్ని జరుపుకుంది, దీనిలో 200 మంది విద్యార్థులను సత్కరించింది - వారి రెగ్యులర్ ప్రోగ్రామ్ నుండి 60 మంది మరియు టయోటా కౌశల్య కోర్సు నుండి 140 మంది - జ్ఞానం, నైపుణ్యాలు, శరీరం మరియు వైఖరిలో సమగ్ర శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ వేడుకకు మాజీ ఇస్రో చైర్మన్ డాక్టర్ శ్రీధర పనికర్ సోమనాథ్ విచ్చేశారు, అధునాతన తయారీ విద్య ద్వారా గ్రామీణ యువత సాధికారతకు సంస్థ యొక్క నిబద్ధతను హైలైట్ చేశారు.టిటిటిఐ ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎస్ఎస్ఎస్సిఐ), ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఎస్డిసి) మరియు కర్ణాటకలోని ఏడు ప్రైవేట్ ఐటిఐలతో అవగాహన ఒప్పందాల ద్వారా కీలక సహకారాలను కూడా అధికారికం చేసింది. ఈ భాగస్వామ్యాలు సర్టిఫికేషన్, కంటెంట్ డెవలప్‌మెంట్, ట్రైనర్ సామర్థ్యాలను మెరుగుపరచడం మరియు ఆటోమోటివ్ మరియు ఎలక్ట్రానిక్స్ రంగాలలో నైపుణ్య పర్యావరణ వ్యవస్థను విస్తృతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.2007 నుండి, టిటిటిఐ 1,400 మందికి పైగా విద్యార్థులకు 100% ప్లేస్‌మెంట్ రికార్డుతో శిక్షణ ఇచ్చింది, సాంకేతిక నైపుణ్యాన్ని సమగ్ర అభివృద్ధితో మిళితం చేసింది. దీని విస్తృత కార్యక్రమాలు జపనీస్ తయారీ పద్ధతులు, ఆరోగ్యకరమైన ఉద్యోగ శిక్షణను పీకేషన్ చేస్తాయి మరియు ముఖ్యంగా వెనుకబడిన గ్రామీణ యువతకు సమ్మిళిత ప్రవృత్తను ప్రోత్సహిస్తాయి. గ్రాడ్యుయేట్లు జాతీయ మరియు అంతర్జాతీయ నైపుణ్య పోటీలలో ప్రశంసలు పొందారు, సాంకేతిక విద్య మరియు దేశ నిర్మాణంలో అత్యుత్తమ కేంద్రంగా టిటిటిఐ పాత్రను బలోపేతం చేశారు.

# భారతీయ రైల్వేలు, ఇండోఫాస్ట్ బ్యాటరీ మార్పిడి ప్రారంభం



భారత రైల్వేలు మరియు ఇండోఫాస్ట్ ఎనర్జీ కలిసి హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే శాఖల్లో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 25 రైల్వే స్టేషన్ల వద్ద 80 స్వాప్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. వచ్చే మూడు నెలల్లో 40 కొత్త స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ స్వచ్ఛమైన ఇంధన లక్ష్యాన్ని పురోగతిని కల్పిస్తూ, ఎలక్ట్రిక్ మొబిలిటీకి దారితీయడం లక్ష్యం.
సౌత్ సెంట్రల్ రైల్వే నేతృత్వంలో ఈ కొత్త ఆవిష్కరణ జరుపుకుంటోంది. ఇండోఫాస్ట్ ఎనర్జీ ఈ స్టేషన్ల నిర్వహణ బాధ్యత వహిస్తోంది. మూడు సంవత్సరాలలో 40 నగరాల్లో 10,000కు పైగా స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఇండోఫాస్ట్ యోచిస్తోంది. దీని ద్వారా మిలియన్ల సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహన వినియోగదారులకు వేగవంతమైన బ్యాటరీ మార్పిడి సౌకర్యం అందుతుంది.
ఈ సహకారం రైడర్లు, డెలివరీ సేవలు, రోజు ప్రయాణికులకు ప్రయోజనకరం. బ్యాటరీ స్వాపింగ్ ద్వారా ప్రయాణికులు ఎక్కువసేపు వాహనాన్ని నిలిపివేయకుండా, త్వరగా వారి ప్రయాణాలను కొనసాగించగలుగుతారు. స్వాపింగ్ స్టేషన్లు రైల్వే స్టేషన్ల సమీపంలో ఉండటం వల్ల ఇది వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుతూ, భారత్‌లో శుభ్రమైన మరియు సుస్థిర రవాణా వ్యవస్థకు తోడ్పడుతుంది.
ఇందులో భాగంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బాజ్పాయ్ చెప్పారు, "హైదరాబాద్‌లో ఇప్పటికే మా స్వాపింగ్ స్టేషన్లు చివరి మైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తున్నాయి. డెలివరీ సేవల పరిశ్రమకు ఇది ఎంతగానో సహాయపడుతుంది. ఈ ప్రాజెక్టు పెరుగుతున్న డిమాండ్ నిరూపిస్తున్నదేం అంటే ప్రజలు వేగవంతమైన, సులభమైన, పర్యావరణానికి హానికరంకాని కావాలనుకుంటున్నారన్న విషయం. భారత రైల్వేతో కలిసి ఈ ప్రగతిని తీసుకురావడం మా గర్వకారణం."సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ శ్రీ ఆర్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణకు, సమర్థవంతమైన రవాణా వ్యవస్థ నిర్మించడానికి భారత రైల్వే కట్టుబడి ఉంది. ఇండోఫాస్ట్ ఎనర్జీతో కలిసి బ్యాటరీ మార్పిడి స్టేషన్ల ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు మన ప్రయాణికులకు వేగవంతమైన, పర్యావరణ అనుకూలమైన రవాణా సదుపాయాలను అందిస్తుంది. ఇది రైల్వే బోర్డు ఇ-మొబిలిటీ విధానాలతో కూడా సరిసమానంగా ఉంది."

## పివిఆర్ మరియు కోటక్ లగ్జరీ క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభం



కోటక్ మహీంద్రా బ్యాంక్ మరియు పివిఆర్ ఐనాక్స్ కోటక్ క్రెడిట్ కార్డ్‌ను తిరిగి ప్రవేశపెట్టాయి, రోజువారీ సినిమా విహారయాత్రలను విలాసవంతమైన అనుభవాలుగా మార్చాయి. అపరిమిత సినిమా టిక్కెట్లు, ఆహారం మరియు పానీయాలపై 20% తగ్గింపు మరియు 21 నగరాల్లోని పునరుద్ధరించబడిన కోటక్ లక్స్ మరియు చిహ్నం సినిమాలకు ప్రత్యేక ప్రాప్యతను అందిస్తున్న ఈ కార్డ్ సౌకర్యం, శైలి మరియు ఆనందం కోసం రూపొందించబడింది. ఈ ప్రీమియం థియేటర్లలో 25% టికెట్ తగ్గింపు ఆకర్షణను పెంచుతుంది. 1,700ం స్క్రీన్‌లలో ప్రదర్శించబడే కొత్త బ్రాండ్ ఫిల్మ్ మద్దతుతో, ఈ భాగస్వామ్యం సినిమా ప్రేక్షకులకు "వ్యాపార-తరగతి" సినిమా అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది - సౌలభ్యాన్ని సినిమాటిక్ గాంభీర్యంతో కలిపి.

## కొత్త ఫీచర్లతో అడ్వెంచర్ హారియర్ - సఫారీలు ప్రారంభం




టాటా మోటార్స్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్‌యూవీ లైన హారియర్ మరియు సఫారీల కోసం కొత్త అడ్వెంచర్ ఎక్స్ వర్షన్లను ఆవిష్కరించింది, ఇది ఆకర్షణీయమైన ధరలకు ప్రీమియం, అడ్వెంచర్-రెడీ అనుభవాన్ని అందిస్తుంది - హారియర్ అడ్వెంచర్ ఎక్స్ కోసం ₹18.99 లక్షలు మరియు సఫారీ అడ్వెంచర్ ఎక్స్‌కు కోసం ₹19.99 లక్షలు. అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్‌తో అడాస్, ట్రైల్ రెస్పాన్స్ మోడ్‌లు, 360° సరౌండ్ వ్యూ మరియు ల్యాండ్ రోవర్-ప్రేరేపిత కమాండ్ షిఫ్టర్ వంటి సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లతో లోడ్ చేయబడిన అడ్వెంచర్ ఎక్స్ పనితీరు, భద్రత మరియు లగ్జరీని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈరోజు నుండి డెలివరీలు ప్రారంభమవుతుండటంతో, టాటా మెరుగైన విలువ కోసం ప్యూర్ ఎక్స్ వర్షన్లను కూడా పరిచయం చేసింది, స్మార్ట్, మరింత ప్రీమియం కస్టమర్ ఆఫర్ కోసం దాని ఎస్‌యూవీ లైనప్‌ను క్రమబద్ధీకరించింది.

## యాక్ట్ ఫైబర్‌నెట్ ఏఐ- పవర్డ్ మెష్ వై-ఫై ప్రారంభం




యాక్ట్ ఫైబర్‌నెట్ యాక్ట్ స్మార్ట్‌వైఫై మెష్‌ను ప్రారంభించింది, ఇది ఇంటి ప్రతి మూలలో సజావుగా, అంతరాయం లేని ఇంటర్నెట్‌ను అందించడానికి రూపొందించబడిన ఏఐ- పవర్డ్ మెష్ రౌటర్ సొల్యూషన్. 1200 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రదేశాలకు అనువైనది, ఈ నెక్స్ట్-జెన్ సిస్టమ్ రియల్-టైమ్‌లో స్వీకరించే, డెడ్ జోన్‌లను తొలగించే, సజావుగా రోమింగ్‌ను నిర్ధారించే మరియు పరికరాలను సరైన ఫ్రీక్వెన్సీలకు ఆటో-కనెక్ట్ చేసే ఇంటెలిజెంట్ మెష్ నోడ్‌లను ఉపయోగిస్తుంది. ₹799 (నగర-నిర్దిష్ట ధర) నుండి ప్రారంభమయ్యే ఈ సొల్యూషన్ 24%ఇ%7 స్థిరమైన వేగం, స్మార్ట్ లేటెన్సీ గుర్తింపు మరియు స్వీయ-నస్వత ట్రాఫిక్ రీరూటింగ్‌ను అందిస్తుంది. యాక్ట్ ఈ లాంచ్‌ను తెలివైన, వాల్-టు-వాల్ వై-ఫై కవరేజ్‌తో ఆధునిక డిజిటల్ జీవనశైలిని మార్చే దిశగా ఒక ప్రధాన అడుగుగా ఉంచుతుంది.

## అమెజాన్ పే హృదయాన్ని తాకే డిజిటల్ గిఫ్ట్ కార్డ్స్

అమెజాన్ పే డిజిటల్ గిఫ్ట్ కార్డులను వ్యక్తిగతీకరించే కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. వినియోగదారులు తమ కుటుంబం లేదా స్నేహితుల కోసం తమ స్వంత ఫోటోలను అప్‌లోడ్ చేసి మరింత భావోద్వేగానికి లోనయ్యేలా గిఫ్ట్ చేయవచ్చు. రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక రాఖీలు, పంచదారలు, దుస్తులు, ఎలక్ట్రానిక్స్ వంటి పండుగ ప్రత్యేక వస్తువులతో అమెజాన్.ఇన్ రాఖీ స్టోర్‌ను ప్రారంభించింది.

## రేమండ్ రియాల్టీ క్యూ1 ఆదాయం నమోదు చేసింది

రేమండ్ రియాల్టీ లిమిటెడ్ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో ₹392 కోట్ల ఆదాయం నమోదు చేసింది, ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన ₹498 కోట్లతో పోలిస్తే తక్కువ. ఇది అప్పటి వరకు రేమండ్ గ్రూప్‌కు చెందిన డివిజన్‌గా ఉన్న సమయంలో వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఉంది. తగ్గడం ప్రధానంగా ఉన్న ప్రాజెక్టుల్లో తక్కువ ఇన్వెంటరీ కారణంగా జరిగిందని కంపెనీ పేర్కొంది. కంపెనీ ₹41 కోట్లు ఇబిటిడిఎ సాధించింది, మరియు ₹306 కోట్ల బుకింగ్ విలువను నమోదు చేసింది. థానే, బాంద్రా ప్రాజెక్టులు డిమాండ్‌ను కలిగి ఉన్నాయి. ₹40,000 కోట్ల స్థాయిలో మొత్తం పొటెన్షియల్ రెవెన్యూ ఉన్న ప్రాజెక్ట్ లైనప్‌ను కలిగి ఉన్న కంపెనీ, కొత్త ప్రాజెక్టుల ప్రారంభంతో రెండో అర సంవత్సరం లో బలమైన వృద్ధిని సాధించనున్నదని ఆశిస్తోంది. ప్రస్తుతం ₹233 కోట్ల నెట్ క్యాష్ సర్ప్లస్‌తో కంపెనీ ఋణ రహితంగా కొనసాగుతోంది.

## హైదరాబాద్ యువతకు రోడ్డు భద్రత కోసం స్ఫూర్తినిచ్చిన హోండా



హోండా మోటార్‌సైకిల్ %ద% స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) సంస్థ హైదరాబాదులోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాలు (గోల్కొండ) నం.1 మరియు నం.2 లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఇందులో 2300 మందికి పైగా విద్యార్థులు మరియు స్టాఫ్ సభ్యులు పాల్గొని బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగదారులుగా మారే ప్రేరణ పొందారు. కార్యక్రమంలో హెల్మెట్ వినియోగం, ప్రమాదాలపై అవగాహన, మరియు రోడ్ మీద సరైన నిర్ణయాలు తీసుకునే తత్వం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. హెచ్ఎంఎస్ఐ సంస్థ దేశవ్యాప్తంగా రోడ్ సేఫ్టీపై శ్రద్ధ చూపిస్తూ స్కూల్ పిల్లల దగ్గర నుంచి సమాజం అంతటా ఈ సందేశాన్ని విస్తరిస్తోంది. ఇ-గురుకులం అనే డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా భిన్న భాషలలో, వయస్సులకనుగుణంగా తయారు చేసిన ట్రైనింగ్ మాడ్యూళ్లు అందించబడుతున్నాయి.

## సిట్రోయెన్, హెచ్‌డిఎఫ్‌సి ఆర్థిక సహాయం కోసం చేతులు కలిపాయి




సిట్రోయెన్ ఇండియా, హెచ్డీఎఫ్సీ బ్యాంక్‌తో భాగస్వామ్యం ఏర్పరిచి, కస్టమర్లు మరియు డీలర్లకు మెరుగైన ఆర్థిక సేవలు అందించేందుకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందంతో, సిట్రోయెన్ కొనుగోలుదారుల ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, సౌకర్యవంతమైన తిరుగుబాటు ఎంపికలు, మరియు డిజిటల్‌గా కేవలం 30 నిమిషాల్లో డిస్బర్స్ అయ్యే హెచ్డీఎఫ్సీ ఎక్స్‌ప్రెస్ కార్ లోన్ వంటి ప్రయోజనాలు లభిస్తాయి. డీలర్లకు అనుకూలమైన ఫ్లోర్‌ప్లాన్ ఫైనాన్స్, వర్కింగ్ క్యాపిటల్ సౌకర్యాలు కూడా అందించబడతాయి. ఈ భాగస్వామ్యం వల్ల కస్టమర్లకు కార్ల మరింత సులభతరం, వేగవంతమైన మరియు నమ్మకమైన కార్ కొనుగోలు అనుభవం లభిస్తుంది.

## మెగా రిసా సెమినార్ స్మార్ట్ ఇన్వెస్టర్ అవగాహనను ప్రోత్సహిస్తుంది

విశాఖపట్నంలో జరిగిన మెగా రీసా (మెగా రిసా) కార్యక్రమంలో "స్మార్ట్ పెట్టుబడి - సురక్షితమైన భవిష్యత్తు వైపు" అనే నినాదంతో 800 మంది పైగా పెట్టుబడిదారులు పాల్గొన్నారు, వీరిలో 70% మహిళలు. ఈ కార్యక్రమం ద్వారా సెబీ, ఎన్ఎస్ఈ, ఎన్ఎస్డీఎల్ సంయుక్తంగా పెట్టుబడి అవగాహన పెంపు లక్ష్యంగా పలు సెషన్లు, ఫైనాన్షియల్ క్విజ్‌లు, మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించారు. పెట్టుబడులపై నిబంధనల పరిజ్ఞానం, సైబర్ మోసాల నివారణ మార్గాలు, ఆర్థిక స్వతంత్రతకు కావలసిన ప్రణాళికలను స్పష్టత కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న పెట్టుబడిదారుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, ఈ తరహా అవగాహన కార్యక్రమాలు మరింత అవసరమవుతున్నాయని సెబీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమం ద్వారా యువత, మహిళలు మరియు కొత్త పెట్టుబడిదారులలో ఆర్థిక సాక్షరతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సెబీ రిజిస్టర్ చేసిన మధ్యవర్తుల ద్వారా మాత్రమే పెట్టుబడులు చేయాలన్న మెలకువలను అధికారులు స్పష్టం చేశారు.



# భారత్‌పై ట్రంప్ మరో 25శాతం సుంకాలు

### ఆగస్టు 27 నుంచి అమల్లో కి రానున్నట్లు ప్రకటన

వాషింగ్టన్‌: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారతపై ఆయన మరో 25 శాతం సుంకాన్ని విధిస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే భారత్పై 25 శాతం ప్రతీకార సుంకాన్ని అమలు చేసిన ట్రంప్, ఇప్పుడు మరోసారి అదే స్థాయిలో అదనపు టారిఫ్ విధించడంతో, భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై మొత్తం 50 శాతం దిగుమతి సుంకం వర్తించనుంది. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్లను ముఖ్య కారణంగా పేర్కొంటూ, భారతదేశం నేరుగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం వల్లే ఈ అదనపు టారిఫ్లు విధించాల్సి వచ్చిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ప్రతీకార చర్యల్లో భాగంగా, ముందుగా ప్రకటించిన 25 శాతం సుంకం ఈ ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా, తాజాగా విధించిన ఈ టారిఫ్లను అధ్యక్షుడు సవరించే అధికారం కలిగి ఉన్నారని వైట్హౌస్ ప్రకటనలో తెలిపింది. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడే ఆసక్తికర అంశంగా మారింది. స్పందించిన కాంగ్రెస్. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్పై మొత్తం 50 శాతం సుంకాన్ని విధించారని స్పష్టంగా పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్రంప్కు అత్యంత సన్నిహితుడిగా ఉన్నప్పటికీ, ఆయన భారత్ పై తీసుకుంటున్న చర్యలపై ఎటువంటి విమర్శలు చేయకుండా మౌనంగా ఉండటం అత్యంత ఆశ్చర్యకరమని విమర్శించింది. కనీసం ఇప్పుడు అయినా ధైర్యంగా మాట్లాడాలని, ట్రంప్ నిర్ణయాలకు సరైన ప్రతిస్పందన ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.



# దేశ పాలనకు కేంద్ర బిందువుగా కర్తవ్య భవన్

● కేంద్ర పాలనకు కేంద్రబిందువు ● కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ ● సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రతిష్టాత్మక నిర్మాణం
● 5.34 లక్షల యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసేలా సౌరపలకాలు ● నార్త్ బ్లాక్ నుంచి కర్తవ్య భవన్‌లోకి మారనున్న మంత్రుల కార్యాలయాలు

న్యూఢిల్లీః సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కర్తవ్య భవన్ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. కర్తవ్య భవన్ లోకి దశలవారిగా కేంద్ర మంత్రుల కార్యాలయాలను తరలిస్తారు. ప్రస్తుతం హోంశాఖతో పాటు విదేశాంగ శాఖ కార్యాలయాలను నార్త్ బ్లాక్ నుంచి కర్తవ్య భవన్ లోకి మార్చారు. కర్తవ్యభవన్లో మంత్రుల కార్యాలయాలను ప్రధాని మోదీ స్వయంగా పరిశీలించారు. భారతదేశ పాలనకు గుండెకాయలా నిలిచిన కొన్ని భవనాలు వాటి స్థితి మార్చుకుంటున్నాయి. ఈ మధ్యనే భారత ప్రభుత్వం కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని నిర్మించి, వందేళ్ల క్రితం నాటి రాతి కట్టడం నుంచి కార్యకలాపాలను కొత్త భవనానికి మార్చేసింది. ఈ క్రమంలోనే మరికొన్ని కీలక పాలన కార్యాలయాలు సైతం రాతి కట్టడాలను వీడి కాంక్రీట్ భవనాల్లోకి మారనున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కర్తవ్య భవన్ను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఇది కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి పని చేయడానికి ఒక ఆధునిక, సమర్ధవంతమైన కార్యాలయ స్థలం కల్పించే ప్రాజెక్టు నిలిచింది. కర్తవ్య భవన్ ప్రారంభం దేశంలో పబ్లిక్ సేవా కార్యకలాపాల ఆధునికీకరణకు పెద్దదైన అడుగు. ఈ భవన్ ప్రధానంగా కేంద్ర సిబ్బంది యొక్క సమర్థత, పారదర్శకత, సౌలభ్యం మరియు ప్రాముఖ్యాన్ని పెంచే ఉద్దేశంతో నిర్మించబడింది. ఇది లిలిప్రముఖమైన వాస్తుశిల్పం మరియు సాంకేతికతను కలిగి ఉండి, సిబ్బంది కోసం అద్భుతమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. అన్నారు ప్రధాని ఇప్పటి వరకు రైసీనా హిల్స్పై కొలువైన నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్లలో ఉండే ప్రధాని కార్యాలయం సహా రక్షణశాఖ, విదేశాంగ శాఖ, ఆర్థిక శాఖ, హోంశాఖ మంత్రిత్వ శాఖలు త్వరలో అక్కడి నుంచి ఖాళీ కానున్నాయి. వాటిని కొత్తగా నిర్మించిన కర్తవ్య భవన్కు తరలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ కీలక శాఖలకు కేంద్రంగా నిలిచే కొత్త భవనం కర్తవ్య భవన్ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆరంతస్థుల ఈ భవనంలో 1.5 లక్షల చదరపు మీటర్లు ఉంది. ఇందులో హోం, విదేశాంగ శాఖలు ఉండనున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం నార్త్బ్లాక్లో ఉన్న హోంశాఖ కార్యాలయాన్ని కర్తవ్య భవన్లోకి తరలిస్తున్నారు. ఈ కర్తవ్య భవన్లో 24 ప్రధాన సమావేశ గదులు, 26 చిన్న సమావేశ గదులు, 67 సమావేశ గదులు, 27 లిఫ్టు ఏర్పాటు చేశారు. ఇందులో విదేశాంగ మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ, సిబ్బంది, శిక్షణ శాఖ, పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ, ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయాలు ఉంటాయి. పూర్తి సౌరశక్తి భవనంగా తీర్చి దిద్దుతున్నారు. కర్తవ్య భవన్ పైకప్పుపై ఏర్పాటు చేసిన సౌర ఫలకాలు ప్రతి సంవత్సరం 5.34 లక్షల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. 1950 మరియు 1970ల మధ్య నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ మరియు నిర్మాణ్ భవన్ వంటి పాత భవనాల నుండి ప్రస్తుతం అనేక కీలక మంత్రిత్వ శాఖలు పనిచేస్తున్నాయి, ఇవి ఇప్పుడు "నిర్మాణాత్మకంగా పాతవి మరియు అసమర్థమైనవి" అని ప్రభుత్వం తెలిపింది. ప్రధానమంత్రి, కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మరియు మంత్రిత్వ శాఖ కార్యదర్శి హెచ్యుఏ కార్యదర్శి కటికితల శ్రీనివాస్తో కలిసి కొత్తగా నిర్మించిన భవనంలో పర్యటించారు. కర్తవ్య భవన్ యొక్క లక్షణాల గురించి శ్రీ శ్రీనివాస్ ప్రధానమంత్రికి వివరించారు. వీటిలో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్లాల్ నెహ్రూ భవన్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ) మరియు డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియం ఉన్నాయి, ఇవి కొత్త భవనాలు. వాణిజ్య భవనాన్ని కూడా అలాగే ఉంచుతారు. సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రణాళిక కింద, ప్రభుత్వం ఇప్పటికే కొత్త పార్లమెంట్ భవనం మరియు వైస్ ప్రెసిడెంట్ ఎన్క్లేవ్ను నిర్మించింది మరియు విజయ్ చౌక్ నుండి ఇండియా గేట్ వరకు విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని తిరిగి అభివృద్ధి చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్తో పాటు, ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎన్క్లేవ్ను కూడా నిర్మిస్తుంది, దీనిలో కొత్త ప్రధాన మంత్రి కార్యాలయం క్యాబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్ మరియు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్ ఉంటాయి. ఎగ్జిక్యూటివ్ ఎన్క్లేవ్ యొక్క రెండవ దశ కింద, కొత్త ప్రధాన మంత్రి నివాసం నిర్మించబడుతుంది. కర్తవ్య భవన్-03 యొక్క ప్లింత్ ఏరియా 1.5 లక్షల చదరపు మీటర్లు, 40,000 చదరపు మీటర్ల బేస్మెంట్ వైశాల్యంతో ఉంటుంది. దీని పార్కింగ్ స్థలం 600 కార్లను ఉంచగలదు. కర్తవ్య భవన్-03లో క్రెచ్, యోగా రూమ్, మెడికల్ రూమ్, కేఫ్, కిచెన్ మరియు మల్టీపర్పస్ హాల్ ఉన్నాయని తెలిపింది. ఇందులో 24 ప్రధాన కాన్ఫరెన్స్ గదులు ఉన్నాయి, ఒక్కొక్కటి 45 మంది కూర్చునే సామర్థ్యం కలిగి ఉంటాయి, 26 చిన్న కాన్ఫరెన్స్ గదులు, ఒక్కొక్కటి 25 మంది కూర్చునే సామర్థ్యం కలిగి ఉంటాయి, 67 సమావేశ గదులు మరియు 27 లిఫ్టు ఉన్నాయి.

## గేట్ 2026 ఎగ్జామ్ షెడ్యూల్ రిలీజ్




న్యూఢిల్లీ : గేట్ 2026 ఎగ్జామ్ షెడ్యూల్ వచ్చేసింది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ పరీక్షకు అధికారిక నోటిఫికేషన్ రిలీజ్ కాకపోయినప్పటికీ తేదీలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షకు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఐఐటీ గువాహటి ప్రకటించింది. ఈ వివరాలను కొత్తగా డిజైన్ చేసిన గేట్ వెబ్సైట్లో ఉంచింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 6 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించారు. ఇక, అప్లికేషన్ కోసం ఒక్కో టెస్ట్ పేపర్కు మహిళలు/ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులైతే.. రూ. 1,000, ఇతర కేటగిరీలు, విదేశీ విద్యార్థులు రూ. 2000 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రిఫండ్ చేయరు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7, 8, 14, 15 తేదీల్లో (శని, ఆదివారాల్లో) దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో గేట్ పరీక్ష నిర్వహిస్తారు. మూడు గంటల పాటు పూర్తిగా ఆన్ లైన్లో ఈ ఎగ్జామ్ జరగనుంది. ఫలితాలు మార్చి 19న విడుదల చేస్తారు. దేశంలోని ఐఐటీలతో పాటు పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎంటెక్, పీహెచ్డీ కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు గాను ఈ పరీక్ష నిర్వహిస్తారు. గేట్ స్కోర్ను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు సైతం పరిగణనలోకి తీసుకుంటారు. ఐఐటీలు గేట్ స్కోర్తో నేరుగా పీహెచ్డీలో కూడా ప్రవేశాలు కల్పిస్తున్నాయి. ఇప్పుడు బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులూ ఈ పరీక్ష రాసేందుకు అర్హులే. పూర్తి వివరాలు వెబ్సైట్లో చూడొచ్చు.

## భారత్‌లో నివాస ధృవీకరణ కోసం ట్రంప్ దరఖాస్తు



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నివాస ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు! అది కూడా మన దేశంలోనే! ఏంటి ఒక్కసారిగా ఆశ్చర్యపోయారా? కానీ మీరు చదివింది నిజమే. బిహార్లోని సమస్తిపుర్ జిల్లాలో డొనాల్డ్ ట్రంప్ పేరుతో నివాస ధ్రువీకరణ పత్రం గురించి దరఖాస్తు వచ్చింది. దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. సమస్తిపుర్ జిల్లా మోహియుద్దీన్నగర్ బ్లాక్ ప్రభుత్వ పోర్టల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో నివాస ధృవీకరణ పత్రం గురించి దరఖాస్తు ప్రత్యక్షమైంది. జులై 29వ తేదీన అప్లై చేసి ఉన్నారు. దరఖాస్తులో ట్రంప్ ఫొటో ఉంది. ఆ తర్వాత వార్డ్ నంబర్ 13, హసన్పుర్ గ్రామంగా చిరునామాను పొందుపరిచారు. దరఖాస్తు నంబర్ దీ=జజూ /2025 /17989735గా ఉంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ట్రంప్ పేరుతో వచ్చిన దరఖాస్తు, ఫోటో, ఆధార్ నంబర్, బార్కోడ్, అందించిన చిరునామా సహా అన్నీ నకిలీవేనని కనుగొన్నారు. సర్కిల్ ఆఫీసర్ (జూ) వెంటనే అభ్యర్థనను తిరస్కరించారు. పరిపాలనను అపహాస్యం చేయడానికి ఇది తీవ్రమైన ప్రయత్నం అని పేర్కొన్నారు. ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశామని, సైబర్ క్రైమ్ పోలీసులు ఇప్పుడు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. "ఫారమ్ సమర్పించిన వ్యక్తి ఐపీ చిరునామా, లాగిన్ వివరాలను మేం ట్రాక్ చేస్తున్నాం. కఠినమైన చర్యలు తీసుకుంటాం" అని ఆ అధికారి తెలిపారు. గత కొన్ని రోజులుగా బిహార్లో వింత, విచిత్ర నకిలీ నివాస ధ్రువీకరణ పత్రాల కేసులు వెలుగుచూస్తున్నాయి. మొదటిగా ఓ కుక్క పేరుతో దరఖాస్తు వచ్చింది. డాగ్ బాబు పేరుతో ఆ కుక్కకు నివాస ధ్రువీకరణ పత్రం కూడా జారీ చేశారు అధికారులు. అయితే, దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. కుక్క రెసిడెన్స్ సర్టిఫికెట్ను రద్దు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇద్దరు అధికారులపై వేటు కూడా వేశారు. ధ్రువపత్రాన్ని జారీ చేసిన రెవెన్యూ అధికారి మురారి చౌహాన్ను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత ట్రాక్టర్కు నివాస ధ్రువీకరణ పత్రం కావాలని అప్లికేషన్ పెట్టుకున్నాడు ఓ వ్యక్తి. ఇంకా ఆశ్చర్యకరంగా ఆ దరఖాస్తులో భోజ్పురి నటి మోనాలిసా ఫొటోను యాడ్ చేశారు. ఇప్పుడు ట్రంప్ పేరుతో అప్లికేషన్ రావడం గమనార్హం.

# ట్రంప్ బెదిరింపులకు మోడీ సైలెంట్: రాహుల్

### ప్రదాని పై రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా దర్యాప్తు కారణంగా డొనాల్డ్ ట్రంప్ నుంచి పదే పదే బెదిరింపులు వచ్చినప్పటికీ ప్రధాని మోదీ ఎదుర్కోలేకపోతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ తమకు మంచి వాణిజ్య భాగస్వామి కాదని, రాబోయే 24 గంటల్లో సుంకాలను చాలా గణనీయంగా పెంచుతానని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు."భారత్ ప్రజలారా, దయచేసి అర్థం చేసుకోండి. అధ్యక్షుడు ట్రంప్ పదే పదే బెదిరింపులు చేసినప్పటికీ ప్రధాని మోదీ మౌనంగా ఉండడానికి కారణం అదానీపై కొనసాగుతున్న అమెరికా దర్యాప్తు. మోదీ, అంబానీ- అదానీ, రష్యన్ చమురు ఒప్పందాల మధ్య ఆర్థిక సంబంధాలను బహిర్గతమవుతాయి. మోదీ చేతులు కట్టేశారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే రాహుల్ పోస్ట్పై ప్రభుత్వం లేదా అదానీ గ్రూప్ నుంచి స్పందన రాలేదు. అయితే రష్యాతో భారత్ వ్యాపార సంబంధాలు కొనసాగిస్తుండడాన్ని ఓర్వలేని ట్రంప్ రకరకాల చర్యలకు పాల్పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం 25 శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధిస్తున్నట్లు ప్రకటించారు. భారీ మొత్తంలో రష్యన్ చమురును కొనుగోలు చేసి పెద్ద లాభాలకు అమ్ముతోందని ఆరోపించారు. ఆ తర్వాత ఇటీవల భారత్ మంచి భాగస్వామి కాదని అన్నారు. టారిఫ్లను గణనీయంగా పెంచుతానని మరోసారి హెచ్చరికలు చేశారు. కానీ భారత్ మాత్రం ట్రంప్ వ్యాఖ్యలను తిప్పికొడుతోంది. రివర్స్ కౌంటర్స్ కూడా ఇస్తోంది. రష్యా నుంచి అమెరికా కూడా దిగుమతులు చేసుకుంటున్న విషయాన్ని ఇటీవల గుర్తు చేసింది. రసాయనాలు, ఎరువులు వంటివి కొనుగోలు చేస్తోందని తెలిపిన భారత్, అలాంటప్పుడు తమను లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం అని క్లారిటీ ఇచ్చింది. అయితే అమెరికా వాణిజ్యం చేస్తోందంటూ భారత్చేసిన వాదనపై విలేకరులు ట్రంప్ను ప్రశ్నించారు. మాస్కో నుంచి వాషింగ్టన్ యురేనియం, ఎరువులు దిగుమతి చేసుకుంటోందా? అని అడిగారు. దీంతో ఆ విషయం గురించి నాకు తెలియదని, తెలుసుకోవాలని ట్రంప్ అన్నారు. అయితే, దీనిపై త్వరలోనే మీకు సమాధానమిస్తామని పేర్కొన్నారు. మాస్కోతో చమురు వాణిజ్యం చేస్తే భారత్ సహా ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించిన ట్రంప్, ఇప్పుడు మాట మార్చారు. తాను అలా చెప్పలేదని తెలిపారు. అయితే ట్రంప్ హెచ్చరికలపై మోదీ స్పందించకపోవడంపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ స్పందించారు.



# 31న చైనాకు ప్రధాని మోడీ

### బ్రిక్స్ దేశాలను ట్రంప్ టార్గెట్ చేసిన నేపథ్యంలో కీలక పర్యటన

న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తూ లక్ష్యంగా చేసుకున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం. బ్రిక్స్ దేశాల్లో చైనా కూడా ఉంది. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్జిన్ నగరానికి చేరుకోనున్నారు. సెప్టెంబర్ 1న కూడా అక్కడే ఉండనున్నారు. సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. 2019లో చివరిగా ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. గతేడాది రష్యా వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రధాని మోదీ తొలుత ఈ నెల 30న జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడ జపాన్ ప్రధాన మంత్రి ఫ్యూమియో కిషిదాతో వార్షిక ఇండియా- జపాన్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి మోదీ చైనాకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే జూన్లో చైనాలోని కింగ్డావోలో జరిగిన %ూజూ% రక్షణ మంత్రుల సమావేశంలో భారత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఆ సమయంలో పాకిస్థాన్, చైనాకు గట్టి షాకిచ్చారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేందుకు సీమాంతర ఉగ్రవాదాన్ని కొన్నిదేశాలు ప్రభుత్వ విధానంగా మార్చుకున్నాయని పాక్ పేరు ఎత్తకుండా చురకలు వేశారు. శాంతి, భద్రత, అవిశ్వాసం అనే అతిపెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాడికలిజం, తీవ్రవాదం, ఉగ్రవాదం పెరగటమే సమస్యలకు మూల కారణమన్నారు. ఉగ్రవాద గ్రూపుల చేతుల్లో విధ్వంసాలకు కారణమయ్యే ఆయుధాలు ఉండకూడదని చెప్పారు. సవాళ్లను ఎదుర్కోడానికి నిర్ణయాత్మకమైన చర్య అవసరమని తెలిపారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్న దేశాలను విమర్శించడానికి ఎస్సీఓ వెనుకాడకూడదనిరాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. సదస్సు తర్వాత విడుదల చేయాల్సిన సంయుక్త ప్రకటనలో పహల్గాం ప్రస్తావన లేకపోవటంతో దానిపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను ఎస్సీఓ ఏకంగా రద్దు చేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు మోదీ 2019 తర్వాత తొలిసారి చైనా వెళ్లనున్నారు.

## ప్రపంచానికి హిందూయిజం అవసరం

### ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్



న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పలు యుద్ధాల గురించి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం సంఘర్షణలతో నిండిన ప్రపంచానికి హిందూయిజం అవసరం చాలా ఉందని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే అన్ని రకాల వైవిధ్యాలను ఎలా అంగీకరించాలి? ఎలా పాటించాలనే విషయాన్ని హిందూయిజం మాత్రమే ప్రపంచ దేశాలకు నేర్పుతుందన్నారు. సంఘర్షణలను ఎలా నియంత్రించాలో ప్రపంచ దేశాలకు తెలియకపోవడం వల్లే రోజురోజులు ఘర్షణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయని భాగవత్ అన్నారు. ధర్మాన్ని బోధించే హిందూయిజాన్ని పాటించడం మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటించగలిగే జీవిన విధానాన్ని హిందూ సంస్కృతీ సంప్రదాయాలు అలవాటు చేస్తాయని భాగవత్ ( తెలిపారు. హిందూయిజం అనేది ఒక మతం కాదని.. ఓ సార్వత్రిక విశ్వాసం, మానవత్వం, ప్రకృతితో మమేకమైన జీవన విధానమని అన్నారు. ఈ మతం ప్రజలు దేవుడికి ఎలా సేవచేస్తారో, సమాజానికీ అదే విధంగా సేవ చేయాలని బోధిస్తుందని తెలిపారు. భారత ప్రజలు నమ్మే ధర్మం కోసం పూర్వీకులు అనేక త్యాగాలు చేసినట్లు దేశ చరిత్ర ప్రపంచానికి తెలియజేస్తోందని.. ప్రాణాలు పోతున్నా శివాజీలాంటి మహాత్ములు ధర్మాన్ని తప్పలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఏనుగు కోసం 30 వేల మంది పాదయాత్ర

● అనారోగ్యంతో బాధ పడుతుందని,వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి తరలింపు ● పారిశ్రామిక వేత్త ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ సంరక్షణ ● తమ అనుభంధం విడదీయలేనిదంటున్న ప్రజలు ● తిరిగి తమకు ఏనుగును అప్పగించాలని సుప్రీంలో పిటీషన్



కొల్హాపూర్ : జంతువులపై కూడా మనుషులు మానత్వం చూపిస్తారని ఈ సంఘటన ద్వారా తెలిసిపోతుంది. ఒక్క ఏనుగు కొరకు వందలాది మంది పోరాటం చేయడం మనుషులకు జంతువులపై ఎలాంటి ప్రేమ చూపిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం. జంతు సంక్షేమం, సంప్రదాయాల మధ్య జరుగుతున్న వివాదం ఇప్పుడు మహారాష్ట్రలోని కోల్హాపూర్లో భారీ నిరసనలకు దారితీసింది. ఏనుగు కోసం ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా దాదాపు 30 వేల మంది పాదయాత్ర చేశారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్ ఏనుగును వంటారాకు తరలించడంపై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. మహారాష్ట్ర ప్రభుత్వం మాధురి/మహాదేవి పేరుతో పిలిచే ఏనుగును కొల్హాపూర్లోని నందాని గ్రామానికి తిరిగి తీసుకురావాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించింది. మహాదేవి, మాధురి పేరుతో పిలిచే ఏనుగును గుజరాత్లోని వంతారా వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ వేలాది మంది ప్రజలు ఒక భారీ మౌన ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీ రాజు శెట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో 30 వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. మహాదేవిని తిరిగి తమ ప్రాంతానికి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు 45 కిలోమీటర్ల దూరం పాదయాత్రగా వెళ్లి కోల్హాపూర్ జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రం సమర్పించారు. ఒక్క ఏనుగు కోసం ప్రజలు ఇంతటి పోరాటం చేస్తున్నారంటే ఆ ఏనుగుపై ఎంత ప్రేమ చూపిస్తున్నారో ఇట్టే అర్థమైపోతుంది.

**అసలు విషయం ఏంటి?**

మహాదేవి అలియాస్ మాధురి అనే 36 ఏళ్ల ఏనుగు గత 3 దశాబ్దాలుగా కోల్హాపూర్లోని జైన మఠంలోనే నివసిస్తోంది. మఠం తరపున మహాదేవి అనేక ఉత్సవాలు, వేడుకల్లో పాల్గొనేది. స్థానిక ప్రజలకు, ఆలయ అర్చకులకు ముఖ్యంగా జైనులకు ఈ ఏనుగుతో ప్రత్యేకమైన బంధం ఏర్పడింది. చాలా మంది తమకు వీలునప్పుడల్లా ఆలయానికి వెళ్లి మహాదేవికి స్నానం చేయించడం, మంచి ఫుడ్ పెట్టడం, దాని బాగోగులు చూసుకోవడవం చేసేవారు. ఇలా వారిలో ఒకరిగా ఈ ఏనుగు కలిసిపోయింది. అయితే ఇటీవల ఏనుగు ఆరోగ్యంపై అనేక ఫిర్యాదులు రావడంతో %ూజుూూ% (పీపుల్ ఫర్ ది ఎథికల్ ట్రీట్మెంట్ ఆఫ్ యానిమల్) అధికారులు దీనిపై దృష్టి సారించారు. ఈ ఏనుగు అనారోగ్యంతో బాధ పడుతుందని, సరైన సంరక్షణ లేకుండా ఒంటరిగా ఉంచుతున్నారనే కారణాలతో దాన్ని వంతారాకు తరలించారు. వంతారా అనేది పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ చూసుకుంటున్న వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. ఈ ఏనుగును అక్కడికి తరలించడంతో అర్చకులు, స్థానిక ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఏనుగును తరలించే సమయంలో ప్రజలు బోరున విలపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో కూడా తెగ వైరల్ అయ్యాయి. అనంత్ అంబానీకి మహాదేవి ఏనుగు నచ్చిందని, అందుకే దాన్ని తీసుకుని వెళ్లారని.. దానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని స్థానిక ప్రజలు చెబుతున్నారు. తీసుకెళ్లిన ఏనుగును తిరిగి అప్పగించే వరకు తమ పోరాటం ఆగదని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

## చరిత్ర సృష్టించిన అమిత్ షా

### అత్యధిక కాలం పనిచేసిన హెూంమంత్రిగా రికార్డు



హెూంమంత్రి అమిత్ షా కొత్త రికార్డు సృష్టించారు. కేంద్ర హెూంమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. 2,258 రోజులు హెూంమంత్రిగా పనిచేసిన అమిత్ షా, బీజేపీ సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ రికార్డును బద్దలు కొట్టారు. అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన కేంద్ర హెూంమంత్రిగా నిలిచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో రెండవసారి ఆయన మే 30, 2019న పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం (ఆగస్టు 5) జరిగిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%) పార్లమెంటరీ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హెూంమంత్రిని ప్రశంసించారు. ప్రధాని మోదీ ప్రభుత్వంలో రెండవసారి అమిత్ షా హెూంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హెూంమంత్రి అమిత్ షా పదవీకాలంలో ఈ ముఖ్యమైన మైలురాయి ఆగస్టు 5న జరిగింది. 2019లో జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హెూదాపై పార్లమెంటులో ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించిన రోజు ఇది. దీంతో పాటు, అమిత్ షా తన పదవీకాలంలో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. 2,256 రోజుల పాటు కొనసాగారు. కాంగ్రెస్ నేత గోవింద్ బల్లభ్ పంత్ జనవరి 10, 1955 నుండి మార్చి 7, 1961 వరకు మొత్తం 6 సంవత్సరాల 56 రోజులు హెూంమంత్రిగా కొనసాగారు. హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. దేశ భద్రతను ఇంత సమర్థుల చేతుల్లో ఉంచినందుకు బీజేపీ నాయకత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాసుకొచ్చారు.

## పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక రాయబారి భేటీ

### యుద్ధం ముగింపుపై వత్తిడి



మాస్కో : ఉక్రెయిన్తో యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే పెద్దఎత్తున సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేడు మాస్కో వేదికగా రష్యా అధినేత పుతిన్ తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. ఒప్పందం విషయంలో పుతిన్కు ట్రంప్ విధించిన గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్పై రష్యా దండయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ సైతం ఎదురుదాడులు కొనసాగిస్తుండటంతో ఇటీవల కాలంలో యుద్ధం తీవ్రత మరింత ముదిరింది. యుద్ధం ముగింపు విషయంలో ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి. తాను అధికారంలోకి వస్తే యుద్ధానికి తెరదించుతానని పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్.. ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధం ముగింపుపై తొలుత 50రోజుల్లోపు ఓ ఒప్పందానికి రావాలని రష్యాను హెచ్చరించిన ఆయన.. ఇటీవల ఆ గడువును మరింత తగ్గించారు. మరోవైపు.. పెంచుతానంటూ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. తమపై అమెరికా విధించిన అంతర్జాతీయ ఆంక్షలు పరిమిత ప్రభావాన్నే చూపాయని క్రెమ్లిన్ ఇదివరకే స్పష్టం చేసింది. ఉక్రెయిన్ మాత్రం.. ఆంక్షలను మరింత పెంచాలని పాశ్చాత్య మిత్రదేశాలను కోరుతోంది.

# సింగపూర్ వెళ్లి మరీ బెదింపులు

● గత వైకాపా హయాంలో అరాచకం అంతా ఇంతా కాదు ● సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సివచ్చింది
● ఎట్టకేలకు పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు అంగీకరించిన సింగపూర్ ప్రభుత్వం ● ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి: జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని సీఎంకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన చేశారంటూ నాదెండ్లకు చంద్రబాబు కితాబిచ్చారు. ఆటోడ్రైవర్లతో మాట్లాడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో కల్లు గీత కార్మికులకు కేటాయించిన దుకాణాల్లో బినామీలు వస్తే సహించబోనని సీఎం హెచ్చరించారు. మంత్రులు మెరుగ్గా పనిచేశారు.. ఇక దూకుడు పెంచాలి "మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా" అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.



# ఏపీ లిక్కర్ స్కాం కేసులో పలుకీలక పరిణామాలు..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో ఈ రోజు పలు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు ప్రాజెక్ట్స్ ఎండీ చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివా రెడ్డి. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత లో పిఎల్ ఆర్ సంస్థ ప్రతినిధులు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇచ్చింది సిట్. లిక్కర్ స్కాం కేసులో పిఎల్ ఆర్ సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు మిథున్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్లో పేర్కొంది సిట్.. లో పిఎల్ ఆర్ ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు సిట్ అధికారులు.. కాగా, లో పిఎల్ ఆర్ ప్రాజెక్ట్స్ ఎంపీ మిథున్ రెడ్డికి చెందినది..మరోవైపు, లిక్కర్ స్కాం కేసులో నిందితులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి బెయిల్ పిటిషన్లపై ఏసీబీ ప్రత్యేక న్యాస్థానంలో వాదనలు ముగిశాయి..
ఈ నెల 12వ తేదీన తీర్పు వెలువరించనుంది ఏసీబీ కోర్టు.. ఈ కేసులో ఏ31గా ఉన్నారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, వైఎస్ జగన్మోహన్రెడ్డి మాజీ కృష్ణ మోహన్ రెడ్డి.. ప్రస్తుతం విజయవాడ సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు ఇద్దరు నిందితులు.. ఇక, ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చుక్కెదురైంది.. స్విమ్స్ లో వైద్యం చేయించుకోవటం కోసం అనుమతి ఇవ్వాలని చెవిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ డిస్మిస్ చేసింది ఏసీబీ కోర్టు..
మరోవైపు, జైలుకి ఇంటి భోజనం అనుమతించాలని చెవిరెడ్డి పిటిషన్ పై ఏసీబీ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.. వారంలో మూడు రోజుల పాటు ఇంటి భోజనం పంపటానికి అనుమతి ఇచ్చింది న్యాయస్థానం.. లిక్కర్ కేసులో ఏ38గా ఉన్నారు చెవిరెడ్డి.. మరోవైపు, మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు రాజ్ కేసిరెడ్డి.. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఉన్నాడు రాజ్ కేసిరెడ్డి.. ఈ నెల 11న విచారణ చేపట్టనుంది ఏసీబీ కోర్టు.. ఇప్పటికే ఒకసారి రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ను ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసిన విషయం విదితమే.

# అమరావతిలో పనులు వేగవంతం

● మూడేళ్లలో రాజధాని పూర్తి చేస్తాం ● నిబంద్ధతతో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం ● రాజధాని అమరావతి అన్నది టీడీపీ స్లోగన్ ● నిధుల లేమి వల్లే విరాళాలంటూ వైసిపి విసుర్లు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయిలో ఉన్నత నగరంగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అందులో భాగంగా రాజధాని లో భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేసింది. ప్రపంచ రాజధాని అమరావతి అన్నది టీడీపీ స్లోగన్. ఆ పార్టీ అలాగే దానిని చూస్తూ ముందుకు చేస్తూ సాగుతోంది. ప్రపంచ ఆ పార్టీ అలాగే దానిని చూస్తూ ముందుకు చేస్తూ సాగుతోంది. అమరావతి రాజధాని కనుక పూర్తి అయితే అద్భుతాలు జరిగి ఏపీ అన్ని విధాలుగా ముందుకు సాగుతుందని కూడా కూటమి ప్రభుత్వ సారధి చంద్రబాబు భావిస్తున్నారు. అమరావతి ఒక్కటి చాలు సంపద సృష్టికి ఎంతో కీలకమవుతుందని కూడా ఆశగా ఉన్నారు. అమరావతి చుట్టూ : అమరావతి రాజధాని విషయంలో ఎన్ని అనుకూలతలు ప్రభుత్వం చూపిస్తోందో విపక్షాల నుంచి అన్ని రకాల విమర్శలు వస్తూనే ఉంటాయి. అమరావతిలో అవినీతి దందా నడుస్తోందని చదరపు అడుగుకు పది వేల రూపాయలు వంతున ఖర్చు చేస్తున్నారు అని జగన్ లీగల్ సెల్ మీటింగులో ఆరోపించారు. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరిట దోపిడికి తెర తీశారని ఫైర్ అయ్యారు. ఇక కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ అయితే అమరావతి వాస్తు బాగాలేదని అంటున్నారు. అమరావతి ఎత్తిగిల్లడం కష్టమని జోస్యం చెబుతున్నారు.

**విరాళాలు అంటూ**

అమరావతి రాజధాని కోసం విరాళాలు చందాలు సేకరిస్తున్నారు అని ఇపుడు సరికొత్త విమర్శలు వస్తున్నాయి. అమరావతి కోసం నిధులు జనాలను కోరుతున్నారని ప్రచరం సాగుతోంది అమరావతి రాజధానికి నిధుల లేమి ఉందని అందుకే జనాల నుంచి విరాళాలు కోరుతున్నారని వార్తలు దట్టిస్తున్నారు దీని మీదనే ఇపుడు అతి పెద్ద చర్చ సాగుతోంది. ప్రజా భాగస్వామ్యం కోసమే: అప్పులు దొరకక విరాళాలు సేకరిస్తున్నారు అన్నది పచ్చి అబద్ధమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రజా భాగస్వామ్యం ఉండాలనే గతంలో మై బ్రిక్ మై అమరావతి అని ప్రారంభించామని గుర్తు చేశారు. పది రూపాయలు ప్రతీ వారు ఇటుక కోసం విరాళాలు ఇచ్చారని చెప్పారు. ఇపుడు కూడా అదే విధానం కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు అప్పులు దొరకలేదు అని అమరావతికి నిధులు లేవని చెప్పడం పూర్తిగా తప్పు అని ఆయన ఖండించారు.



**మూడేళ్ళలో అమరావతి పూర్తి**

అమరావతి రాజధాని నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని నారాయణ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సాగుతున్న రాజధాని నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయని అంటున్నారు. అమరావతి నిర్మాణానికి సంబంధించి అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2026మార్చి నెలాఖరుకు అధికారులు,ఉద్యోగులకు సంబంధించి నాలుగు వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. కాలువలు,రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా కార్యచరణతో ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. మొత్తానికి అమరావతి ఆల్ ఈజ్ వెల్ అని మంత్రి చెబుతూ అమరావతి మీద ఎన్ని కుట్రలు చేసినా తాము ముందుకు తీసుకుని వెళ్తామని ఆ సత్తా తమకు ఉందని అన్నారు.

## యాత్రికులకు తెలంగాణ ఆర్టీసీ తీర్థయాత్రల ప్యాకేజీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆర్టీసీ తీర్థ యాత్రల ప్యాకేజీని ప్రకటించింది. ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఈ యాత్ర కొనసాగుతుంది. 15 వ తేదీ రాత్రి 10గంటలకు దిల్‌సుఖ్‌నగర్ డిపో నుండి బయలుదేరు సూపర్ లగ్జరీ బస్ మొదటగా యాగంటి, బ్రహ్మంగారి మఠం, నందవరం చౌడేశ్వరి దేవాలయం, మహానంది, శ్రీశైలం చేరుకుని 16 వ తేదీ రాత్రికి శ్రీశైలంలో బస ఏర్పాటు చేస్తారు. 17వ తేదీ ఉదయం శ్రీశైల మల్లన్న దర్శనం, సాక్షి గణపతి, పాలధార పంచ ధార శిఖరం, ఉమామహేశ్వరాలయం దర్శనం అనంతరం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ తీర్థ యాత్రల నిమిత్తం ప్రతి ఒక్కరికి రూ. 2,300లు చార్జీ నిర్ణయించబడిందని తెలుపుతూ, ఈ యొక్క సదవకాశాన్ని యాత్రికులు వినియోగించుకోవాలని తెలంగాణ ఆర్టీసీ సంస్థ తెలిపింది.

## పోలవరం-బనకచర్ల గుదిబండ ప్రాజెక్టు..

● ప్రాజెక్టుపై ప్రభుత్వానికి లేఖ రాస్తే సమాధానం లేదు..
● మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావు..



అమరావతి : పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై హాట్ కామెంట్లు చేశారు మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావు.. పోలవరం-బనకచర్ల గుదిబండ ప్రాజెక్టుగా పేర్కొన్నారు.. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వానికి లేఖ రాస్తే సమాధానం లేదన్నారు.. కర్నూలులో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై సదస్సు నిర్వహించారు.. మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టుల విశ్లేషకులు లక్ష్మీనారాయణ, సీపీఐ నేత రామచంద్రయ్య, సాగునీటి సాధన సమితి దాసరథరామిరెడ్డి, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించింది ఆలోచనపరుల వేదిక.. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును మరో కాళేశ్వరం ప్రాజెక్టు కానివ్వవద్దని, నాయకులు రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా చేస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయాలే ప్రాధాన్యతగా నాయకులు వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర కన్నీళ్లు తుడవాలని, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం సమన్వయం సాధించాలని ఆలోచనపరుల వేదిక అభిప్రాయపడింది. పోలవరం-బనకచర్ల గుదిబండ ప్రాజెక్టుగా అభివర్ణించారు మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వానికి లేఖ రాస్తే సమాధానం లేదన్నారాయన. ప్రాజెక్టు అంచనా వ్యయం 80 వేల కోట్లు అంటున్నా పూర్తయ్యే నాటికి లక్షా 50 వేల కోట్లు అవుతుందన్నారు. ఇలాంటి ప్రాజెక్టు ప్రతిపాదిస్తే ప్రతిపక్షం రాజకీయంగా చర్చించి మంచి చెడులు చెప్పడం సహజమని, ప్రతిపక్షం వున్నా లేనట్టు నటిస్తుందని, బనకచర్ల ప్రాజెక్టుపై ప్రతిపక్షం నోరుమేధపడం లేదన్నారు ఏబీ వెంకటేశ్వరరావు.ప్రాజెక్టు అంచనా వ్యయం 80 వేల కోట్లు అంటున్నా పూర్తయ్యే నాటికి లక్షా 50 వేల కోట్లు అవుతుంది.. ఇలాంటి ప్రాజెక్టు ప్రతిపాధిస్తే ప్రతిపక్షం రాజకీయంగా చర్చించి మంచి చెడులు చెప్పడం సహజం.. ప్రతిపక్షం వున్నా లేనట్టు నటిస్తుందన్నారు ఏబీ వెంకటేశ్వరరావు.. బనకచర్ల ప్రాజెక్టుపై ప్రతిపక్షం నోరుమేధపడం లేదు.. గత ప్రభుత్వమే ఈ ప్రాజెక్టును ప్రతిపాదించింది.. పోలవరం - బనకచర్ల వల్ల రైతులకు ప్రయోజనం లేదు.. రాయలసీమలో ఒక్క ఎకరాకు అదనంగా నీరు అందదు.. కొత్త ప్రాజెక్టులు ప్రతిపాదించడం కంటే ఇప్పటికే పెండింగ్ ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడం లాభదాయకం.. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుంది.. 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.. ఎస్సార్బీసీ కింద రూ.250 కోట్లు ఖర్చు చేస్తే ఇంకా 35 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది అన్నారు.. గోదావరి జలాల పంపిణీపై స్పష్టత లేదు.. రెండు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీ తరువాతనే మిగులు జలాలు ఎన్నో తేలుతుందన్నారు ఏబీ వెంకటేశ్వరరావు.కృష్ణా జలాల పై తెలంగాణ అబద్ధాలు చెబుతోందన్నారు మాజీ ఐపీఎస్ వెంకటేశ్వరరావు.. రాయలసీమ నీరు దోచుకుంటుందనే తెలంగాణ వాదన అబద్ధం అని నిరూపిస్తాం.. ఎవరైనా వచ్చి చూసుకోవచ్చని ఛాలెంజ్ చేస్తున్నాం అన్నారు.. పోతిరెడ్డిపాడు నుంచి 44 వేల క్యూసెక్కులు కూడా డ్రా చేయలేని పరిస్థితి.. 37 వేల క్యూసెక్కులు మాత్రమే డ్రా చేయవచ్చు.. గాలేరు-నగరి నుంచి పంట కాలువలు లేకుండా రైతుల పొలాలకు నీరివ్వలేని పరిస్థితి ఉందన్నారు ఏబీ వెంకటేశ్వరరావు..



# నేతల తీరుపై జగన్ ఆగ్రహం..!

● మాచర్ల, నెల్లూరు వైసీపీ నేతలపై పని తీరుపై ఆరా ● నాడు నేతల్లో చూపిన హంగామా నేడు కరువైన వైనం ● పార్టీ కార్యక్రమాలకు దూరంగా పిన్నెల్లి సోదరులు ● వరుస కేసుల హడావిడితో బెంబేలెత్తుతున్న కేడర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పల్నాడు, నెల్లూరు జిల్లాలో వైసీపీ నేతలు మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో పాటు, ఆ జిల్లాల పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది.గత ఎన్నికలకు ముందు వరకు ఇక్కడ నాయకులు చేసిన హంగామా అంతా ఇంతాకాదు. పల్నాడు జిల్లా మాచర్ల, నెల్లూరు జిల్లాలు వైసీపీకి కొట్టిన పిండి. గత ఎన్నికలకు ముందు వరకు ఇక్కడ నాయకులు చేసిన హంగామా అంతా ఇంతాకాదు. తమకు తిరుగులేదన్నట్టుగా నాయకులు వ్యవహరించా రు. వాస్తవానికి వ్యక్తులు, నాయకుల బలంతోపాటు.. పార్టీ పరంగా కూడా వైసీపీ ఈ రెండు ప్రాంతాల్లోనూ పట్టు దక్కించుకుంది. దీనికితోడు.. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సుదీర్ఘ కాలంగా విజయం దక్కించుకున్నారు. దీంతో ఆయన హవా ఎక్కువగా ఉంది. ఇక, నెల్లూరులోనూ వైసీపీకి ఒకప్పుడు తిరుగులేదు.
కానీ.. మారుతున్న పరిణామాలు.. రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల్లో వైసీపీ అటు నెల్లూరు, ఇటు మాచర్లలోనూ.. వైసీపీ పట్టు వీగిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుస కేసులతో పిన్నెల్లి ఇంటికే పరిమితం అయ్యారు. అంతేకాదు.. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. ఈ ప్రభావం.. తాజాగా జరిగిన ఎంపీపీ ఎన్నికలపై ప్రభావం చూపింది. ఒక్కరంటే ఒక్కరు కూడా మాచర్లలో జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికలో పోటీకి ముందుకు రాలేదు. దీంతో అధికార టీడీపీ దీనిని ఏకపక్షంగా కైవసం చేసుకుంది. అలానే నెల్లూరులోనూ జరిగింది. పోనీ.. మాచర్లలో అంటే.. పిన్నెల్లి ఒంటరయ్యారు. కేసులతో ఉక్కిరి బిక్కి రి అవుతున్నారు కాబట్టి.. ఆయన బయటకు రాలేదని అనుకోవచ్చు. ఎంపీపీగా ఎవరూ బరిలో నిలిచే అవ కాశం కూడా లేకుండా పోయిందని భావించవచ్చు. కానీ, నెల్లూరుకుఏమైంది? ఇక్కడ చాలామంది నాయ కులు ఉన్నారు. పైగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాక్టివ్గా నే ఉన్నారు. అయినా.. ఇక్కడ కూడా వైసీపీ చేతులు ఎత్తేసింది.
వాస్తవానికి పోటీలో ఉండి.. ఎన్నికలు జరిగి ఓడిపోతే.. సరే.. అని భావించవచ్చు. కానీ.. అసలు పోటీలో నిలబడేందుకు కూడా ఎవరూ ముందుకు రాలేదు. ఈ రాజకీయాలు మాకొద్దు.. అన్నట్టుగా నాయకులు వ్యవహరించారు. దీంతో నెల్లూరు జిల్లాలో జరిగిన ఎంపీపీ ఎన్నిక ఆదిలోనే ఏకపక్షంగా ముగిసిపోయింది. ఈ వ్యవహారంపై జగన్ ఆరా తీశారు. నాయకులు ఏమయ్యారు? ఎందుకు పోటీలో లేరంటూ.. జిల్లా ఇంచార్జ్‌ను ఆయన ప్రశ్నించారు. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో నాయకులకు అవకాశం లేదని.. అధికార పార్టీ దూకుడు ఎక్కువగా ఉందని నాయకులు చెప్పుకొచ్చారు. దీనిపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేసి.. భయపడుతున్నారా? అని వారిని ప్రశ్నించడం గమనార్హం.

# విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్

● సాధించిన ఘనత సీఎం చంద్రబాబు దే ● మ్యానిపెస్టో లో చెప్పినట్టే యాత్రికులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేత ● ఏపీ స్టేట్ హజ్ కమిటీ ఛైర్మన్ ఎస్ కె హసన్ బాషా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను తిరిగి పునరుద్ధరించడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా ధన్యవాదాలు తెలిపారు. విజయవాడలోని హజ్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా మాట్లాడుతూ మన రాష్ట్రానికి సెంట్రల్ హజ్ కమిటీ 2550 మందికి హజ్ యాత్రకు అవకాశం కల్పించిందన్నారు. గతేడాది విజయవాడ నుంచి పవిత్ర మక్కా యాత్రకు దరఖాస్తు చేసుకున్న 72 మందికి ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం అందచేయడం హర్షనీయమన్నారు. ఈ ఏడాది పవిత్ర మక్కా యాత్రకు పయనమయ్యే యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంపిక చేసుకోవాలని కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంపిక చేసుకున్న యాత్రికులకు ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందచేస్తుందని వివరించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను మనం నిలబెట్టుకోవాలంటే పెద్ద సంఖ్యలో యాత్రికులు విజయవాడ నుంచి పవిత్ర మక్కా యాత్రకు బయలుదేరాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పవిత్ర మక్కా యాత్రకు వెళ్లిన వారు ఎదుర్కొన్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం సరిదిద్ది వారికి మంచి సౌకర్యాలను కల్పించనుందని హామి ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.
పవిత్ర మక్కా యాత్ర కు సిద్ధమైన యాత్రికులు హైదరాబాద్, బెంగుళూరు ప్రాంతాల నుండి ఎక్కువగా బయలుదేరుతున్నారని, కాని ఈఏడాది విజయవాడ నుంచి బయలుదేరే విధంగా ఇప్పటికే హజ్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశామని, అందరికి అవగాహన కల్పించామన్నారు. హజ్ యాత్రకు దరఖాస్తుకు మరొక్క రోజు మాత్రమే గడువు ఉందన్నారు. ఇప్పటికే 1900మందికి పైగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి ధరఖాస్తు చేసుకున్నారన్నారు. హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని సెంట్రల్ హజ్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందన్నారు. హజ్ కమిటీ డైరక్టర్ షెక్. అబ్దుల్ హుస్సేన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ సాధించి చూపించిందన్నారు. మ్యానిపెస్టోలో చెప్పిన విధంగా పవిత్ర మక్కా యాత్ర చేసిన హజ్ యాత్రికులకు రూ. లక్ష అందించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో హబిబుల్లా, మహమ్మద్ సాజి తదితరులు పాల్గొన్నారు.



## జీవీఎంసీ స్టాడింగ్ కమిటీ ఎన్నికల్లో స్తతా చాటిన కూటమి

### ఇప్పటికే మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాల కూటమి కైవసం




విశాఖపట్నం : విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి. బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

# 3వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష

● జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులపై మంత్రి చర్చ ● భూసేకరణ, అటవీ క్లియరెన్స్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచన ● నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి ఆదేశం ● కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సహకారం సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశా నిర్దేశం

అమరావతి: రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతి పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో 3 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గతంలో ఏప్రిల్ లో నిర్వహించిన 2 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు...రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతి పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో 3 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. గతంలో ఏప్రిల్ లో నిర్వహించిన 2 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు...
ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని నిర్ణీత కాల వ్యవధిలో జాతీయ రహదారులను పూర్తి చేయాలని అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. ఎన్డీయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో జాతీయ రహదారులకు సహకరిస్తున్న క్రమంలో, వాటిని అందిపుచ్చుకుని, సద్వినియోగం చేసుకునే దిశలో అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.. జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా , కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో) జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది. రెండవ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన పురోగతిపై అధికారులు మంత్రికి వివరించారు.
ప్రస్తుతంరాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టుల సంబంధించి ఇప్పటి వరకు మొత్తం 584 కి.మీ రోడ్ల భూసేకరణకు సంబంధించి 308 కి.మీ మేర భూసేకరణ పూర్తయ్యిందని తెలపడం జరిగింది. మిగిలిన భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తి చేసి, రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలు చాలావరకు పరిష్కరించబడ్డాయి. మిగిలిన ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. %చీఎ% ప్రాజెక్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సెక్రటరీ స్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించుకుని, రాబోయే రోజుల్లో ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, సీసీఎల్ఎ జయలక్ష్మీ, అడిషనల్ పీసీసీఎఫ్ రాహుల్ పాండ్, ప్రాంతీయ అధికారి హరికృష్ణ, (ఆర్ బీ) శాఖ ఈఎన్సీ వి. రామచంద్ర, ప్రాంతీయ అధికారి ఆర్ కే సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
రైల్వే ప్రాజెక్టులపై మంత్రి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష
2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యంతో, అధికార యంత్రాంగం పనిచేయాలని రైల్వే ఉన్నతాధికారులతో నిర్వహించిన 3 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులపై మంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో 2 వ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సాధించిన పురోగతిని మంత్రి సమీక్షించారు..రామాయపట్నం, మచిలీపట్నం, మూలాపేట పోర్టులకు రైల్వే లైన్ అనుసంధాన పనులను గడువులోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.. బేతంచెర్ల నంద్యాలలో రైల్వే సబ్ వే ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా రైల్వే అధికారులను ఆదేశించారు.. అనంతరం నడికుడి %-% శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన భూములను రైల్వే శాఖకు అందజేయాల్సిందిగా కోరారు. కోటిపల్లి %-% నర్సాపురం రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి సర్వే పనులను పూర్తి చేసి, భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. అమరావతి %-% ఎర్రుబాలెం నూతన రైల్వే మార్గం భూసమీకరణ అంశాలపై సీఆర్డీఏ అధికారులతో చర్చించి, తగిన చర్యలు చేపట్టాల్సిందిగా కోరడం జరిగింది...
అన్ని రైల్వే ప్రాజెక్టులకు అవసరమైన తాత్కాలికి మైనింగ్ పర్మిట్ లు జాతీయ రహదారులకు ఇచ్చిన తరహాలోనే మంజూరు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని మంత్రి కోరారు. రైల్వే అధికారులను భూసేకరణ కోర్టు వ్యాజ్యాలలో జాప్యం నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు..రాష్ట్రంలో మంజూరైన అన్ని రైల్వే మార్గాలకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. ఆయా జిల్లా కలెక్టర్లతో భూసేకరణ పురోగతిపై ప్రతీ నెలా సమీక్షించాల్సిందిగా ఆదేశించారు. మంజూరు కాబడిన రైల్వే వంతెన పనులకు లెవల్ క్లోజర్ సర్టిఫికెట్ లను వెంటనే జారీ చేయాల్సిందిగా సంబంధిత జిల్లా కలెక్టర్ లను ఆదేశించడానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.. రైల్వే వంతెన పనులకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాల్సిందిగా మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులను విద్యుత్ శాఖ అధికారులను కోరారు.. కోరాపుట్ కొత్త వలస రైల్వే లైన్ అటవీ అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది.
అమృత్ భారత్ లో మంజూరైన అన్ని రైల్వే స్టేషన్ లను ఈ సంవత్సరంలో పూర్తి చేయడానికి సంకల్పించారు.. నిర్మాణంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను 2026 డిసెంబర్ లోగా పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ బీ



శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, సౌత్ సెంట్రల్ రైల్వే సీఈ నాగభూషణం, ఈస్ట్ కోస్ట్ రైల్వే సీఈ శ్రీనివాస్, రైల్వే సేఫ్టీ ప్రాజెక్ట్స్ సీఈ, మనోజ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.,గ్రీన్ ఫీల్డ్ పోర్టుల రోడ్లు రైల్వే అనుసంధానంపై మంత్రి సమీక్ష మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు సంబంధించిన కనెక్టివిటీ రోడ్లను జాతీయ రహదారులతో త్వరితతగతిన అనుసంధానం చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. ఈ సమీక్షా సమావేశంలో భాగంగా రాష్ట్రంలో మారిటైమ్ బోర్డుకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పలు అంశాలపై మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులతో చర్చించడం జరిగింది.. రాష్ట్రంలోని పోర్టులతో నేషనల్ హైవేలు, రైల్వే లైన్లకు అనుసంధానంలో కొన్ని చోట్ల తలెత్తిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడం ద్వారా సీ పోర్టుల నిర్మాణం సకాంలో పూర్తికావడానికి తోడ్పాటందించినట్లువుతుందని ఈ సందర్భంగా మంత్రి అధికారులకు తెలియజేశారు.. మారిటైమ్ బోర్డు అధికారులు లేవనెత్తిన పలు పెండింగ్ అంశాలు, గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు రహదారుల అనుసంధానం వంటి సమస్యలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించి, వాటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట ఓడరేవులకు రైల్వే లైన్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.. గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు సంబంధించి పోర్టు రైల్వే సైడింగ్ కు సంబంధించి రైల్వే అధికారులతో చర్చించారు.. రామాయపట్నం పోర్టు రైల్వే సైడింగ్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయవల్సిందిగా మంత్రి రైల్వే అధికారులను ఆదేశించారు.. మచిలీపట్నం, పోర్టు కు సంబంధించిన పోర్టు సైడింగ్స్ యొక్క ఇంజనీరింగ్ స్కేల్డ్ ప్లాన్స్ అనుమతులు త్వరితగతిని ఇవ్వాలని రైల్వే అధికారులను మంత్రి ఆదేశించారు.. ఈ సమావేశంలో పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఆర్ యువరాజ్, మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, మారిటైం బోర్డు సీఈ జీవీ రాఘవరావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు, నియామకాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది. అలాగే, వెయిటింగ్లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ టీపీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది.అలాగే సాలూరు మున్సిపల్ కమిషనర్ గా టి.టి.రత్నకుమార్, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహాయ కమిషనర్ గా డి. కొండయ్యలను నియమించింది. కదిరి మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ బి ప్రహ్లాద్ ను కమలాపురం మున్సిపల్ కమిషనర్ పోస్టుకు బదిలీ చేస్తూ.. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దిశగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ను ఆదేశించారు.





# మేడిపండులా కాళేశ్వరం

## పిసి ఘోష్ కమిటీ నివేదికలో వాస్తవాలు
## అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు

**నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్ లైన్ తో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్ల పేరుతో కోటి ఎకరాల మాగానికి ఏకైక ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నిర్మాణానికి శ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. అయితే కాళేశ్వరం అవినీతి ఇంతా అంతా కాదని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే కాళేశ్వరం అవినీతిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే విచారణకు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిటీని ఏర్పాటు చేసింది. ఏడాది పాటు కాళేశ్వరం లో జరిగిన అవినీతిపై సాధ్యసాధ్యులను విచారించింది. మాజీ సీఎం కెసిఆర్ తో పాటు అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి టి. హరీష్ రావు లను కమిషన్ విచారించింది. అంతేగాక ఆ సమయంలో పనిచేసిన క్రింది స్థాయి అధికారుల నుండి పెద్ద స్థాయి అధికారుల వరకు విచారణ చేపట్టి, కొందరు బడా అధికారుల వద్ద నుండి కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఏడాది పాటు విచారణ అనంతరం 600కు పైగా పేజీల నివేదికను పిసి ఘోష్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందజేసింది.**

మెదడు కరిగించి, రక్తాన్ని రంగరించి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టానన్న కేసీఆర్ మాటలు మరోవిధంగా నిజమేనని తేలిపోయింది. ప్రాజెక్టు కట్టుడు నుంచి కూలుడు దాకా బాధ్యత అంతా కేసీఆర్దేనని.. తన బుర్రలో పుట్టిన ఆలోచనతో ఇష్టానికి నిర్ణయం తీసుకుని, తన ఇష్టం వచ్చినట్టు కాళేశ్వరం బ్యారేజీలు కట్టించారని అధికారికంగా స్పష్టమైంది. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రతి చిన్న అంశం కూడా కేసీఆర్ కనుసన్నల్లో, ఆయన ఇష్టానుసారమే జరిగిందని జస్టిస్ ఘోష్ కమిషన్ వెల్లడించింది. మెదడు కరిగించి, రక్తాన్ని రంగరించి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టానన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలు మరోవిధంగా నిజమేనని తేలిపోయింది. ప్రాజెక్టు కట్టుడు నుంచి కూలుడు దాకా బాధ్యత అంతా కేసీఆర్దేనని.. తన బుర్రలో పుట్టిన ఆలోచనతో ఇష్టానికి నిర్ణయం తీసుకుని, తన ఇష్టం వచ్చినట్టు కాళేశ్వరం బ్యారేజీలు కట్టించారని అధికారి కంగా స్పష్టమైంది. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవంటూ ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చడం మొదలు.. కాళేశ్వరం బ్యారేజీలు విఫలమవడం దాకా బాధ్యత అంతా కేసీఆర్దేనని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చిచెప్పింది. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రతి చిన్న అంశం కూడా కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగిందని నివేదిక స్పష్టం చేసింది. ఇది ఎంత అరాచకంగా ఉందంటే.. ప్రతిపాదించిన బ్యారేజీ పొడవు కన్నా నది వెడల్పు ఎక్కువగా ఉన్నట్టు నిర్మాణ సమయంలో గుర్తించి, అదనంగా ఒక బ్లాక్ నిర్మించారని బయటపెట్టింది. కట్టకూడని చోట మేడిగడ్డ బ్యారేజీ కట్టారని, రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదికను తొక్కిపెట్టి మరీ పనులు చేయించారని స్పష్టంగా వివరించింది. నిర్మాణ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు డిజైన్లలో, పనుల్లో ఇష్టానుసారం మార్పులు చేసి, అంచనాలను పెంచేశారనీ తేల్చిచెప్పింది.కేసీఆర్ కళ్లలో ఆనందం కోసం హరీశ్రావు, అధికారులు తానా అంటే తందానా అన్నట్టు వ్యవహరించారని.. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నీ చూస్తూ నిశ్శబ్ద నేరస్తుడిగా ఉండిపోయారని వ్యాఖ్యానించింది. బ్యారేజీల వైఫల్యానికి కారకులైన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. అధికారుల కమిటీ జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలోని ప్రధాన అంశాలను క్రోడీకరించి మంత్రివర్గానికి సమర్పించిన ప్రజెంటేషన్లో వెల్లడించింది. అందులోని పది కీలక అంశాలను పరిశీలిస్తే మేడిగడ్డ దగ్గర బ్యారేజీ నిర్మాణం కేవలం కేసీఆర్ మదిలో పుట్టిన ఆలోచన. దాన్ని ఇష్టానుసారం అమలుచేయడం, తానే ఇంజనీర్లా వ్యవహరించడం, ప్లానింగ్లో, నిర్మాణంలో లోపాలు, అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు విఫలమయ్యాయి. దీనికి ప్రత్యక్ష, పరోక్ష కారకుడు కేసీఆరే. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం ఏ మాత్రం శ్రేయస్కరం కాదన్న నిపుణుల కమిటీ సిఫారసును కేసీఆర్ కావాలనే పక్కనపెట్టేశారు. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) డీపీఆర్ను పరిశీలించక ముందే పనులు ప్రారంభించారు. నీటి లభ్యత ఉందనే సాకుతో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మొత్తం బ్యారేజీలను ప్రమాదంలోకి నెట్టేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా బ్యారేజీల నిర్మాణం జరగలేదు. ప్రాజెక్టు నిర్మాణ నిర్ణయం, బ్యారేజీలకు పరిపాలన అనుమతి నిర్ణయం కేసీఆర్ ఒక్కరిదే. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదంటూ మేడిగడ్డకు తరలింపులో సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం కాదు. ప్రాణహిత–చేవెళ్ల ఎత్తిపోతల పథకం లోని తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత ఉన్నా లేనట్టు కేసీఆర్ తప్పుడు ప్రచారం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత ఉందని కేంద్ర జలవనరుల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది.బ్యారేజీలు విఫలమవడానికి బ్యారేజీల్లో నీటి నిల్వ కూడా ఒక కారణం. కేసీఆర్ ఆదేశాలతోనే బ్యారేజీల్లో నిండుగా నీటిని నిల్వ చేశారు. నాటి ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రులు సొంత నిర్ణయాలు తీసుకుని వాటినే అధికారిక నిర్ణయాలుగా అమలు చేస్తుంటే... ఆర్థిక శాఖ మంత్రిగా అడ్డుకునే బాధ్యతను ఈటల రాజేందర్ నిర్వర్తించలేదు. రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతుందని తెలిసినా ఉదాసీనంగా వ్యవహరించారు. ఆయన నిశ్శబ్ద నేరస్తుడు. ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక నిర్ణయాలపై తనకు సమాచారం లేదని బాధ్యతారహితంగా కమిషన్ ముందు చెప్పారు. ఇక కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే మూడు బ్యారేజీల నిర్మాణం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ ఈటల తప్పుడు వాంగ్మూలం ఇచ్చారు.



### అక్రమానికి తెగబడిన ఇంజనీర్లు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాల్లో నాటి సీఎం కేసీఆర్ తీసుకున్న సొంత నిర్ణయాలన్నింటికీ అ?ధికారులు తందాన అన్నారు. ఈ అవకతవకల్లో సీనియర్ ఐఏఎస్ అ?ధికారుల పాత్రతోపాటు మొత్తం 18 మంది అధికారుల బాధ్యత ఉంది. వీరిలో సీఎస్గా పనిచేసిన ఎస్కే జోషి కూడా ఉన్నారు. ఆయన అప్పట్లో నీటిపారుదల శాఖకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కన్స్ట్రక్షన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్) చైర్మన్గా వ్యవహరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతోపాటు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారు.



### అంచనాలు పెంచి.. అనుచిత లబ్ధి..

ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకంగా భావించే గైడ్బండ్, ఫ్లడ్ బ్యాంక్ వంటి కీలక పనులను కూడా ప్రాజెక్టులో కాకుండా అదనపు పనులుగా విభజించారు. వీటిని నామినేషన్ పద్ధతిలో నిర్మాణ సంస్థలకు అప్పగించారు. 2017 డిసెంబరు 9వ తేదీన కేసీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించి, ఒప్పందంలో లేని అదనపు పనులను నేరుగా అప్పగించారు. కాంట్రాక్టర్కు అనుచిత లబ్ధి చేకూర్చేవిధంగా వ్యవహరించారు.

### కాంట్రాక్టు సంస్థల ద్రోహం

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోటుపాట్ల బాధ్యత కాంట్రాక్టు సంస్థలదే. కానీ సంస్థలు కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించాయి. భారీగా ఆర్థిక ప్రయోజనాలు పొందేందుకు ద్రోహానికి పాల్పడ్డాయి. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాక ముందే పూర్తయినట్టు.. పనులు పూర్తయినట్టు చెప్పి, సర్టిఫికెట్లు పొందాయి. అసంపూర్తిగా వదిలేసిన పనులు, లోపభూయిష్టంగా చేసిన పనులను ప్రభుత్వ నిబంధనలు, ఒప్పందం ప్రకారం నిర్మాణ సంస్థలే పూర్తిచేయాలి. లేనిపక్షంలో ప్రభుత్వమే పూర్తిచేసి ఆ వ్యయాన్ని సంస్థల నుంచి వసూలు చేయాలి. లోపభూయిష్టంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ బాధ్యత సంబంధిత కంపెనీలదే. డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామన్న ఎల్అండ్టీ వాంగ్మూలం ఆమోదయోగ్యం కాదు. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) రూపొందించిన డిజైన్లలో ఎల్అండ్టీ పాత్ర ఉందన్న విషయం ఈ–మెయిళ్లను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. పలు అంశాల్లో కాంట్రాక్టు సంస్థలు, అధికారులు కుమ్మక్కయ్యారన్నది స్పష్టంగా తెలుస్తోంది. రెండోసారి అడ్డగోలుగా అంచనాల పెంపునకు కారకులైన ఇంజనీర్లు, అనుమతించిన రాష్ట్రస్థాయి స్టాండింగ్ కమిటీ సభ్యుల నుంచి అదనపు మొత్తాన్ని వసూలుచేయాలి.

### అంతిమ లబ్ధిదారు తేలాలి

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం ప్రారంభంలో రూ. 38,500 కోట్లుగా ఉంది. నాటి సీఎం కేసీఆర్ లేఖ ఆధారంగా 2016లో 71,436 కోట్లకు పెంచారు. తర్వాత 2022 మార్చిలో రెండోసారి అంచనా వ్యయాన్ని 1,10,248 కోట్లకు పెంచారు. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారంటీపై కాళేశ్వరం కార్పొరేషన్ 87,449 కోట్లు రుణంగా తీసుకుంది. ఈ ప్రాజెక్టు అంతా ఆర్థిక అవకతవకలు, భారీగా నిబంధనల ఉల్లంఘన ఉన్నాయి. భారీగా ప్రజాధనం వృధా అయింది.కాంట్రాక్టు సంస్థలు సమర్పించిన బిల్లులు, ధరల సర్దుబాటుపై లోతైన విచారణ చేయాలి. బడ్జెటేతర అప్పులపై లోతుగా, నిశితంగా, నిష్పక్షపాతంగా అధ్యయనం చేయాలి. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు కోసం తెచ్చిన అప్పులపై ఆర్థికపరమైన విచారణ జరగాలి. ఈ వ్యవహారంలో అంతిమ లబ్ధిదారు ఎవరో తేలాలి.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, సాగునీటి శాఖ మంత్రి హరీశ్ రావు సొంతంగా తీసుకున్నారని, అది వారి వ్యక్తిగత నిర్ణయమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి లాంఛనంగా ఎటువంటి నిర్ణయం లేదని స్పష్టం చేసింది. బ్యారేజీల నిర్మాణానికి 2016 జూలై/ఆగస్టులో నిర్మాణ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ, వ్యాప్కోతో సంప్రదింపులు జరపకుండా 2016 అక్టోబరు 22న హైపవర్ కమిటీ నిర్ణయం పేరుతో బ్యారేజీల నిర్మాణ ప్రదేశాలను మార్చారని తెలిపింది. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణ ప్రతిపాదనను నిపుణుల కమిటీ నిర్ద్వంద్వంగా తిరస్కరించిందని, ప్రత్యామ్నాయంగా వేమనపల్లిని సూచించిందని, కేసీఆర్, హరీశ్ రావులు ఉద్దేశపూర్వకంగానే దానిని పట్టించుకోలేదని, పూర్తిగా పక్కనపడేశారని తప్పుబట్టింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదనేది సాకుగా చూపారని, కానీ, ఆ వాదనలో నిజాయితీ, చిత్తశుద్ధి కనిపించడం లేదని పేర్కొంది. మూడు బ్యారేజీల నిర్మాణానికి ప్రాథమికంగా పాలనపరమైన అనుమతులు తీసుకున్నారని, ఇందుకు జీవోలు 231, 232, 233 జారీ చేశారని, కానీ, వాటిని క్యాబినెట్ ముందు ఉంచలేదని, మంత్రివర్గ ఆమోదం తీసుకోలేదని, ఇది ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ.71,436 కోట్లని ప్రధాన మంత్రికి 21.2.2016న అప్పటి సీఎం రాసిన లేఖలో పేర్కొన్నారని, విచిత్రం ఏమిటంటే, అప్పటికి వ్యాప్కోస్ తుది డీపీఆర్ను ప్రభుత్వానికి సమర్పించలేదని తప్పుబట్టింది. అలాగే, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు ప్రదేశాన్ని తరలించవద్దన్న నిపుణుల కమిటీ సూచనను అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోలేదని, ఎటువంటి జవాబుదారీతనం లేకుండా అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారని, పాలన ప్రక్రియను తుంగలో తొక్కారని తప్పుబట్టింది. ఇక, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని ఆర్థికంగా సంరక్షించడంలో అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని నివేదిక తప్పుబట్టింది. ఆర్థిక జవాబుదారీతనం తన బాధ్యత కాదనుకున్నారని, ఆర్థిక శాఖ కూడా కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు లిమిటెడ్ (కేఐపీసీఎల్)లో భాగమైనా, దానిని పూర్తిగా ఆ సంస్థ మీదకే తోసేశారని స్పష్టం చేసింది.

### అంతా తానై వ్యవహరించిన కేసీఆర్



కాళేశ్వరం ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, కంప్లీషన్, ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ మాత్రమే కాదు.. ధరలు, కాంట్రాక్టుల సవరణల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత కేసీఆర్దేనని జస్టిస్ ఘోష్ కమిషన్ తేల్చింది. నిజానికి, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి జీవనాడి. కానీ, పాలనలో, ప్లానింగ్లో, సాంకేతిక, ఆర్థిక క్రమశిక్షణలో సుస్పష్ట నిర్లక్ష్యంతో భారీ ఎత్తున ప్రజా ధనం వృథా కావడానికి కారణమయ్యారు. బ్యారేజీలను నీటిని మళ్లించడానికే కట్టాలి. నిల్వ చేయడానికి కాదు. కానీ, బ్యారేజీల్లో నిత్యం నీటిని పూర్తి సామర్థ్యంతో నిల్వ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. బ్యారేజీలు విఫలం కావడానికి ఇది ప్రధాన కారణం.

### రెండుసార్లు అంచనాల సవరణ

బ్యారేజీల నిర్మాణం, నిర్వహణ టర్న్కీ పద్ధతిలో జరగాలని కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) సూచించగా.. గంపగుత్త (లంప్సమ్) పద్ధతిలో నిర్మాణ సంస్థలకు పనులు కట్టబెట్టారని నివేదిక తప్పుబట్టింది. ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచేశారని పేర్కొంది. తొలుత ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.38,500 కోట్లు కాగా.. ఆ తర్వాత దానిని రూ.71,436 కోట్లకుబీ చివరికి రూ.1,10,248.48 కోట్లకు పెంచేశారని పేర్కొంది. నిర్మాణ సంస్థలకు అనుచితంగా లబ్ధి చేకూర్చడానికి రెండు దఫాలుగా అంచనాలను



సవరించారని తప్పుపట్టింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ స్థలాలను మార్చారని, ఆ పేరిట బ్యారేజీల పొడవు, ఫ్లడ్ బ్యాంకులు, డిజైన్లలో మార్పులు చేశారని నివేదిక పేర్కొంది. వాటిని అడ్డం పెట్టుకుని ప్రాజెక్టు వ్యయాలను ఇబ్బడిముబ్బడిగా పెంచేశారని తప్పుబట్టింది. నిర్మాణ సంస్థలకు అనుచితంగా లబ్ధి చేకూర్చడానికి దురుద్దేశంతోనే ఈ నిర్ణయాలన్నీ తీసుకున్నారని, ప్రభుత్వ ఖజానా నుంచి నిధులను తప్పుదారి పట్టించారని తప్పుబట్టింది. మేడిగడ్డ నిర్మాణం పూర్తి కాకుండానే పూర్తయినట్లు నిర్మాణ సంస్థకు ధ్రువీకరణ పత్రం ఇచ్చారని, బ్యారేజీల్లో లోపాలు బయటపడినా.. లీకేజీలు కనిపించినా పట్టించుకోకుండా వీటిని జారీ చేయడాన్ని నివేదిక తప్పుబట్టింది. నిజానికి, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి జీవనాడి అని, కానీ, పాలనలో, ప్లానింగ్లో, సాంకేతిక, ఆర్థిక క్రమశిక్షణలో సుస్పష్ట నిర్లక్ష్యంతో భారీ ఎత్తున ప్రజా ధనం వృథా కావడానికి కారణమయ్యారని తప్పుబట్టింది. ఎవరికి వారు వ్యక్తిగత నిర్ణయాలకు తోడు రాజకీయ నాయకత్వం అనవసర జోక్యం ఇందుకు ప్రధాన కారణమని తప్పుబట్టింది.

### కమిషన్ ముందు తప్పుడు సాక్ష్యాలు

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టాలని తొలుత నిర్ణయం తీసుకున్నాకే.. ఆయా చోట్ల బ్యారేజీలు కట్టడానికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసే బాధ్యతను వ్యాప్కోకు అప్పగించారని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నిర్ధారించింది. వ్యాప్కోస్ నివేదిక ఆధారంగా బ్యారేజీలు కట్టామని కేసీఆర్, హరీశ్ రావు కమిషన్ ముందు తప్పుడు సాక్ష్యాలు ఇచ్చారని పేర్కొంది.

### బాధ్యులపై చర్యలు

బాధ్యులపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. కేసీఆర్, హరీష్ రావు ఆదేశాలతోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణాలు జరిగినట్టు కమిషన్ తెలిపింది. ఆర్థికశాఖ, అధికారుల లోపాలపైనా కమిషన్ ఫోకస్ పెట్టింది. ఇరిగేషన్ పంపిన అంచనాలకు.. గుడ్డిగా ఆమోదం తెలిపారని కమిషన్ నివేదికలో పేర్కొంది. ఆర్థిక శాఖ అయితే కనీస బాధ్యతలు కూడా నిర్వహించలేదని వివరించింది. అసెంబ్లీలో సర్కార్ పూర్తి నివేదికను ప్రవేశపెట్టనుంది.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181**

## నిబంధనలను పట్టించుకున్నవారే లేరు

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఇష్టారాజ్యంగా నిబంధనలను ఉల్లంఘించారు. పనులను టర్న్కీ పద్ధతిలో కేటాయించాలని సీడబ్ల్యూసీ చెప్పినా.. గంపగుత్తగా కాంట్రాక్టు సంస్థలకు అప్పగించారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ లక్ష్యాల కోసం ఏర్పడిందో ఆ లక్ష్యాల కోసం పనిచేయలేదు. కేవలం అప్పులు తేవడానికి, చెక్కులు ఇవ్వడానికే పరిమితమైంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ స్థలాల మార్పు, బ్యారేజీల పొడవు, ఫ్లడ్ బ్యాంకుల నిర్మాణం, డిజైన్ల మార్పులలో ఎలాంటి సహేతుకత కనిపించలేదు.. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లతోనే బ్యారేజీ నిర్మించామన్న కాంట్రాక్టు సంస్థ ఎల్ అండ్ టీ వాదన సరికాదు. ప్రతి దశలో డిజైన్లను ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ పరిశీలించింది. ఎల్ అండ్ టీ సొంత టెక్నాలజీతో కూడిన విభాగాలు పర్యవేక్షించాయి కూడా.బ్యారేజీల నిర్వహణ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) పనులు చేయనేలేదు. అసలు దీనికి సంబంధించి మ్యానువల్ కూడా రూపొందించలేదు. బ్యారేజీల్లో నీటిని ఖాళీ చేసి నిర్వహణ పనులు చేయాలని నిర్మాణ సంస్థలు కోరినా అధికారులు పట్టించుకోలేదు. రాష్ట్ర జలాశయాల భద్రత సంస్థ తన బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమైంది.



# జూలై ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయిన గిల్, స్టోక్స్, ముల్డర్




జూలై నెలకు గాను ప్లేయర్ ఆఫ్ది మంత్ అవార్డుకు నామినేట్ అయిన ఆటగాళ్ల జాబితాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా ప్రకటించింది. పరుషుల విభాగంలో ముగ్గురు ఆటగాళ్లను ఐసీసీ షార్టిస్ట్ చేసింది. ఇందులో ఇద్దరి ఆటగాళ్లు ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ నుంచి ఎంపికైనవారే. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుబ్మన్ గిల్, ఇంగ్లండ్ బెన్ స్టోక్స్ ఉన్నారు. వీరిద్దరితో పాటు దక్షిణాఫ్రికా ఆల్రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు.

**అదరగొట్టిన గిల్..**

ఇంగ్లండ్ గడ్డపై గత నెలలో శుబ్మన్ గిల్ పరుగులు వరద పారించాడు. గిల్ కెప్టెన్గా తన తొలి టెస్టు సిరీస్లోనే అదరగొట్టాడు. 25 ఏళ్ల ఈ పంజాబీ క్రికెటర్ ఐదు మ్యాచ్లలో 75.40 సగటుతో 754 పరుగులు చేశాడు. గత నెలలో ఎడ్జ్బాస్టన్లో జరిగిన రెండో టెస్టులో గిల్(261) ఏకంగా డబుల్ సెంచరీతో చెలరేగాడు. అదే మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్లో 161 పరుగులు చేశాడు.ఒక మ్యాచ్లో అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్గా గిల్(430) నిలిచాడు. అంతేకాకుండా ఒక ఒక టెస్టు సిరీస్లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ప్లేయర్గా గిల్ రికార్డు నెలకొల్పాడు. శుబ్మన్ తన అద్భుతప్రదర్శనలతో ప్లేయర్గా ఆఫ్ది సిరీస్గా నిలిచాడు. ఈ క్రమంలోనే గిల్ను ప్లేయర్ ఆఫ్ది మంత్ అవార్డుకు ఐసీసీ నామెనేట్ చేసింది.

**స్టోక్స్ ఆల్రౌండ్షో..**

మరోవైపు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఆల్రౌండ్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్లో నాలుగు మ్యాచ్లు ఆడిన స్టోక్స్.. 43.43 సగటుతో 304 పరుగులు చేశాడు. అంతేకాకుండా 17 వికెట్లు పడగొట్టాడు. అయితే ఆఖరి టెస్టుకు గాయం కారణంగా స్టోక్స్ దూరమయ్యాడు. అదేవిధంగా దక్షిణాఫ్రికా ఆల్రౌండర్ వియాన్ ముల్డర్.. జింబాబ్వేతో జరిగిన టెస్టు సిరీస్లో సంచలన ప్రదర్శన కనబరిచాడు. రెండో టెస్టులో ముల్డర్ (367 నాటౌట్) ఏకంగా ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. వీరిముగ్గరిలో ఎవరిని ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరిస్తుందో త్వరలోనే తెలియనుంది.

# సిరాజ్ శిఖరాగ్రానికి ప్రయాణం ,పర్యాటన విజయాలు, ఆదాయం, భవిష్యత్‌పై ఆసక్తి




గత మూడు రోజులుగా సిరాజ్ పేరు మార్మోగిపోతోంది. టీమిండియా క్రికెట్ ఫ్యాన్స్ అతడిని పొగడ్తలతో ముంచెత్తున్నారు. ఏమాత్రం విజయావకాశాలు లేని పరిస్థితిలో జట్టును గెలిచిపించి ఈ హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ పతాక శీర్షికలకు ఎక్కాడు. పదునైన బంతులతో ప్రత్యర్థుల పనిపట్టి టీమిండియాకు చిరస్మరణీయమైన విజయాన్ని అందించడంలో కీరోల్ పోషించిన సిరాజ్కు అన్నివైపుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ఇంగ్లీషు గడ్డపై సత్తా చాటి తానేంటో మరోసారి రుజువు చేసి.. భళా అనిపించుకున్నాడు. ఈ నేపథ్యంలో సిరాజ్ సంబంధించిన అన్ని అంశాలు మళ్లీ వార్తల్లోకి ఎక్కాయి. అతడి సంపాదన గురించి కూడా.

**గ్రేడ్‌ఆ ప్లేయర్ :** టీమిండియా టాప్ బౌలర్లలో ఒకడైన మహ్మద్ సిరాజ్ ప్రస్తుతం బీసీసీఐ కాంట్రాక్టో గ్రేడ్ %ూ% ప్లేయర్గా ఉన్నాడు. దీనికి ప్రకారం అతడికి 5 కోట్ల రూపాలయం వార్షిక వేతనం అందుతుంది. రిటైనర్తో పాటు, అతడు ఆడే ప్రతి మ్యాచ్కు ఫీజు కూడా దక్కుతుంది. టెస్టుకు రూ.15 లక్షలు, వన్డేకి రూ. 6 లక్షలు టి20కి రూ.3 లక్షల చొప్పున మ్యాచ్ ఫీజు లభిస్తుంది. దీంతో పాటు అదనంగా బోనస్ కూడా అందుకోబోతున్నాడు. ఎందుకంటే బాగా ఆడిన ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు బీసీసీఐ బోనస్ ఇస్తోంది. ఉదాహరణకు 5 వికెట్ల తీసిన ఆటగాడికి 5 లక్షలు రూపాయలు బోనస్గా అందజేస్తుంది. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్లో సిరాజ్ మియా రెండు సార్లు ఐదు వికెట్ల పదర్శన నమోదు చేశాడు.

**ఐపీఎల్తో అదుర్స్ :** నిలకడగా ఆడుతున్న ఆటగాళ్లను బీసీసీఐ భారీగానే జీతాలు ఇస్తోంది. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ద్వారా మరింత సంపాదిస్తున్నారు టీమిండియా ప్లేయర్స్. ఐపీఎల్ మెగా వేలంలో సిరాజ్ భారీ ధర పలికాడు. తాజా సీజన్లో సిరాజ్ను గుజరాత్ టైటాన్స్ జట్టు రూ. 12.25 కోట్లకు దక్కించుకుంది. ఈ మొత్తం అతడి వార్షిక బీసీసీఐ జీతం (%దీజజ× ఖ్రీఖతీఎ%) కంటే రెట్టింపు కావడం గమనార్హం.

**'బ్రాండ్‌ఆ బాజా :** ఆటతో వచ్చే ఆదాయంతో పాటు వాణిజ్య ఒప్పందాల ద్వారా కూడా సిరాజ్ సంపాదిస్తున్నాడు. మై 11 సర్కిల్, థంబ్స్ అప్, కాయిన్ స్విచ్ కుబేర్, ఎజీ క్రికెట్, నిప్పన్ పెయింట్స్, మై ఫిట్నెస్ వంటి హై-ప్రొఫైల్ బ్రాండ్లకు ప్రచారం చేస్తూ బాగానే ఆర్జిస్తున్నాడు. ఈ మధ్య కాలంలోనే హైదరాబాద్లో రెస్టరెంట్ కూడా ప్రారంభించాడు.

**నికర విలువ:** 2019 నుంచి మూడు ఫార్మాట్లలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన సిరాజ్ విజయవంతమైన కెరీర్ను నిర్మించుకున్నాడు. నిలకడగా ఆడుతూ టీమ్లో టాప్ ప్లేయర్గా ఎదిగాడు. వివిధ మీడియా నివేదికల ప్రకారం.. అతడి మొత్తం నికర ఆస్తుల విలువ దాదాపు రూ. 57 కోట్లుగా అంచనా. ఇందులో బీసీసీఐ, ఐపీఎల్, బ్రాండ్ ఎండార్స్మెంట్స్, పెట్టుబడుల నుండి వచ్చే ఆదాయాలు కూడా ఉన్నాయి. కిందిస్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చిన మన హైద్రాబాదీ పేస్ బౌలర్ మరింత ఎత్తుకు ఎదగాలని మనసారా కోరుకుందాం.

**మళ్లీ ఎప్పుడు?**

ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్లో రాణించి స్వదేశానికి పయమైన మహ్మద్ సిరాజ్.. మళ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతాడనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. సెప్టెంబర్లో జరిగే టి20 ఆసియా కప్ 2025లో అతడు ఆడకపోవచ్చని వార్తలు వస్తున్నాయి. బుమ్రాతో పాటు సిరాజ్కు కూడా ఈ టోర్నమెంట్ నుంచి విశ్రాంతి కల్పిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. చూడాలి మరి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో!

# ఐఎస్ఎల్ అని శ్చితిపై బెంగళూరు ఎఫ్సీ కదలిక, ఆటగాళ్ల వేతనాలు నిలిపివేత, రేపు కీలక సమావేశం



బెంగళూరు: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) ఫుట్బాల్ టోర్నీలో భాగమైన ఫ్రాంచైజీ బెంగళూరు ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ) తమ ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి వేతనాలు నిలిపివేసింది. ఈ సీజన్ ఐఎస్ఎల్పై అనిశ్చితి నెలకొనడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు బెంగళూరు యాజమాన్యం వెల్లడించింది. 'భారత్లో ఒక ఫుట్బాల్ క్లబ్ను నడపడం, కొనసాగించడం కత్తిమీద సాములాంటింది. అయినా సరే మేము ఎన్నో కష్టనష్టాలను దాటి ప్రతీ సీజన్లో పాల్గొన్నాం. అయితే ప్రస్తుత సీజన్ విషయమైన తొలగని అనిశ్చితి, లీగ్ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వల్లే వేతనాలను నిలిపివేస్తున్నాం. ప్రస్తుతం ఇది తప్ప మాకు వేరే మార్గం లేదు. మా ఆటగాళ్ళు, సిబ్బంది... వారి కుటుంబాల శ్రేయస్సు మాకు చాలా ముఖ్యమైనది. కానీ ఏం చేస్తాం... ఏదైనా పరిష్కారం వచ్చాకే మా టీమ్ కార్యకలాపాలు యథావిధిగా ఎప్పట్లాగే మొదలుపెడతాం' అని 2018-19 ఐఎస్ఎల్ సీజన్ విజేత బెంగళూరు క్లబ్ పేర్కొంది. అయితే తమ క్లబ్ చేపట్టిన క్రీడాభివృద్ధి కార్యకలాపాలకు ఎలాంటి ధోకా ఉండదని ప్రకటించింది. యూత్, పురుషులు, మహిళల జట్ల శిబిరాలు ఎప్పట్లాగే కొనసాగుతాయని పేర్కొంది.

**ఏం జరిగిందంటే...**

ఐఎస్ఎల్ నిర్వాహక సంస్థ ఫుట్బాల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ లిమిటెడ్ (ఎఫ్ఎస్డీఎల్) 2010లో అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్)తో 15 ఏళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. ఈ గడువు గతేడాది డిసెంబర్ 18వ తేదీతోనే ముగిసింది. దీనిపై తదుపరి ఒప్పందంగానీ, గడువు పొడిగింపుపై గానీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో జూలైలోనే ఎఫ్ఎస్డీఎల్ 2025-6 సీజన్ నిర్వహణను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఈ సీజన్ ఐఎస్ఎల్పై అనిశ్చితి నెలకొంది.

ఈ నేపథ్యంలో బెంగళూరు, జంషెడ్పూర్, గోవా, హైదరాబాద్, కేరళ బ్లాస్టర్స్, నార్త్ఈస్ట్ యునైటెడ్, ఒడిశా, పంజాబ్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ)లు ఏఐఎఫ్ఎఫ్ తక్షణ జోక్యం కోరుతూ లేఖ రాశాయి. ముంబై, చెన్నైయిన్ సహా బెంగాల్కు చెందిన మోహన్ బగన్ సూపర్ జెయింట్, ఈస్ట్ బెంగాల్, మొహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్లు లేఖలో సంతకం చేయలేదు. ఇటీవల ఏఐఎఫ్ఎఫ్ చీఫ్ కళ్యాణ్ చౌబే మాట్లాడుతూ ఈ సీజన్ ఐఎస్ఎల్ జరిపేందుకు భరోసా ఇచ్చారు.

**రేపు క్లబ్ సీఈఓలతో సమావేశం :** ఐఎస్ఎల్ ఫ్రాంచైజీలతో ఏఐఎఫ్ఎఫ్ భేటీ కావాలని నిర్ణయించింది. 8 ఫ్రాంచైజీలకు చెందిన సీఈఓలతో భారత ఫుట్బాల్ సమాఖ్య ఉన్నతాధికారులు రేపు ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సీజన్ ఐఎస్ఎల్ నిలిపివేత తదితర పరిణామాలపై ఏఐఎఫ్ఎఫ్ చర్చించనున్నట్లు తెలిసింది. గతంలో సుప్రీమ్ కోర్టు మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ (ఎమ్ఆర్ఏ)పై తుది తీర్పు వచ్చే వరకు కొత్త షరతులపై సంప్రదింపులు జరపరాదని ఆదేశించింది.

# మాంచెస్టర్ యునైటెడ్ ఆర్థిక ఒడిదుడుకులు మధ్య సెస్కో కోసం భారీ ఖర్చు

## ఆశలు, ఆందోళనలు సమపాళ్లలో



ఉద్యోగుల తొలగింపు లేదా సిబ్బందికి ఉచిత భోజనాలు రద్దు చేయబడినా, మాంచెస్టర్ యునైటెడ్ ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన వార్తలు సానుకూలంగా లేవు.వచ్చే సీజన్ కోసం వారి దాడికి ˇ200 మిలియన్ల పునరుద్ధరణ సమయంలో, లీప్జిగ్ స్ట్రైకర్ బెంజమిన్ సెస్కో కోసం వారు ఎలా నిధులు సమకూర్చుకోగలరో అని అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.వారి వేసవి బదిలీలకు లోపలికి మరియు వెలుపల కొంత తెలివిగా నిధులు సమకూర్చడంలో సమాధానం ఉంది - మరియు వారి మరణానికి సంబంధించిన కొన్ని నివేదికలు చాలా అతిశయోక్తిగా ఉన్నాయి."మాంచెస్టర్ యునైటెడ్ తుమ్మితే, ఫుట్బాల్కు జలుబు చేస్తుంది" అని ఫుట్బాల్ ఫైనాన్స్ నిపుణుడు కీరన్ మాగ్వైర్ %దీదీజ% స్పోర్ట్తో అన్నారు."ఇది ఇంగ్లీష్ ఫుట్బాల్లో అతిపెద్ద బ్రాండ్. తొలగింపులు తీవ్రంగా కనిపిస్తున్నాయి, కానీ అది ఇనియోస్ వ్యాపార నమూనా, వారు ఇతర కంపెనీలలో అలా చేశారు. ఇది ఫుట్బాల్లో పని చేస్తుందో లేదో, మనం వేచి చూడాలి."ఈ సంవత్సరం ప్రారంభంలో సహ యజమాని సర్ జిమ్ రాట్క్లిఫ్ మాట్లాడుతూ, భారీ ఖర్చు తగ్గింపు చర్యలు లేకుండా క్రిస్మస్ నాటికి క్లబ్ నష్టపోయే అవకాశం ఉందని చెప్పినప్పటికీ, సెస్కోపై ఒప్పందం కుదుర్చుకోవడం ఎలా సాధ్యమో యునైటెడ్ వర్గాలు బిబిసి చీఫ్ ఫుట్బాల్ న్యూస్ రిపోర్టర్ సైమన్ స్టోన్కు వివరించాయి.వోల్వ్స్ మరియు బ్రెంట్ఫోర్డ్ నుండి వరుసగా మాథ్యూస్ కున్హా మరియు బ్రయాన్ ఎంబెమోలకు ఈ వేసవిలో జరిగే ఒప్పందాల కోసం చెల్లింపు ఏర్పాట్లు, మొత్తం ˇ130 మిలియన్లు, అనుకూలమైన రీతిలో ఏర్పాటు చేయబడ్డాయి.సెస్కో కోసం ఏదైనా ఒప్పందం కూడా అదేవిధంగా ఏర్పాటు చేయబడే అవకాశం ఉంది, ఆటగాడి ఒప్పందం అంతటా చెల్లింపు విస్తరించి ఉంటుంది.అదనంగా, మార్కస్ రాష్ఫోర్డ్ వారానికి ˇ325,000 జీతం మొత్తం బార్సిలోనాకు అతని రుణ తరలింపు ద్వారా కవర్ చేయబడుతోంది మరియు జాడాన్ సాంచోపై సంతకం చేయడానికి బ్లూస్ ఒప్పందం నుండి వైదొలిగిన తర్వాత మాంచెస్టర్ యునైటెడ్ చెల్సియా నుండి ˇ5 మిలియన్లను అందుకుంది.మాంచెస్టర్ యునైటెడ్ కూడా ఆంథోనీ ఎలాంగా, అల్వారో కారెరాస్ మరియు మాక్సీ ఓయెడెలె పాల్గొన్న అమ్మకాల నిబంధనలలో భాగంగా ˇ15 మిలియన్లకు పైగా చెల్లింపులను అందుకుంది.వారు గత వేసవిలో అకాడమీ ఉత్పత్తులను మాసన్ గ్రీన్వుడ్ మరియు స్కాట్ మెక్టొమినేలను కూడా విక్రయించారు మరియు ఈ విండో ముగిసేలోపు అలెజాండ్రో గార్నాచోతో సహా అనేక ఇతర అవాంఛిత లేదా ఇష్టపడని ఆటగాళ్లను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.వారి సంతకాలు ˇ200 మిలియన్లకు వచ్చినప్పటికీ, అది సంవత్సరానికి ˇ40 మిలియన్లు మరియు వారు బాంబ్ స్క్వాడ్లో ఆటగాళ్లను అమ్మడం ద్వారా దాన్ని తిరిగి పొందుతారు" అని మాగ్వైర్ చెప్పారు.గత సీజన్లో యూరోపా లీగ్ ఫైనల్కు చేరుకోవడం ద్వారా డబ్బును సేకరించిన యునైటెడ్, మరియు గత సీజన్లో ప్రీమియర్ లీగ్ యుగంలో అత్యల్ప ముగింపుతో సహా మైదానంలో వారి ఇబ్బందులు ఉన్నప్పటికీ - వాణిజ్యపరంగా గొప్పగా ఉంది. జూన్లో, క్లబ్ ˇ180ఎˇ190ఎ వార్షిక ప్రధాన లాభ అంచనాను వెల్లడించింది, ఇది మునుపటి అంచనా ˇ145ఎˇ160ఎ. సెస్కో కోసం యునైటెడ్ బిడ్ ˇ73.8 మిలియన్లకు పెరగవచ్చు, కానీ 65.2 మిలియన్ల హామీ చెల్లింపుతో సహా. 22 ఏళ్ల స్లోవేనియన్కు వారు చెల్లించేది ఇదే అయితే, ఈ వేసవిలో వారి మొత్తం బదిలీ ఖర్చు ˇ180 మిలియన్లకు చేరుకుంటుంది, ఇది ప్రీమియర్ లీగ్లో లివర్పూల్ మరియు చెల్సియా తర్వాత బాహ్యంగా మూడవ అత్యధికం.కొన్ని నెలల క్రితం ప్రచురించబడిన కొన్ని భయానక కథనాలు బహుశా కొంచెం అతిశయోక్తిగా ఉండవచ్చు" అని మాగ్వైర్ %దీదీజ% స్పోర్ట్తో అన్నారు.మ్యాన్ యునివర్సిటీ వారు కోరుకున్నంత వ్యాపారంలో విజయవంతం కాలేదు, కానీ వారు ఇప్పటికీ జయవంతమవుతున్నారు. ఉదాహరణకు వారి వేతన బిల్లు వారి ఆదాయంలో సగం, ఇది ప్రీమియర్ లీగ్ ప్రమాణాల ప్రకారం చాలా మంచిది.ఈ సంవత్సరం యునైటెడ్ నగదు అయిపోవడానికి దగ్గరగా వచ్చిందని రాట్క్లిఫ్ చెప్పిన తర్వాత ఇదంతా జరిగింది."మేము మార్పు ప్రక్రియలో ఉన్నాము మరియు ఇది అసౌకర్య కాలం మరియు అంతరాయం కలిగించే కాలం మరియు అభిమానుల పట్ల నాకు సానుభూతి ఉంది" అని అతను దీదీజకి చెప్పాడు.'మ్యాన్ యునివర్సిటీ లివర్పూల్ లేదా చెల్సియా అంత మంచి స్థితిలో లేదు ఖర్చులు పెరిగాయని మరియు క్లబ్ ఏడు సీజన్లలో సంపాదించిన దానికంటే ఎక్కువ ఖర్చు చేస్తోందని రాట్క్లిఫ్ అన్నారు."మీరు సంపాదించిన దానికంటే ఎక్కువ ఖర్చు చేస్తే చివరికి అది నాశనానికి దారి తీస్తుంది" అని అతను చెప్పాడు.అయితే, ఈ బదిలీ విండోలో ఆటగాళ్ల కోసం యునైటెడ్ ఖర్చు చేయాలని చూస్తుందని కూడా అతను చెప్పాడు.

**"మీరు డబ్బును ఎక్కడ ఖర్చు చేయాలనుకుంటున్నారు? క్లబ్ నిర్వహణకు ఖర్చు చేయాలనుకుంటున్నారా లేదా జట్టుకు ఖర్చు చేయాలనుకుంటున్నారా?**

"మేము చేయాలనుకుంటున్నది ఏమిటంటే, ఉచిత భోజనాల కోసం ఖర్చు చేయడం కంటే, వీలైతే ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో పెట్టుబడి పెట్టడం.అయితే, ఓల్డ్ ట్రాఫోర్డ్లో విషయాలు పూర్తిగా ఆశాజనకంగా లేవు సెస్కో సంతకం చేస్తే, మేనేజర్ రూబెన్ అమోరిమ్ తన జట్టుకు మరిన్ని బలగాలను సమకూర్చుకోవడానికి ముందుగా అమ్మవలసి ఉంటుంది.2023-24 ఆర్థిక సంవత్సరంలో క్లబ్ ˇ131 మిలియన్లను కోల్పోయింది. మరియు దానిలో కొంత భాగం వడ్డీ మరియు ఇనియోస్ టేకోవర్ ఖర్చులు, ఇది %ూూ=%లో లెక్కించబడదు, ఇది ఇప్పటికీ అనారోగ్యంతో ఉన్న క్లబ్కు చిహ్నం కాదు.మాన్ యుటిడి లివర్పూల్ మరియు చెల్సియా ఖర్చు చేసినట్లుగా ఖర్చు చేయలేము" అని మాగ్వైర్ అన్నారు ఉన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ హాకీ జట్టు ఎంపిక



ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్లో భారత్కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ స్కేటర్లు పతకాల పంట పండించారు. దక్షిణ కొరియా వేదికగా ఇటీవల ముగిసిన ఈ టోర్నీలో... తెలంగాణ స్కేటర్లు గ్రూప్ స్వర్ణం సహా మొత్తంగా.... 16 పతకాలు సాధించారు. ఇందులో 9 స్వర్ణాలు, 6 రజతాలు, ఒక కాంస్యం ఉన్నాయి. గత రెండేళ్లుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల్లో రాణిస్తున్న యువ స్కేటర్లు... 20వ ఆసియా చాంపియన్షిప్లో పతకాలతో మెరిశారు. శ్రియ మురళి, తేజేశ్ మూడేసి పతకాలు కైవసం చేసుకోగా... అనుపోజు కాంతిశ్రీ, రెండు పతకాలు ఖాతాలో వేసుకుంది. ఆకాంక్ష, జూహిత్, జయేశ్ పటేల్, రక్షిత్ మురళి, సంచిత్ చౌదరీ, ప్రతీక్, సౌరవ్ సింగ్ సీనియర్ విభాగంలో వ్యక్తిగత పతకాలు సాధించారు. జూనియర్ విభాగంలో కావ్యశ్రీ రజత పతకం నెగ్గింది. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు నెగ్గిన యువ స్కేటర్లను కోచ్ అనూప్ కుమార్ యామ ప్రత్యేకంగా అభినందించాడు.

# ఆసియా ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ స్కేటర్ల విజయ పరంపర



ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్లో భారత్కు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ స్కేటర్లు పతకాల పంట పండించారు. దక్షిణ కొరియా వేదికగా ఇటీవల ముగిసిన ఈ టోర్నీలో... తెలంగాణ స్కేటర్లు గ్రూప్ స్వర్ణం సహా మొత్తంగా.... 16 పతకాలు సాధించారు. ఇందులో 9 స్వర్ణాలు, 6 రజతాలు, ఒక కాంస్యం ఉన్నాయి. గత రెండేళ్లుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల్లో రాణిస్తున్న యువ స్కేటర్లు... 20వ ఆసియా చాంపియన్షిప్లో పతకాలతో మెరిశారు. : 0:27

శ్రియ మురళి, తేజేశ్ మూడేసి పతకాలు కైవసం చేసుకోగా... అనుపోజు కాంతిశ్రీ, రెండు పతకాలు ఖాతాలో వేసుకుంది. ఆకాంక్ష, జూహిత్, జయేశ్ పటేల్, రక్షిత్ మురళి, సంచిత్ చౌదరీ, ప్రతీక్, సౌరవ్ సింగ్ సీనియర్ విభాగంలో వ్యక్తిగత పతకాలు సాధించారు. జూనియర్ విభాగంలో కావ్యశ్రీ రజత పతకం నెగ్గింది. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు నెగ్గిన యువ స్కేటర్లను కోచ్ అనూప్ కుమార్ యామ ప్రత్యేకంగా అభినందించాడు.

భారత్ తరఫున రోలర్ స్కేటింగ్ ప్రపంచ చాంపియన్షిప్ స్వర్ణ పతకం సాధించిన ఏకైక స్కేటర్ అయిన అనూప్ దిశానిర్దేశంలో రాష్ట్ర యువ స్కేటర్లు పతకాలతో సత్తాచాటారని తెలంగాణ రోలర్ స్కేటింగ్ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది.

# పారిస్ పతకం తర్వాతే నాజీవితం మారిపోయింది

## రెజ్లర్ అమన్ సెహ్రావత్



లక్నో: గత ఏడాది పారిస్ ఒలింపిక్స్లో సాధించిన కాంస్య పతకం తన జీవితాన్ని సమూలంగా మార్చివేసిందని భారత యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్ అన్నాడు. అదే సమయంలో నిలకడగా రాణించాలనే బాధ్యతను పెంచిందని వెల్లడించాడు. ఒకప్పుడు ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న అమన్... ఒలింపిక్స్లో పతకం నెగ్గిన అనంతరం డబ్బుకు కొదవ లేకుండా పోయిందని అన్నాడు. పురుషుల 57 కేజీల విభాగంలో ప్రపంచ చాంపియన్షిప్ ట్రయల్స్లో విజయం సాధించిన అనంతరం అమన్ తన సాధన తీరును వివరించాడు. విశ్వక్రీడల్లో కాంస్య పతకం గెలిచిన విషయాన్ని మరిచి ప్రపంచ చాంపియన్షిప్, లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్లో పసిడి పతకమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు పేర్కొన్నాడు. పారిస్ పతకంతో అమన్ జీవితంలో వచ్చిన మార్పుల వివరాలు అతడి మాటల్లోనే...

**విదేశీ టోర్నీల్లో పాల్గొంటా...**

ఒలింపిక్స్ తర్వాత విదేశాల్లో శిక్షణ పొందాలని అనుకున్నా... కానీ మనం కోరుకున్నవన్నీ జరగవు కదా. అదే సమయంలో గాయం కావడంతో ఇక ఆ ప్రయత్నాలు విరమించుకున్నా. పారిస్ ఒలింపిక్స్ పతకం నా భుజాలపై అదనపు భారాన్ని మోపింది. ఒకవేళ నేను పరాజయం పాలైతే... పారిస్ పతకంతో వచ్చిన కీర్తి నన్ను చెడగొట్టిందనే విమర్శలు వస్తాయనే ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి.

ఇటీవల పాల్గొన్న రెండు టోర్నీలో ఒక దాంట్లో పతకం సాధించా మరో దాంట్లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయా. దాదాపు ఏడాది తర్వాత బరిలోకి దిగడం కూడా అందుకు ఒక కారణం. అయినా నా కోచ్లు నమ్మకాన్ని కోల్పోవద్దని సూచించారు. మరింత కఠోర సాధన చేస్తున్నా. విదేశీ రెజ్లర్లను పడగొట్టడం అంత తేలికైన పనేం కాదు. ఆ అంశంపై దృష్టి సారించా.

వచ్చే నెలలో క్రొయేషియా రాజధాని జాగ్రెబ్లో జరగనున్న ప్రపంచ చాంపియన్షిప్కు సన్నద్ధమవుతున్నా. ప్రస్తుతం ఫిట్గా ఉన్నా. అయితే బలమైన ప్రత్యర్థులతో తలపడాలంటే... విదేశాలకు వెళ్లక తప్పదు. రష్యా, అమెరికాలో జరిగే టోర్నమెంట్లలో పాల్గొని మరింత రాటుదేలాలని భావిస్తున్నా.

**శ్రమకు దక్కిన ఫలితమిది :** విశ్వక్రీడల్లో పతకం సాధించిన తర్వాత నా జీవితం 90 శాతం మారిపోయింది. అంతకుముందు నన్ను ఎవరూ గుర్తించేవారు కాదు. కనీసం మా పక్క వీధిలో వారికి కూడా నేనెవరో తెలియదు. కానీ ఇప్పుడు పరిస్థితి అలా లేదు. పారిస్ ప్రదర్శనతో ప్రతి ఒక్కరూ నన్ను గుర్తిస్తున్నారు, గౌరవిస్తున్నారు. అవన్నీ చూస్తుంటే... నేను దేశం కోసం ఏదో సాధించాననే సంతృప్తి కలుగుతోంది. అయితే అది ఒక్క రోజులో సాధ్యమైంది కాదు. ఏళ్ల తరబడి పడ్డ కష్టానికి దక్కిన ఫలితమది. పారిస్ ఒలింపిక్స్కు ముందు పతకం సాధిస్తానని అసలు ఊహించలేదు. ఆ సమయంలో భారత మహిళా రెజ్లర్లపై ఎక్కువ అంచనాలు ఉన్నాయి. భగవంతుడి దయతో నేను పతకం సాధించగలిగా. అయితే ఇక్కడితో అయిపోలేదు. ఇప్పుడు నాపై అంచనాలు ఎక్కువయ్యాయి. ఎలాంటి ఒత్తిడి లేని సమయంలో కాంస్యం గెలిచిన నేను... ఇప్పుడు స్వర్ణం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. పారిస్లో సాధించిన కాంస్య పతకాన్ని నా మనసులో నుంచి తీసేసి తిరిగి కఠోర సాధనపై దృష్టి పెట్టాను.

**కష్టనష్టాలకు ఓర్చి :** ఒకప్పుడు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఎవరూ లేరు అనుకున్న సమయంలో బంధువుల అండతో సాధన కొనసాగించా. సోదరి గురించి ఎక్కువగా ఆలోచించేవాడిని... ఒక అన్నగా తన బాగోగులు ఎలా చూసుకోవాలని మదన పడుతుండే వాడిని. ఇప్పుడా చింత లేదు. ఆమె బంగారు భవిష్యత్తుకు కావాల్సినంత సాధించా. ఇప్పుడిక ప్రశాంతంగా ప్రాక్టీస్పై దృష్టి సారించొచ్చు. అయితే విజయాన్ని తలకెక్కించుకొని గతాన్ని మర్చిపోయే వ్యక్తిని కాదు నేను. అప్పటికి ఇప్పటికీ నాలో పెద్దగా మార్పు ఏమీ రాలేదు.

కాకపోతే నిర్ణయాలు తీసుకునే విషయంలో ఇప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నా. ఎందుకంటే ఒలింపిక్ పతక విజేతగా ఇప్పుడు అందరి దృష్టి నాపై ఉంటుంది కాబట్టి జాగరుకత అవసరం. ఒలింపిక్స్ అనంతరం చాన్నాళ్ల వరకు ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. దానికి గాయంతో పాటు అనేక కారణాలు ఉన్నాయి. ఇప్పుడు పూర్తి ఫిట్నెస్తో తిరిగి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నా.

# 'వార్ 2' కోసం హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ హైప్

ఆదిత్య చోప్రా గత ముప్పై ఏళ్లుగా ఇండియన్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన, విప్లవాత్మకమైన ఆలోచనలతో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ ఎన్నో భారీ చిత్రాలను అందించారు. తాజాగా 'వార్ 2' కోసం ఆయన తన కజ్రా రే, ధూమ్ 3 రేంజ్‌లో మ్యూజికల్ స్ట్రాటజీని ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యారు. యశ్ రాజ్ ఫిల్ నిర్మించిన 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ యాక్షన్, డ్యాన్ చూసేందుకు ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14 ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభిమానులు, సినీ లవర్స్ అంతా ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 నుంచి హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ సాంగ్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను ఈ వారంలో విడుదల చేస్తున్నారు. ఇలా గ్లింప్స్‌ను విడుదల చేయటానికి గల కారణం.. ఇద్దరు మేటి డాన్సర్ చేసే డాన్సింగ్ మ్యాజిక్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూసి ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పొందాలనేదే ఆలోచన. 'ఈ ఏడాదిలోనే అత్యంత భారీ హైప్ వచ్చిన, క్రేజ్ దక్కిన చిత్రంగా 'వార్ 2' నిలిచింది. 'వార్ 2' నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ అందరినీ అలరిస్తూనే ఉంది. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్, హృతిక్ డ్యాన్స్ నంబర్ పైనే ఉంది. ఈ విషయం నిర్మాత ఆదిత్య చోప్రాకు తెలుసు. విడుదల వరకు ఈ పాట కోసం హైప్‌ను పెంచేలా మేకర్లు ప్లానింగ్ చేస్తున్నారు. ఈ పాటను ఉచితంగా చూపించాలని ఆదిత్య చోప్రా అనుకోవడం లేదు.





'వార్ 2'ని బిగ్ స్క్రీన్‌లో చూసినప్పుడు, ఒకే సారి ఎన్టీఆర్, హృతిక్ కలిసి డ్యాన్స్ చేసే ఘట్టాన్ని చూసి ఎక్స్‌పీ రియెన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు' అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. "ఇది క్లాసిక్ ఆదిత్య చోప్రా గొప్ప స్ట్రాటజీ. ఇప్పటి వరకు 'బంటీ ఔర్ బబ్', కజ్రా రే వంటి పాటలను నేరుగా తెర పైనే చూపించారు. పైగా 'ధూమ్ 3' పాటలన్నీ నేరుగా సిల్వర్ స్క్రీన్‌పైనే చూపించారు. ముఖ్యంగా కంప్లీ పాటను థియేటర్‌లో చూసిన వావ్ అనుకున్నారు. ఇప్పుడు ఆడియెన్స్‌ను ఎన్టీఆర్-హృతిక్ డ్యాన్స్ సాంగ్‌ను కూడా యూ ట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లో చూసి ఆడియెన్స్ ఎక్స్‌పీరియెన్స్ చేయాలనేది ఆదిత్య చోప్రా ప్లాన్. ఆయన ప్రాధాన్యతంతా థియేటర్స్‌కు వచ్చే ఆడియెన్స్, టికెట్ సేల్స్ పైనే ఉంది.

## అందరి హృదయాలను హత్తుకునే 'బకాసుర రెస్టారెంట్'

వైవిధ్యమైన పాత్రలతో.. విభిన్న చిత్రాలతో కమెడియన్‌గా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రవీణ్. ఆయన తొలిసారిగా హీరోగా నటిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ రకాల అంశాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎస్‌జే శివ దర్శకత్వంలో రూపొందు తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నటుడు ప్రవీణ్‌తో జరిపిన ఇంటర్వ్యూ ఇది..



**'బకాసుర రెస్టారెంట్ ఎలాంటి కథ?**

ఈ సినిమా ఐదు పాత్రలతో నడుస్తుంది. ఇందులో కథను నడిపించే పరమేష్ అనే పాత్రలో నేను కనిపిస్తాను. నా పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రకు ఉండే ఓ యాంబిషన్ ఎలా ఫుల్‌ఫిల్ అయ్యింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది.

**మీ పాత్ర చుట్టే కథ నడవడం, మీరు హీరోగా నటించడం వల్ల ఎమైనా ప్రెజర్‌గా ఫీలవుతున్నారా?**

నిజం చెప్పాలంటే ఇది కొంచెం బరువే. పర్ఫా ర్మెన్స్ వైజ్ నాది రెగ్యులర్ పాత్ర కాదు. కథలో హారర్, థ్రిల్లర్, మైథాలజీ ఇలా అన్నీ మిక్స్ అయ్యాయి. ఐదు పాత్రలున్న కథను నడిపించే పాత్ర కావడంతో కాస్త టెన్షన్‌గానే ఉంది. అయితే సినిమాను దర్శకుడు ఎంతో క్లారిటీగా తెరకెక్కించాడు. అయితే సినిమాను మంచి ప్రమోషన్‌తో బయటికి తీసుకరావాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ విషయంలో నాకు సినీ పరిశ్రమలోని అందరూ సహకరిస్తున్నారు.

**అంటే ఈ సినిమాలో మీ పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందా?**

ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రలో ఎమోషన్‌ను పండించడమే నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. ఓ పెయిన్‌ఫుల్ ఎమోషన్‌తోనే ఈ కథ ఎండ్ అవుతుంది.

**తిండిబోతు దెయ్యం మిమ్ములను ఇబ్బంది పెడుతుందా?**

ఇదొక కాన్సెప్ట్ కథ. ఆ తిండిబోతు దెయ్యం పెట్టే ఇబ్బంది చాలా ఎంటర్‌టైనింగ్‌గా.. ఎమోషన్‌ల్‌గా ఉంటుంది.

**బడ్జెట్ విషయంలో మీరు ఏమైనా సలహాలు ఇచ్చారా?**

అనుకున్న బడ్జెట్ కంటే కొంచెం ఎక్కువైనా అవుట్‌పుట్ చాలా సంతృప్తిగా ఉంది. సినిమా ప్రతి ఒక్కరికి తప్పకుండా నచ్చుతుంది.

**కమెడియన్‌గా హీరోగా మారితే కమెడియన్‌గా అవకాశాలు తగ్గిపోతాయోనని అంటుంటారు?**

అలాంటిదేమీ లేదు. అసలు నేను హీరోగా ఫీలయితే అలాంటి ఫీలింగ్ అందరిలో వస్తుంది. నేను ఓ చిత్రంలో లీడ్ రోల్ చేస్తున్నాననే భావనలో మాత్రమే ఉన్నాను .ప్రస్తుతం నేను విశ్వంభర, ఉస్తాద్ భగత్ సింగ్, మాస్ జాతర, లెనిన్, ఆకాశంలో ఓ తార చిత్రాలతో బిజీగా ఉన్నాను.



## గ్రిప్పింగ్ ట్రైలర్ ఘాటీ

మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటీ సెప్టెంబర్ 5న థియేటర్లలో విడుదలకు కానున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. గ్రిప్పింగ్ థియేట్రికల్ ట్రైలర్ ద్వారా రిలీజ్ డేట్ ని రివిల్ చేశారు. ఈ చిత్రంలో క్వీన్ అనుష్క శెట్టి లీడ్ రోల్ నటిస్తుండగా, విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా కనిపించనున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లముడి దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్



ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లముడి ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. యువి క్రియేషన్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. బ్రిటిష్ రాజ్ కాలంలో ప్రమాదకరమైన కనుమలలో చారిత్రాత్మకంగా రోడ్లు నిర్మించిన ఘాటి సమాజ ప్రపంచాన్ని పరిచయం చేసే పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇప్పుడు, వారు కొండల్లో డ్రగ్స్ మోసే పనుల్లో చిక్కుకుపోయారు. ఈ కఠినమైన పరిస్థితులు చిక్కుకున్న ప్రేమికుల జంటగా అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు కనిపించారు. అనుష్క పాత్ర అవినీతి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తప్పు చేస్తున్నామనే గ్రహించి, ఈ చెడు వ్యవస్థకి ఎదురు నిలవడానికి రెడీ అవుతుంది. తన వాళ్లని ఈ ప్రమాదకర వ్యాపారం నుంచి బయటకు లాగడానికి ప్రయత్నిస్తుంది. ట్రైలర్‌లో అనుష్కను మును ఎప్పుడూ చూడని వైల్డ్ అవాతర్‌లో కనిపించారు. ఒక బలహీన మహిళ నుంచి క్రిమినల్, అక్కడి నుంచి లెజెండ్‌గా మారే ఆమె పాత్ర ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఆమె అద్భుతమైన పర్ఫార్మెన్స్‌తో పాత్రకి ప్రాణం పోస్తుంది. విక్రమ్ ప్రభు పర్ఫార్మెన్స్ స్ట్రాంగ్ గా వుంది . చైతన్య రావు, రవీంద్రన్ విజయ్ విలన్ పాత్రల్లో ఆకట్టుకున్నారు. జగపతి బాబు ప్రజెన్స్ మరింత క్యురియాసిటీ పెంచింది.



## 'ఓనమ్' లిరికల్ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. "K-ర్యాంప్" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 9వ తేదీన 'ఓనమ్' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాట కోసం ఎనర్జిటిక్ ట్యూన్ కంపోజ్ చేశారు మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్. కేరళ పండుగ ఓనమ్ నేపథ్యంగా సాగే ఈ పాటను మలయాళ ట్రెడిషన్ చూపించేలా కలర్ ఫుల్‌గా రూపొందించారు.

## 'బన్ బటర్ జామ్' ట్రైలర్

రాజు జెయమోహన్, ఆధ్య ప్రసాద్, భవ్య త్రిఖ హీరో హీరోయిన్లుగా రాఘవ్ మిర్‌దత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'బన్ బటర్ జామ్'. సురేష్ సుబ్రమణియన్ సమర్పకుడిగా రెయిన్ ఆఫ్ ఎరోస్, సురేష్ సుబ్రమణియన్ నిర్మించిన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ఔట్ అండ్ ఔట్ కామెడీగా తమిళ్‌లో సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీని తెలుగులో ఆగస్టు 22న శ్రీ విఘ్నేశ్వర ఎంటైన్మెంట్స్ బ్యానర్ పైన సిహెచ్ సతీష్ కుమార్ గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'సంపాదించిన దాంట్లో సగం పెళ్లికి ఖర్చు పెడుతున్నారు.. మిగతా సగం డైవర్స్‌కి ఖర్చు పెడుతున్నారు', 'అసలు నేను చేస్తోంది లవ్వో కాదో తెలియట్లేదే', 'ఏ రిలేషన్ షిప్‌లో అయినా రెండు వైపుల ప్రేమ, మర్యాద సమానంగా ఉండాలి'.. 'మీరు రాను రాను పిచ్చి వాళ్లలా బిహేవ్ చేస్తున్నారు'.. 'అవునురా మేమంతా పిచ్చి వాళ్లమే.. మీ లైఫ్ అంతా బాగుండాలని అనుకుంటున్నాం కదా' అని తల్లీకొడుకుల మధ్య సంభాషణ.. ట్రైలర్ చివర్లో వచ్చే 'ఇష్టమైతే పెళ్లి చేసుకుంటున్నారు. లేకపోతే డైవర్స్ తీసుకుంటున్నారు.. మీ జనరేషన్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం ఓడిపోతున్నాం' అంటూ తల్లి చెప్పే డైలాగ్‌ను బట్టి ఈ సినిమా కథ, కథనాలు ఎలా ఉండబోతోన్నాయో అర్థం అవుతోంది. కాలేజ్ లైఫ్, ప్రేమ, పెళ్లి, తల్లిదండ్రుల ప్రేమ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ మూవీని తెరకెక్కించినట్టుగా అర్థం అవుతోంది. ఈ ట్రైలర్‌ను బట్టి చూస్తే ఇది యూత్ ఫుల్, లవ్, ఫ్యామిలీ, రొమాంటిక్, కామెడీ సినిమా అని తెలుస్తోంది. రాఘవ్ మిర్‌దత్ ఫన్నీగా సినిమాను తెరకెక్కించిన తీరు, నివాస్ కె.ప్రసన్న సంగీతం, బాబు కుమార్ సినిమాటోగ్రఫీతో పాటు ప్రొడక్షన్ వేల్యూస్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆగస్ట్ 22న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సి. హెచ్.సతీష్ కుమార్ విడుదల చేస్తున్నారు.

## మరో రెండ్రోజుల్లో ఫినిష్

వరుస హిట్లతో నందమూరి బాలకృష్ణ ఫుల్ జోష్ లో ఉన్నారు. సక్సెస్ ఇచ్చిన ఆనందంతో వరుస పెట్టి సినిమాలు చేస్తోన్న బాలయ్య ఈ ఏడాది ఇప్పటికే డాకు మహారాజ్ సినిమాతో మంచి హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం బాలయ్య అఖండ2: తాండవం చేస్తున్న సంగతి తెలిసిందే. బోయపాటి శ్రీను ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సెకండ్ హ్యాట్రిక్ కోసం ప్రయత్నాలు బాలయ్య- బోయపాటి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమా అవడం పైగా, బ్లాక్ బస్టర్ అఖండ సినిమాకు సీక్వెల్ గా వస్తుండటంతో అఖండ2పై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే బాలయ్య- బోయపాటి కలయికలో మూడు సినిమాలు రాగా ఆ మూడు సినిమాలూ భారీ హిట్లుగా నిలిచి ఇద్దరి కెరీర్లకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఇప్పుడు వీరిద్దరూ కలిసి అఖండ2తో సెకండ్ హ్యాట్రిక్ ను మొదలుపెట్టాలని చూస్తున్నారు. డబ్బింగ్ దశలో అఖండ2 భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఇప్పటికే బాలయ్య ఫస్ట్ హాఫ్ కు తన డబ్బింగ్ ను కూడా పూర్తి చేశారని, మరో రెండ్రోజుల్లో సెకండాఫ్ డబ్బింగ్ ను కూడా పూర్తి చేస్తారని తెలుస్తోంది. డబ్బింగ్ కోసం బోయపాటి ఇతర నటీనటుల డేట్స్ ను కూడా తీసుకుని ఆగస్ట్ మూడో వారం నాటికి మొత్తం డబ్బింగ్ ను పూర్తి చేయాలని చూస్తున్నారట. సెప్టెంబర్ 25న రిలీజ్ అఖండ2 సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా సినిమా ఫస్ట్ కాపీని రెడీ చేసి ప్రమోషన్స్ ను వేగవంతం చేయాలని బోయపాటి చూస్తున్నారట. ప్రగ్యా జైశ్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్నారు. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే.

## అమ్మాయిలను అమ్మోరులా పెంచాలి 'బ్యాడ్ గాళ్స్'

'30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి నుంచి వస్తున్న మరో చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో రోహన్ సూర్య, మొయిన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై శశిధర్ నల్లా, ఎమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్ మోషన్ పోస్టర్‌ను ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో దర్శకులు చందూ మొండేటి, శివ నిర్వాణ, కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని రివీల్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ.."మున్నా చాలా సరదాగా ఉంటాడు. చాలా కొద్ది మంది దర్శకులే కొత్తవాళ్లని పెట్టుకుని సినిమా చేస్తారు. నా మిత్రుడు మున్నా కష్టానికి తగిన ఫలితం రావాలి. అనూప్ రూబెన్స్ మ్యూజిక్



అద్భుతంగా ఉంటుంది. చంద్రబోస్ గారి పేరు ఉంటే చాలు. మొయిన్ 15 ఏళ్ల క్రితమే హీరో అవుతా అని చెప్పాడు. డైరెక్టర్ పవన్‌కి అప్పగించి నటుడిని చేశా. అక్కడి నుంచి మంచి క్యారెక్టర్స్ చేస్తూ ఇక్కడి వరకు వచ్చాడు. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్. శివ నిర్వాణ మాట్లాడుతూ.."బ్యాడ్ గాళ్స్ మూవీ మంచి సక్సెస్ సాధించాలి. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్. నలుగురు కొత్త అమ్మాయిలను పెట్టి చేయడం నిజంగా సాహసమే. ఇంత యంగ్ టాలెంట్‌తో కాన్సెప్ట్ ఫిల్మ్‌ను తీస్తున్న మున్నా ముక్కుసూటి మనిషి. ఈ సినిమా అతడికి మంచి విజయాన్ని అందిస్తుంది. నిర్మాతలందరికీ మంచి డబ్బులు రావాలి. ఈ సినిమాకు రెండు మెయిన్ పిల్లర్స్ అనూప్, చంద్రబోస్ గారు. నీలి నీలి ఆకాశం ఎంతగానో వైరల్ అయింది. ఒక పాటతోనే మున్నా అందరికీ తెలిశాడు. అలాంటి పాట ఈ సినిమాలో కూడా ఒకటి ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి."

## 'డేవిడ్ రెడ్డి' అనౌన్స్‌మెంట్

రాకింగ్ స్టార్ మనోజ్ మంచు తన పాత్రలను, స్క్రిప్ట్‌లను సెలెక్టివ్‌గా జాగ్రత్తగా ఎంచుకుంటున్నారు. తన తాజా ప్రాజెక్ట్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా. హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహించగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి నిర్మిస్తున్నారు. హిస్టరీ, రెబెలియన్‌తో కూడిన ఈ చిత్రం తెలుగు సినిమాకి ఓ మైల్ స్టోన్ కానుంది. డేవిడ్ రెడ్డి అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కథ 1897 నుంచి 1922 వరకూ నడుస్తుంది. ఈ స్టోరీలో మనోజ్ ఎన్నడూ చూడని పవర్ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. కుల వ్యవస్థ ఒత్తిడుల నుంచి తిరగబడి, బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన ఓ రెబల్ కథ ఇది. కథ రా, గ్రౌండెడ్, ఎమోషనల్ మాస్ టచ్ తో జనం గుండెల్లో నిలిచిపోయేలా వుంటుంది. 21 సంవత్సరాల క్రితం, ఇదే రోజున మంచు మనోజ్ దొంగ దొంగదితో అరంగేట్రం చేశారు. ఇప్పుడు, సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత, తన న్యూ బ్లాస్టింగ్ వెంచర్ డేవిడ్ రెడ్డిని ప్రకటించడం విశేషం. సినిమా ప్రేమికులకి ఇది మరిచిపోలేని మెమొరబుల్ మూమెంట్. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్‌లో ఉన్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. తెరపై చూపించే విప్లవానికి టోన్‌ను సెట్ చేస్తుంది. టైటిల్ డిజైన్‌ని మనోజ్ ఫేస్‌లోకి మార్చడం చాలా క్రియేటివ్‌గా వుంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో పుట్టాడు, ఢిల్లీలో పెరిగాడు, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికిస్తున్నాడు!" అనే ట్యాగ్‌లైన్ కట్టిపడేసింది. విజువల్‌గా అద్భుత మైన పోస్టర్ సినిమా ఎంత పవర్ ఫుల్‌గా వుంటుందో తెలియజేస్తోంది.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-